

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 128, పేజీలు : 12 వెల : 6.50



ఈదురుగాలులకు కదిలిన గూడ్సు, ఆరుగురు మృతి 2లో

ఉద్యోగం మానేస్తున్నారని 8 మంది హత్య 9లో


# 10 వేల మంది 'పెర్మనెంట్'

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ

● జిపిఎస్ పేరిట కొత్త పెన్షన్ విధానం ● గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్‌కు రూ. 445కోట్ల రుణాలు ● గ్రూప్- 1, 2 పోస్టుల భర్తీకి ఆమోదం ● టెన్త్‌లో ఉత్తమ విద్యార్థులకు అవార్డులు ● రాష్ట్రంలో 6840 కొత్త పోస్టుల మంజూరు ● సిఎం జగన్ అధ్యక్షతన కేబినెట్ భేటీలో నిర్ణయాలు



**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లు-2023(జిపిఎస్) పేరుతో కొత్త పెన్షన్ విధానం అమలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, 12వ పిఆర్సీ ఏర్పాటుకు సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది. బుధవారం ఉదయం 11గంటలకు వెలగపూడి సచివాలయంలో సిఎం జగన్ నేతృత్వంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం 63 అజెండా అంశాలను కీలకంగా తీసుకుని చర్చను ప్రారంభించింది. సిపిఎస్ ఉద్యోగుల కోసం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ బిల్లు ప్రవేశపెట్టింది. సిఎం జగన్ తన ప్రజా సంకల్పపాదయాత్రలో భాగంగా సిపిఎస్‌ను రద్దు చేస్తామని ప్రకటించారు. అయితే వాగ్దానం అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందంటూ ఉద్యోగ సంఘాలు ఆందోళన చేస్తున్న పరిస్థితులున్నాయి.

ఎట్టిపరిస్థితుల్లో సిపిఎస్‌నురద్దుచేస్తామని ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నాయకులతో జరిపిన చర్చల్లో స్పష్టం చేసింది. ఈ క్రమంలో నేడు జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిపిఎస్ రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. సిపిఎస్ స్థానంలో కొత్తగా గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ ప్రవేశపెట్టేందుకు మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల భద్రత కోసం సీపీఎస్ స్థానంలో ఏపీ జీపీఎస్ బిల్లు తీసుకొని వచ్చినట్లు ప్రతిపాదన ఆమోదం సందర్భంగా సిఎం జగన్ వెల్లడించారు. సిపిఎస్ రద్దు చేస్తే అందుకు ప్రత్యామ్నయంగా ఉద్యోగులకు పూర్తి స్థాయి ప్రయోజనం కలిగించేదిశలో నూతన పెన్షన్ విధానం అమలు చేయాలని సిఎం జగన్ అధికారులకు తెలిపారు. గతంలో ఉండే ఒపిఎస్ పథకానికి సమానంగా ఉండేలా జిపిఎస్ అమలవుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తరువాత 50శాతం పెన్షన్ తగ్గకుండా చర్యలు తీసుకుంటారు. గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ ముసాయిదాకు మంత్రిమండలి ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గ్రూప్-1, గ్రూప్-2 పోస్టు భర్తీకి నిర్ణయం తీసుకుంటున్నట్లు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది .మొత్తం 1000 వరకు పోస్టులను భర్తీ చేసేందుకు సిఎం జగన్ సూత్రప్రాయం అంగీకరించారు.

అందుకు అనుగుణంగా మంత్రి వర్గం సమావేశంలో ప్రతిపాదిత అంశాన్ని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసే చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. పిఆర్సీని క్రమం తప్పకుండా తీసుకుని వచ్చే దిశలో 12 వేతనసవరణకు అంగీకరించింది. ఉద్యోగుల వేతనాలను భారీగా సవరిస్తూ, వారికి పూర్తి స్థాయి ప్రయోజనాన్ని కల్పిస్తూ 12వ పీఆర్సీ ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ అంశాన్ని ఇటీవల మంత్రుల కమిటీతో ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల్లో ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు ఈ అంశంపై మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకుంది. 2022 జనవరి1వ తేది నుంచి ఉద్యోగులందరికి ఏరియర్స్‌తో 2.73శాతం డిఎ వర్తింపచేయనుంది. దీనిపై ఇటీవల జరిగిన మంత్రుల కమిటీసమావేశంలో ప్రభుత్వం కీలక వాగ్దానం చేసింది. మంత్రివర్గంలో ఆ ≫2



# వైద్య విధాన పరిషత్ రద్దు

## కేబినెట్ నిర్ణయం

### - సమాచార మంత్రి వేణు

**విజయవాడ, జూన్ 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి వైద్య విధాన పరిషత్ (ఏపివివిపి)ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అనుసరించి అందులో పని చేస్తున్న 14,653మంది సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని సమాచార పౌరసంబంధాలశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ(వేణు) స్పష్టం చేసారు. బుధవారం సాయంత్రం మంత్రి వేణు సిఎం జగన్ అధ్యక్షత జరిగిన మంత్రిమండలి సమావేశంలో నిర్ణయాలను వివరిస్తూ వైద్యపరిషత్ రద్దు ప్రతిపాదన సుదీర్ఘకాలం నుంచి ఉంద న్నారు. ఈ వ్యవస్థను రద్దుచేస్తూ మంత్రివర్గం నిర్ణయంతీసుకుందన్నారు. పౌరసరఫరాల కార్పొ ≫2

# 'ముందస్తు' ఉండదు

## అన్నీ షెడ్యూలు మేరకే: సిఎం జగన్

**విజయవాడ,జూన్7, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముందస్తు ఎన్నికల ఊహాగానాలకు సిఎం జగన్ చెక్ పెట్టేసారు. వచ్చే ఏడాది షెడ్యూల్డ్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని తెల్చిచెప్పారు. ఎపిలో సార్వత్రిక ఎన్నికలు జరగడానికి ఇంకా సమయం ఉన్నప్పటికి సిఎం జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తారు, ముందస్తు ఎన్నికలకు వెళ్తారు అని విపక్షాలు వ్యాఖ్యానిస్తున్నాయి, అంతే కాకుండా తామె ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధమేనని ప్రకటిస్తున్నాయి. ఆ దిశలో విపక్షాల ప్రయత్నాలు ప్రారంభించాయి. ఈ క్రమంలో బుధవారం జరిగిన మంత్రిమండలి సమావేశం అనంతరం ముందస్తు ఎన్నికలపై మంత్రులతో ఆయా అంశాలపై సిఎం జగన్ మాట్లాడుతూ స్పష్టతను ఇచ్చారు. ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని తెల్చిచెప్పారు. ఎన్నికలకు ఇంకా మిగిలి ఉన్నది తొమ్మిది నెలలేనన్నారు. ఈ తొమ్మిది నెలలు మనం కష్టపడితే మన అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి స్థాయి గెలుపు మనదే నన్నారు. తొమ్మిది నెలలు పాటు కష్టపడండి, మిగిలినదంతా తాను చూసుకుంటానంటూ మంత్రులతో సిఎం జగన్ తెలిపారు. జనంతో కలిసి ఉండటానికి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిం ≫2

# కోర్టులో కాల్పులు

## బుల్లెట్ గాయాలతో గ్యాంగ్‌స్టర్ సంజీవ్ మృతి

3లో

# ఒడిశా రైలు దుర్ఘటన

## సిగ్నల్ వైఫల్యం కాకపోవచ్చు!

9లో

# ఖరీఫ్‌కు 'మద్దతు' పెంపు



## రైతులకు శుభవార్త చెప్పిన కేంద్రం

### సాధారణ వరి రూ. 2,183, పెసలు రూ. 8,558, వేరుశెనగ రూ. 6,377

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త :** రైతాంగానికి కేంద్రం శుభవార్త చెప్పింది. 2023-24 ఖరీఫ్ సీజనుకు సంబంధించి పంటలపై కనీస మద్దతు ధరను పెంచుతూ కీలక నిర్ణయించింది. ఈ మద్దతు ధర పెంపునకు బుధవారం కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ నేపధ్యంలో వివిధ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపధ్యంలో వరి క్వింటాలుకు 143 రూపాయలు చొప్పున, మూంగ్ దాల్ క్వింటాలుకు 803 రూపాయలు చొప్పున, రాగులు క్వింటాలుకు 268 రూపాయలు పెంచింది. సాధారణ వరి క్వింటాలుకు ప్రస్తుతం 2,040 రూపాయలు ఉండగా దానికి అదనంగా 143 రూపాయల మేర పెంచిన కేంద్రం 2,183 రూపాయలుగా నిర్ణయించింది. అలాగే ఎ గ్రేడ్ ధాన్యానికి కనీస మద్దతు ధర ప్రస్తుతం 2,060 రూపాయలు ఉండగా, దానికి అదనంగా 163 రూపాయలు పెంచిన కేంద్రం, క్వింటాలు 2,203 రూపాయలుగా ఖరారు చేసింది. అదేవిధంగా పెసలు కనీస మద్దతు ధర ప్రస్తుతం 7,755 రూపాయల ఉండగా, దాన్ని 10.4 శాతం మేర పెంచి క్వింటాలుకు 8.558 రూపాయలు చేసింది. హైబ్రిడ్ జొన్నలు క్వింటాలు కనీస మద్దతు ధర 2.970 రూపాయల ఉండగా, దానికి 210 రూపాయలు పెంచి 3,180 రూపాయలకు, రాగులు క్వింటాలు 3,578 రూపాయలు ఉండగా, దానికి 268 రూపాయలు పెంచి 3,846 రూపాయలు, వేరుశెనగ క్వింటాలుకు 3,578 రూపాయల నుండి 268 రూపాయలు పెంచి 6,377 రూపాయలు చేసింది. సజ్జలు ఎంఆర్‌పి రూ.150 పెరిగి ధర రూ.2500కు చేరింది. పత్తి మధ్యస్థాయి పింజ రూ.6,620,పత్తి పొడువుపింజ రూ.7020 కనీస ధర నిర్ణయించింది.

# నీటి నిల్వలు పుష్కలం: మంత్రి అంబటి

## ప్రకాశం బ్యారేజివద్ద డెల్టాకు సాగునీరు విడుదల చేసిన మంత్రి

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు పంటల సేద్యానికి అనుగుణంగా సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలున్నాయని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు. ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయ తరుణం ప్రారంభ కావడానికి ఇంకా నెల వ్యవధి ఉన్నా ముందుగానే సాగునీరు విడుదల చేస్తున్నామన్నారు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద ఖరీఫ్ సీజన్ వ్యవసాయ అవసరాల కోసం కృష్ణా డెల్టాకు 1000 క్యూసెక్కుల నీటిని మంత్రి అంబటి రాంబాబు బుధవారం ఉదయం విడుదల చేసారు. ఆయనతో పాటుగా మంత్రి జోగి రమేష్, విజయవాడ నగర కేంద్ర, పశ్చిమ నియోజకవర్గాల శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, వెల్లంపల్లి శ్రీనివాస్, దూలం నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీరావులు, ఇరిగేషన్ అధికారులు కృష్ణమ్మకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, పూలు, పండ్లు, గాజులు, పసుపు, కుంకుమ, సారెను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ కృష్ణా, గుంటూరు జిల్లాల కాల్వలకు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. గతంలో జూన్ నెలాఖరుగాని, జూలై మొదటివారంలోగాని నీరు వదిలేవారన్నారు.

అయితే ముఖ్యమంత్రి జగన్ ముందస్తు ప్రణాళికతో రిజర్వాయర్‌లో నీరు సమృద్ధిగా ఉందన్నారు. నీరు ముందుగానే విడుదల చేయడం వలన ఖరీఫ్ సాగు ముందు ఆరంభమగుతుందన్నారు. మూడు పంటల సాగుతో పాటు ప్రకృతి విపత్తుల నుంచి రైతులకు ఇబ్బంది ఉండదన్నారు. పులిచింతలలో 34 టీఎంసీల నీరు ఉందన్నారు. అక్కడి నుంచే నీటిని రైతుకు అందిస్తున్నామన్నారు. పట్టిసీమ నుంచి తీరు తెచ్చే అవసరం ప్రస్తుతం లేదన్నారు. సిఎం జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత సాగునీటికి కొరత లేదన్నారు. వరదలు వచ్చినప్పుడు తట్టుకోవడానికి సన్నద్ధంగా ఉనా న్నమన్నారు. విజయవాడలో కృష్ణానది ముంపు ప్రమాదం ఉన్నచోట రిటైనింగ్ వాల్ కట్టడం వలన ఎంతో ప్రయోజనం ఉందన్నారు. ప్రస్తుతం విడుదల చేసిన నీటి వలన 13 లక్షల ఎకరాల డెల్టాకు ప్రయోజనం లభిస్తుందన్నారు. నీటిని విడుదల చేసినందున రైతులు త్వరగా నారుమళ్లు, పంటలు వేసుకోవాలని రైతులను కోరుతున్నట్లు తెలిపారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ వరుణదేవుడి ఆశీస్సులతో ప్రాజెక్టులన్ని జలకళలో నిండిపోయాయన్నారు. రైతులకు సిఎం జగన్ పాలనలో దిగుబడి అధికంగా వచ్చిందన్నారు. మద్దతు ధర కుడా లభించిందన్నారు. ఈ రోజు కృష్ణా డెల్టా వాసులకు పండుగ రోజనన్నారు.



బుధవారం విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తున్న మంత్రిఅంబటిరాంబాబు

# వానలు.. వచ్చేశాయ్!



## రేపు కేరళను తాకనున్న నైరుతి పవనాలు, ఆంధ్ర, తెంగాణకు వర్షసూచన

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** మండుటెండల్లో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. మరో 24 గంటల్లో దేశంలోకి నైరుతి రుతు పవనాలు ప్రవేశించనున్నాయి. ఈ మేరకు ఈ విషయాన్ని బుధవారం భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజాగా ప్రకటన చేసింది. నైరుతి రుతుపవనాలు తొలుత కేరళ తీరాన్ని తాకనున్నాయని వెల్లడించింది. ఆ తర్వాత క్రమంగా దేశంలోని అన్ని ప్రాంతాలకు రుతు పవనాలు విస్తరించనున్నాయని తెలిపింది. దీని ప్రభావంతో కేరళ, తమిళనాడు, లక్షదీప్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాగా తీవ్ర తుపానుగా మారిన సైక్లోన్ బైపర్ జాయ్ వల్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కాగా ఈ నెల 4వ తేదీన రుతుపవనాలు కేరళకు రానున్నట్లు మే నెలలో భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అండమాన్ నికోబర్ దీవుల్లో రుతుపవనాల రాక మందగించడంతో మరల అది కూడా వాయిదా పడినట్లు మంగళవారం వెల్లడించింది. అయితే బైపర్ జాయ్ తీవ్ర తుపాను కారణంగా రుతుపవనాల కదలికలో మార్పులు చోటు చేసుకుని వాటి విస్తరణ వేగంగా జరిగింది. దీనికి తగినట్లుగా దక్షిణ అరేబియా సముద్రం మీదుగా గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ వివరించింది. ఈ గాలులు క్రమంగా బలపడుతున్నాయని చెప్పింది. అలాగే ఆగ్నేయ అరేబియా సముద్ర ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై ఉందని, ఇవన్నీ రుతు పవనాల రాకకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కాగా తమిళనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.



## ఔను! వాళ్లిద్దరు కౌగిలించు కున్నారు.. ముద్దులు కూడా..

తిరుమల ఆలయం సమీపంలో సినీ నటి కృతిసనన్, దర్శకుడు ఓంరౌత్ తీరు వివాదాస్పదం

3లో

# ఠాకూర్‌తో రెజ్లర్ల భేటీ

## కేంద్ర మంత్రికి 5 డిమాండ్లు ప్రకటించిన రెజ్లర్లు

### 15 దాకా ఆందోళన వాయిదా



**న్యూఢిల్లీ, జూన్ 7:** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటోన్న బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్లు చేపట్టిన నిరసనలో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఆందోళనపై స్పందించిన కేంద్రప్రభుత్వం వారిని మరోసారి చర్చలకు ఆహ్వానించింది. ఈ క్రమంలోనే కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో రెజ్లర్లు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ముందు రెజ్లర్లు 5 డిమాండ్లను ఉంచినట్లు తెలుస్తోంది. బుధ వారం ఉదయం బజరంగ్ పునియా, సాక్షి మాలిక్ చర్చల నిమిత్తం అనురాగ్ ఠాకూర్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా రెజ్లర్లు 5 డిమాండ్లను కేంద్ర మంత్రి ముందుంచినట్లు తెలిపింది. ఆ డిమాండ్లు ఇలాఉన్నాయి. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవిని మహిళకు అప్పగించాలి. బ్రిజ్ భూషణ్ గానీ, ఆయన కుటుంబసభ్యులుగానీ రెజ్లింగ్ సమాఖ్యలో భాగంకాకూడదు. రెజ్లింగ్ సమాఖ్యలో అవినీతి ఆరోపణలువచ్చిన నేపథ్యంలో పాలక మండలికి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి. ఏప్రిల్ 28న జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఉద్రిక్తతల కారణంగా మాపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలి. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి. కాగా ప్రభుత్వంతో రెజ్లర్లు చర్చలు జరపడం వారంలో ఇది రెండోసారి.



బుధవారం సెర్బియాలోని బెల్‌గ్రేడ్‌లో మహాత్మాగాంధీ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# పరిహారం కోసం తప్పుడు క్లెయిమ్‌లు!

**భువనేశ్వర్, జూన్7:** ఒడిశా రైలు ప్రమాద ఘటన మిగిల్చిన విషాదం యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తే కొంత మంది దురాశపరులు చనిపోయిన వారి ఆత్మలు కూడా క్షోభించేలా ప్రవర్తిస్తూ మరింత గాయపరుస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం సొమ్ములు కాజేయడానికి ఎంతకైనా తెగిస్తున్నారు. ఇంకా ఎవరూ గుర్తించని మృతదేహాల వద్దకు వచ్చి అవి తమవారివేనంటూ లేని కన్నీళ్లను ఒలకబోస్తున్నారు. ఆదివారం చోటుచేసుకున్న ఓ ఘటనతో ఒడిశా ప్రభుత్వ అధికారులు రైల్వే అధికారులను అప్రమత్తం చేశారు. ఒడిశా రైలు ప్రమాదంలో మృతిచెందిన ప్రయాణికుల మృతదేహాలను భద్రపరిచిన బాలాసోర్‌లోని తాత్కాలిక శవాగారం వద్ద అధికారులు బిజీగా ఉన్నారు. కొంతమంది బాధితులు తీసుకొచ్చిన పత్రాలను పరిశీలిస్తున్నారు. ఇంతలో 40 ఏళ్ల ఓ మహిళ అక్కడికి వచ్చింది. తన పేరు గీతాంజలి దత్తా అని, తాను కటక్ నుంచి వచ్చానని తెలిపింది. జూన్2న ప్రమాదానికి గురైన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైల్లో తన భర్త ప్రయాణించాడని అతడి ఆచూకీ తెలియడంలేదని అధికారులకు చెప్పింది. అధికారులకు ఆమె కొన్ని ఫొటోలు చూపించి అందులో ఆమె భర్త ఉన్నారేమో చూసుకోవాలని పోలీసులు సూచించారు. ఆమె కొన్ని ఫొటోలను చూసిన తర్వాత ఓ వ్యక్తి ఫొటో చూపిస్తూ అతడే తన భర్త అని చెప్పింది. అయితే అలా చెపుతున్నప్పుడు ఆమె ముఖంలో ఎలాంటి విచారణ లేకపోవడాన్ని ఓ అధికారి గుర్తించారు. ఆమె ప్రవర్తనా తీరుపై అనుమానం వచ్చి పక్కకు తీసుకెళ్లి విచారించారు. కటక్‌లో ఆమె ఎక్కడ ఉంటారో చిరుమానా అడిగి తెలుసుకుని అక్కడి పోలీసులను అలర్ట్ చేశారు. కటక్ జిల్లాలోని బారంబాలో ఆమె భర్త బతికే ఉన్నారని అక్కడి పోలీసులు కాసేపటి తరువాత చెప్పారు. గీతాంజలిని అదుపుకలోకి తీసుకుని గట్టిగా మందలించడంతో మృతులకు కుటుంబాలకు ప్రభుత్వం అందించే పరిహారం కోసం తాను అలా చేసినట్లు అంగీకరించింది. ఆమెను మందలించి వదిలేసిన పోలీసులు ఆ తర్వాత అధికారులను అప్రమత్తం చేశారు.

అయితే కథ ఇంతటితో ముగిలేదు. కటక్ వెళ్లిన తర్వాత గీతాంజలికి చేదు అనుభవం ఎదురైంది. ఆమెపై ఆమె భర్త బిజయ్ దత్తా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నేను చనిపోయినట్లు చిత్రీకరించి, ప్రజాధనాన్ని కాజేసేందుకు ప్రయత్నించిన మోసపూరిత చర్యలకు పాల్పడిన నా భార్యపై కఠిన చర్యలు తీసుకోండి అంటూ బిజయ్‌దత్తా తన ఫిర్యాదులో కోరారు. బిజయ్, గీతాంజలి గత 13 ఏళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు.

ఒడిశా ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల పరిహారం ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోడీ రూ.2 లక్షల పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని రైల్వే మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ సొమ్మును కాజేసేందుకు కుట్రపూరిత చర్యలకు పాల్పడే ముప్పు ఉన్నట్లు తాజా ఉదంతం బహిర్గతం చేసింది.

# 10 వేల మంది 'పెర్మనెంట్'

≫ మేరకు నేడు తీర్మానం చేసారు. ఉద్యోగులకు అంటే కొత్తగా ఏర్పాటైన జిల్లా ఒప్పంద కాంట్రాకు కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అద్దె అలవెన్సుపెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. మంత్రి మండలి సమావేశంలో హెచ్‌ఆర్‌ఏను 12శాతం నుంచి 16శాతానికి పెంచుతూ తీర్మానం చేసారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీరణకు ఆమోదం తెలిపింది.దీని వలన 2014 జూన్2నుంచి పనిచేస్తున్న 10వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రయోజనం జరుగుతుంది.జగనన్న అమ్మఒడి పథకాన్ని జూన్ 28వ తేదిన అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.18.58లక్షల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు స్మార్ట్ మీటర్లు బిగింపునకు రూ.6,888 కోట్లు వ్యయం చేసేందుకు మంత్రివర్గం ఆమోదించింది.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ నెట్ కోసం రూ.445 కోట్ల రుణాల కోసం కెబినెట్ అనుమతినిచ్చింది రాష్ట్రంలోని కొత్త మెడికల్ కళాశాలలకు 706 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.చిత్తూరు డైరీ ప్లాంటుకు చెందిన 28 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదిక ఇచ్చేందుకు కేబినెట్ అంగీకరించింది. ఏపీ పౌరసరఫరాల కార్పోరేషన్ ద్వారా రూ.5వేల కోట్లు రుణ సేకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.పదో తరగతి పరీక్షల్లో ప్రతి కనబర్చిన విద్యార్ధులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ప్రధానం చేయడానికి నిర్ణయించింది.జూన్12 నుంచి 17వ తారీఖకు వరకు పాఠశాలల విద్యార్ధులకు 2023-24 విద్యా సంవత్సరానికి విద్యాకానుక వారోత్సవాలను నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. విశాఖపట్టణంలో మార్చిలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ఎంవోయూలుపై సంతకాలు చేసిన పలు కంపెనీలకు భూమిని కేటాయించాలనే నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గ్రూప్-1, గ్రూప్-2 పోస్టు భర్తీకి నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం 1000 వరకు పోస్టులను భర్తీ చేసేందుకు సిఎం జగన్ సూత్ర ప్రాయం అంగీకరించారు.అందుకు తగినట్లుగా మంత్రిమండలి సమావేశం గ్రూప్-1,గ్రూప్-2 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది.రాష్ట్రంలో 6,840 కొత్త పోస్టుల మంజూరు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇందులో పోలీసు బెటాలియన్ ఖాళీలు 3,920 పోస్టులు ఉన్నాయి.2,118కొత్త మెడికల్ కాలేజీలతో సహా మరి కొన్ని శాఖల్లో ఖాళీ పోస్టులు ఉన్నాయి.ఇవన్ని భర్తీ చేయడానికి మంత్రిమండలి ఆమోదించింది. బిసి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో రెగ్యూలర్ ఉద్యోగుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. సహకార సంఘాల్లో సూపర్ న్యూమరీ పోస్టుకు, కడప మానసిక వైద్య కళాశాలల్లో 116 పోస్టుల భర్తీకి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అప్‌గ్రేడ్‌కు ,కొత్తగా 23 పోస్టులకు కేబినేట్ ఆమోదం తెలిపింది.పలాసలో కిడ్ని రెసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్‌కు 41 మెడికల్ ఆఫీసర్లుకు ఆమోదం కేబినేట్ ఆమోదం తెలిపింది.476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నైట్ వాచ్‌మెన్ పోస్టులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.అ గ్రికల్చర్ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ ఈఈ పోస్టును ఈఈగా అప్‌గ్రేడ్ చేసారు.రాష్ట్రంలోని వివిధ శాఖల్లో గుర్తించిన శాఖల్లో ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని ఈ సమావేశంలో సీఎం జగన్ ఆదేశించారు.కొత్తగా నిర్మించి అయిదు మెడికల్ కాలేజీల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి 706 వరకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్న నేపథ్యంలో వారికి నాణ్యమైన ఆధునిక వైద్యవిధానం అందాలని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.

# 'ముందస్తు' ఉండదు

≫చండి. మనం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చెప్పగలిగామన్నారు. గడప, గడపకు కార్యక్రమంలో మన ప్రజాప్రతినిధులు,ఇంటింటికి వెళ్లిన సందర్భంలో ప్రజలనుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి మంచిచొరవ చూపించారన్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రతి పథకాన్ని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యమిస్తున్న సిపిఎస్ రద్దు కార్యక్రమాన్ని అమలు చేయగలిగామన్నారు. 10వేల మంది ఒప ్పంద ఉద్యోగులకు క్రమబద్దీకరించామన్నారు.మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే,దానికి కారణం చేస్తామన్న పనులు 98శాతం దాకా పూర్తి చేసామన్నారు.చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు.మనం ఇప్పటికన్నా మంచి ప్రభావితమైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు ఎత్తులు,జిత్తులు జనం నమ్మరన్నారు.మీరు చేయాల్సిందల్లా మనం చేసిన,చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తుగడలు వేస్తుంటారన్నారు.వాటిని కుడా సమన ్వయంతో తట్టుకోవాలన్నారు.ఎన్నికలకు ఇంకా 9 నెలలు కాలం ఉందనే అలసత్వం లేకుండా ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు.



బుధవారం నవీముంబయిలో టిటిడి ఆలయ నిర్మాణం భూమిపూజలో పాల్గొన్న మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్, టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి తదితరులు

# కెనడాలో 700 మంది భారత విద్యార్థుల ఆందోళన

**కెనడా, జూన్ 7:** కెనడాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థుల్లో సుమారు 700 మంది భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఫేక్ అడ్మిషన్ లెటర్లతో దేశంలోకి అడుగుపెట్టారని ఆరోపిస్తూ వారందరిని ఇండియా పంపించేందుకు కెనడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇమ్మిగ్రేషన్ అధికారులు ఈ విద్యార్థులకు నోటీసులు జారీచేశారు. చదువు పూర్తిచేసి ఉద్యోగాలు చేసుకుంటున్న వారికీ నోటీసులు అందాయి. దీంతో విద్యార్థులంతా ఆందోళనకు దిగారు. కెనడాలోని వివిధ వర్సిటీల్లో చదువుతున్న ఇండియన్ స్టూడెంట్లు, వివిధ ఉద్యోగాలుచేస్తున్న వారు రోడ్డెక్కారు. నోటీసులు అందుకున్న వారిలో ఎక్కువ మంది పంజాబ్‌కు చెందిన వారేనని సమాచారం. మిస్సుసాగా సిటీలోని కెనడా బార్డర్ సర్వీస్ ఏజెన్సీ (సిబిఎస్ఎ) ప్రధాన కార్యాలయం ముందు భారతీయ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. లంగర్ తరహాలో రోడ్డుపైనే వంటలు చేసుకుని తింటూ, రాత్రుళ్లు కూడా అక్కడే నిద్రిస్తున్నారు. చదువులో టాపర్లుగా ఉన్న తమకు ఫేక్ అడ్మిషన్ లెటర్లతో కెనడా రావాల్సిన అవసరం ఏముందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. తమలో కొంత మంది ట్రావెల్ ఏజెంట్ల చేతిలో మోసపోయామని చెప్పారు. బాధిత విద్యార్థులపైన చర్యలు తీసుకోవడమేంటని వారు నిలదీస్తున్నారు. సాయం చేయాలంటూ ఇమ్మిగ్రేషన్ వ్యవహారాల మంత్రి సియాన్ ఫ్రాజర్‌ను అభ్యర్థించగా, న్యాయం చేస్తామంటూ ఆయన హామీ ఇచ్చారని విద్యార్థులు చెబుతున్నారు. కాగా కెనడాలోని కొంతమంది రాజకీయ నాయకులు ఈ ఆందోళనలకు మద్దతుగా నిలుస్తున్నారు.

# ఈదురుగాలులకు కదిలిన గూడ్స్

## చక్రాల కిందపడి ఆరుగురు దుర్మరణం

**ఝాజ్‌పూర్,జూన్ 7:** ఒడిశాలో ఐదురోజులక్రితం జరిగిన మూడురైళ్ల ఢీ ప్రమాదం మరువకముందే వరుసవెండి ప్రమాదాలు ఎదురవుతున్నాయి. సికింద్రాబాద్ అగర్తలా ఎక్స్‌ప్రెస్‌రైలులో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడింది. అదేవిధంగా బెంగాల్‌లోని కోల్‌కత్తా సెక్షన్‌లో అజ్మీర్‌వెళ్లే రైలులో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడటంతో ప్రయాణీకులు బెంబేలెత్తిపోయారు.ఇపుడు తాజాగా మరో రైలు ప్రమాదంజరిగింద. ఇక్కడి ఝాజ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో గూడ్స్‌రైలుకు చెందిన నిరుపయోగ బోగీ చక్రాలకింద నలిగి ఆరుగురు కార్మికులు మృతిచెందారు. రైల్వేస్టేషన్‌లో కొంత కాలంగా ఇంజన్‌లేని గూడ్స్‌రైలు నిలిపి ఉంది. బుధవారం రైల్వేమరమ్మతులు చేయడానికి కార్మికులు రాగా ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీనితోగూడ్స్ బోగీ కింద రైల్వే కార్మికులు తలదాచుకున్నారు. ఆ సమయంలో భారీ ఈదురుగాలులకు బోగీలు కదలడంతో రైలు చక్రాల కింద నలిగిపోయి ఆరుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:07/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 155144
2nd Prize Rs.7000/- 58069
3rd Prize Rs.3500/-
19432 20365 41968 49674 60954
62230 67203 70064 70411 79332
4th Prize Rs.200/-
1390 1642 2885 3431 4343 4466 5671
8524 8703 9506
5th Prize Rs.100/-
0029 1628 6630 7564 7733 7785 7841
8197 8709 9063
6th Prize Rs.50/-
0066 1569 2722 4506 6151 7414 8924
0184 1616 2832 4543 6174 7530 8991
0198 1621 2852 5097 6306 7647 9229
0305 1708 2876 5147 6421 7671 9290
0424 1717 3122 5232 6588 7884 9413
0440 1724 3435 5276 6727 7918 9490
0443 1880 3497 5327 6743 7931 9796
0622 2002 3543 5521 6931 8025 9819
0642 2316 3664 5576 6954 8440 9874
0871 2370 3748 5642 6964 8519 9977
0963 2449 4027 5864 6988 8534
0977 2529 4084 5868 7038 8551
1010 2556 4115 5931 7149 8592
1182 2626 4139 6033 7236 8683
1526 2631 4471 6093 7395 8849

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 639591
2nd Prize Rs.7000/- 79651
3rd Prize Rs.3500/-
17385 60688 66142 74922 81842
88026 93223 96029 99281 99624
4th Prize Rs.200/-
0746 1051 1661 3349 3566 5444 5480
6006 8152 9350
5th Prize Rs.100/-
0828 1110 1213 1615 1641 1868 1933
2115 5466 9043
6th Prize Rs.50/-
0098 1364 2907 3979 5211 6786 8526
0170 1500 2987 4000 5359 7051 8562
0349 1562 3078 4101 5448 7353 8675
0432 1591 3154 4129 5470 7465 8777
0519 1617 3254 4147 5553 7543 8850
0546 1625 3383 4314 5619 7729 9271
0629 1949 3513 4364 5869 7855 9462
0696 1969 3564 4532 5961 7910 9485
0786 2123 3699 4601 6070 8016 9695
0788 2207 3722 4701 6264 8221 9861
0867 2424 3750 4802 6275 8254
0871 2573 3767 5051 6296 8289
1050 2662 3823 5072 6382 8340
1179 2743 3832 5105 6490 8375
1197 2795 3854 5150 6624 8410

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:07/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 623329
2nd Prize Rs.7000/- 09361
3rd Prize Rs.3500/-
04122 19132 21793 28898 29486
65246 66329 69100 71068 85846
4th Prize Rs.200/-
0077 0215 1234 2248 2753 5633 6119
6206 7588 8928
5th Prize Rs.100/-
0909 3157 4226 4349 4805 6857 7079
7651 7858 8857
6th Prize Rs.50/-
0165 1509 3093 5024 6197 7610 9355
0371 1612 3287 5107 6199 7757 9479
0391 1733 3344 5209 6327 7864 9550
0531 1737 3364 5216 6386 8071 9562
0535 1757 3781 5397 6443 8103 9580
0561 1990 3786 5463 6491 8152 9755
0709 2035 3793 5497 6516 8244 9765
0844 2075 3818 5548 6836 8305 9792
0890 2198 3854 5554 6881 8443 9831
1059 2393 3902 5663 7096 8639 9878
1203 2574 4027 5717 7338 8756
1213 2744 4141 5852 7398 8923
1242 2751 4599 5881 7478 8929
1460 2889 4852 6048 7490 9105
1474 3014 4992 6054 7533 9316

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 489765
2nd Prize Rs.7000/- 11959
3rd Prize Rs.3500/-
05423 06572 15355 18747 26627
62247 75570 87175 95817 99115
4th Prize Rs.200/-
1141 4157 4850 5309 6352 7015 7197
9011 9357 9892
5th Prize Rs.100/-
1264 1492 2014 3031 3454 4966 7062
8083 8222 9009
6th Prize Rs.50/-
0048 2718 4151 5700 6842 8342 9164
0367 2735 4163 5735 6865 8353 9241
0464 2830 4252 5885 6931 8373 9283
0525 2918 4283 5890 7055 8535 9444
0531 2967 4357 5903 7201 8548 9485
0755 3041 4489 5908 7232 8565 9527
0816 3068 4555 5984 7390 8627 9714
0947 3109 4586 6062 7668 8823 9728
1066 3123 4668 6154 7710 8831 9782
1479 3270 4710 6287 7816 8833 9828
1582 3310 4844 6577 7840 8848
1629 3477 5041 6582 7846 8864
1841 3925 5144 6620 7855 8876
1921 3990 5603 6655 8047 8971
2248 4034 5634 6793 8210 9088

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:07/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 747643
2nd Prize Rs.7000/- 75269
3rd Prize Rs.3500/-
09125 25920 34759 59533 78524
78601 83241 86019 86422 95642
4th Prize Rs.200/-
0364 2483 2662 4040 4253 5733 5942
7000 7482 7486
5th Prize Rs.100/-
0274 1139 2013 2278 2354 4374 5991
7257 7544 9014
6th Prize Rs.50/-
0106 1833 3556 5077 6522 7856 9314
0298 1938 3675 5136 6547 7924 9362
0342 2127 3805 5419 6664 8005 9601
0394 2173 3818 5580 6829 8103 9622
0553 2337 3904 5603 6971 8255 9671
0621 2696 4056 5690 7080 8392 9718
0696 2699 4074 5715 7128 8415 9829
0730 2713 4102 5823 7195 8599 9841
0743 2763 4150 5834 7303 8732 9930
0929 2775 4476 5836 7323 8794 9934
1106 2905 4495 6016 7437 8857
1134 3075 4684 6056 7512 8922
1159 3122 4723 6083 7697 8930
1771 3296 4743 6268 7764 9215
1796 3297 4896 6302 7769 9294

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 417482
2nd Prize Rs.7000/- 41053
3rd Prize Rs.3500/-
02181 06796 25161 26347 67685
75903 76227 79750 94836 99020
4th Prize Rs.200/-
2743 3558 3981 4962 5095 7533 7700
8370 9083 9960
5th Prize Rs.100/-
0998 1583 2447 2586 3146 3236 4169
4752 7077 8799
6th Prize Rs.50/-
0203 1387 2043 3362 4694 7627 9220
0333 1468 2108 3444 4785 7784 9230
0446 1692 2164 3478 4839 7818 9287
0483 1722 2165 3552 4929 8170 9449
0512 1759 2254 3568 5620 8284 9452
0525 1843 2340 3810 5663 8285 9521
0683 1852 2523 3845 5919 8288 9566
0736 1913 2834 3848 6071 8432 9736
0866 1928 2843 3903 6113 8435 9744
0898 1964 2866 3948 6153 8460 9856
0961 1979 2892 3991 6246 8499
1146 1996 2900 4031 6545 8554
1153 2000 3267 4077 7051 8717
1199 2002 3300 4263 7355 8888
1211 2018 3356 4581 7457 8969

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:07/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 549904
2nd Prize Rs.7000/- 19543
3rd Prize Rs.3500/-
05018 05627 09386 54206 61880
64080 77724 84479 85053 93604
4th Prize Rs.200/-
0289 0725 2445 2844 3012 3881 4362
4738 4797 7281
5th Prize Rs.100/-
0733 2078 2143 2432 2680 3422 3865
4714 5556 9426
6th Prize Rs.50/-
0010 1612 3040 4115 5738 7717 9154
0071 1702 3053 4155 5873 7720 9185
0106 1720 3286 4327 5899 7911 9187
0122 2151 3360 4330 5974 7917 9323
0215 2280 3565 4380 6161 8068 9408
0273 2326 3620 4387 6295 8069 9455
0352 2329 3644 4572 6315 8074 9582
0749 2510 3662 4794 6605 8256 9583
0886 2554 3686 4867 6630 8308 9680
1114 2790 3777 4933 6670 8354 9977
1250 2909 3791 5012 6716 8621
1279 2957 3990 5062 6997 8780
1309 2988 3997 5083 7020 8982
1399 3007 4015 5280 7333 9041
1466 3010 4108 5630 7495 9143

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 647762
2nd Prize Rs.7000/- 06336
3rd Prize Rs.3500/-
02030 22324 40108 43445 55365
69384 72057 75730 77103 90511
4th Prize Rs.200/-
1899 4141 4694 4813 5859 6357 6437
6803 8189 8196
5th Prize Rs.100/-
0138 0249 2264 2443 4006 6079 6954
7840 8945 9310
6th Prize Rs.50/-
0033 1373 2780 4299 6168 7801 9357
0056 1618 2946 4426 6339 7807 9380
0166 1627 2951 4770 6428 8136 9651
0205 1632 2964 4792 6470 8167 9672
0253 1765 3001 4804 6682 8249 9700
0528 1766 3112 4940 6875 8269 9716
0809 2038 3166 5016 6907 8932 9809
0886 2044 3235 5030 6982 8951 9870
0936 2215 3266 5354 7001 8986 9919
1014 2299 3320 5522 7069 8997 9924
1049 2401 3618 5793 7071 9000
1153 2428 3663 5798 7117 9107
1180 2465 3913 5951 7118 9143
1270 2532 3955 5996 7511 9225
1351 2740 4124 6084 7566 9356

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:07/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 745841
2nd Prize Rs.7000/- 34379
3rd Prize Rs.3500/-
00974 14054 25475 28032 56503
67581 68641 81620 84360 95763
4th Prize Rs.200/-
1505 2689 3964 4237 4578 4989 5903
5936 7062 9462
5th Prize Rs.100/-
1072 1168 1893 5996 7431 7572 8027
8167 9102 9642
6th Prize Rs.50/-
0161 2254 3646 5060 6513 8382 9621
0336 2315 3649 5624 7096 8420 9628
0443 2445 3692 5802 7223 8551 9668
0598 2674 3758 5848 7232 8709 9730
1098 2698 3820 5929 7307 8716 9761
1179 2916 4009 5930 7394 8831 9806
1333 3110 4035 5972 7485 8842 9870
1640 3167 4070 6047 7541 8916 9873
1720 3252 4077 6134 7551 9026 9965
1734 3322 4331 6173 7556 9078 9966
1793 3401 4546 6197 7653 9225
1966 3422 4626 6268 7773 9313
2092 3462 4658 6336 7812 9314
2125 3494 4968 6387 7955 9483
2169 3627 4981 6425 8143 9579

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 454354
2nd Prize Rs.7000/- 43919
3rd Prize Rs.3500/-
16305 23613 35118 58816 82140
92911 93134 94758 95575 95781
4th Prize Rs.200/-
0043 0331 2376 2867 2897 3799 9186
9582 9841 9984
5th Prize Rs.100/-
0815 1476 2339 2444 2710 5657 6539
6980 7581 7950
6th Prize Rs.50/-
0047 1495 2721 4050 5637 7360 9225
0060 1737 2848 4183 5827 7390 9269
0202 1758 2880 4206 5962 7682 9413
0275 1876 2884 4238 5967 7686 9526
0610 1912 2917 4439 6184 7820 9542
0752 1992 2986 4682 6190 7861 9594
0958 2159 3151 4855 6206 7967 9914
0972 2172 3277 4872 6285 8057 9923
1043 2283 3418 4985 6353 8116 9948
1177 2452 3496 5230 6389 8126 9995
1204 2461 3542 5304 6524 8329
1245 2520 3638 5327 6802 8625
1316 2592 3841 5360 6937 8645
1361 2637 3864 5385 7210 8701
1397 2659 3999 5632 7327 8937

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:07/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 859233
2nd Prize Rs.7000/- 61444
3rd Prize Rs.3500/-
15520 26847 37409 48169 48984
59729 72307 83421 94139 94645
4th Prize Rs.200/-
0269 3533 4032 4391 5415 6044 6358
7655 9186 9253
5th Prize Rs.100/-
0789 1528 1587 2378 3228 3557 5662
6134 7295 8182
6th Prize Rs.50/-
0011 1520 2848 3983 5452 7021 8827
0051 1646 2897 3989 5590 7269 8858
0166 1682 2977 4002 5682 7371 9107
0196 1742 2982 4094 5786 7592 9133
0337 1744 3107 4183 5895 7705 9397
0441 1770 3125 4451 5980 7800 9536
0609 1980 3178 4488 6130 8121 9741
0636 2016 3196 4845 6246 8159 9746
0654 2283 3204 5013 6266 8259 9831
0798 2327 3263 5030 6447 8340 9970
0805 2336 3264 5173 6491 8425
0848 2465 3449 5190 6572 8448
1195 2504 3624 5300 6762 8549
1285 2673 3776 5314 6903 8590
1329 2751 3929 5339 7001 8823

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 836708
2nd Prize Rs.7000/- 58375
3rd Prize Rs.3500/-
14713 25193 25924 36534 47442
58876 69436 71624 82626 93452
4th Prize Rs.200/-
2146 2625 3818 4114 4639 5734 6256
7178 7705 8163
5th Prize Rs.100/-
0996 1309 1492 2757 3135 3725 4115
4579 7027 7149
6th Prize Rs.50/-
0020 1613 3191 5474 6267 7168 8346
0025 1776 3226 5478 6270 7257 8351
0119 1798 3233 5595 6289 7258 8499
0141 1889 3360 5645 6334 7371 8577
0332 1942 3422 5674 6336 7392 8706
0367 1962 3440 5694 6347 7408 8762
0447 2086 3521 5695 6365 7628 8943
0513 2217 3595 5727 6368 7732 9758
0598 2264 4824 5758 6369 7780 9783
0732 2295 4998 5760 6413 7810 9999
0985 2583 5098 5763 6461 7872
1144 2665 5309 5823 6674 7874
1222 2891 5418 6042 6811 7977
1417 2995 5426 6128 6871 7980
1549 3153 5452 6215 7087 8025

# అత్యంత ఖరీదైన నగరంగా న్యూయార్క్



**వాషింగ్టన్, జూన్ 7:** ప్రవాసులు నివసించడానికి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరంగా న్యూయార్క్ నిలిచింది. గతంలో ఈ స్థానంలో ఉన్న హాంకాంగ్ ఇప్పుడు ద్వితీయ స్థానానికి చేరింది. మరోవైపు అద్దెలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో సింగపూర్ ఈ జాబితాలో తొలి ఐదు స్థానాల్లోకి ఎగబాకింది. అధిక ద్రవ్యోల్బణం, అద్దెలు పెరగడమే న్యూయార్క్‌లో ప్రవాసులు నివసించడం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిందని 'ఈసీఏ ఇంటర్నేషనల్స్ కాస్ట్ ఆఫ్ లివింగ్ ర్యాంకింగ్స్ 2023' నివేదిక తెలిపింది. జెనీవా, లండన్ ఈ జాబితాలో వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. గత యేడాది 13వ స్థానంలో ఉన్న సింగపూర్ ఈ సారి ఏకంగా తొలి ఐదు నగరాల జాబితాలోకి ఎగబాకడం విశేషం. సాధారణంగా ఆసియా నగరాలు ఈ జాబితాలో కిందకు వెళుతూ ఉంటాయి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ద్రవ్యోల్బణం తక్కువగా ఉండడమే దీనికి కారణం. కానీ ఈ సారి ట్రెండ్‌కు భిన్నంగా సింగపూర్‌పైకి ఎగబాకింది. ఈ జాబితాలో ఇస్తాంబుల్ ఏకంగా 95 స్థానాలు పైకి ఎగబాకి 108వ స్థానంలో నిలిచింది. అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆర్థిక విధానాల వల్ల ఇటీవల టర్కీలో ధరలు 80శాతం పెరిగాయి. ఇదే ఇస్తాంబుల్ తక్కువ సమయంలో ఖరీదైన నగరంగా మారడానికి దోహదం చేసింది. వినియోగ వస్తువులు, సేవల ధరలు, అద్దెలను ఆధారంగా చేసుకొని ఈసీఏ ఇంటర్నేషనల్ ఈ జాబితాను సిద్ధంగా చేస్తుంది. 120 దేశాల్లోని మొత్తం 207 నగరాలకు ర్యాంకులను కేటాయిస్తోంది.రష్యా నుంచి వలసలు పెరుగుతున్న నేపథ్యంలో దుబాయ్‌లో అద్దెలు దాదాపు 33 శాతం పెరిగాయి. దీంతో ఈ నగరం జాబితాలో 12వ స్థానంలో నిలిచింది. ఐరోపాకు చెందిన చాలా నగరాలు ఈ జాబితాలో పైకి ఎగబాకాయి. కానీ నార్వే, స్వీడన్ సిటీలు మాత్రం బలహీన కరెన్సీల కారణంగా కిందకు దిగజారాయి. తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా ఫ్రాన్స్ నగరాలు కూడా ఖరీదైన నగరాల జాబితాలో కిందకు వెళ్లాయి. బలహీన కరెన్సీ, తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా ఫ్రాన్స్ నగరాలు కూడా ఖరీదైన నగరాల జాబితాలో కిందకు వెళ్లాయి. బలహీన కరెన్సీ, తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా చైనా నగరాలు కూడా ప్రవాసులు నివసించడానికి ఖరీదు విషయంలో అనువుగా మారాయి.

# వైద్య విధాన పరిషత్ రద్దు

≫రేషన్ ద్వారా రూ.5వేల కోట్లు రుణసేకరణకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. సిఎం జగన్ అన్ని వర్గాలకు ప్రయోజనం కల్పించే దిశలోనే నిర్ణయాలు తీసుకుంటారన్నారు.అన్నట్లుగానే ఉద్యోగులు సిపిఎస్‌ను రద్దు చేసి జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.అనంతపురం,సత్యసాయి జిల్లాలో విండ్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపినట్లు స్పష్టం చేసారు.రూ.5లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాలను కమిటీలకు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ ఆలయాల నిర్వహణ బాధ్యత అర్చకులదేనన్నారు.ఐదేళ్ల పాటు ఈ నిర్ణయం అమలులో ఉంటుందన్నారు.పాడి రైతులకు సరైన ధర కల్పించామన్నారు. ఇవాళ పాలసేకరణ పెరిగిందన్నారు.పాల ధర పెరిగిందన్నారు.అమూల్ వల్ల పాడి రైతులకు మేలు జరిగిందన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి విద్యాకానుక కిట్స్‌ను విద్యార్థులకు అందించాలని మంత్రివర్గం నిర్ణయించుకుందన్నారు.మూడవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపుకు నిర్ణయాన్ని మంత్రి మండలి తీసుకుందన్నారు.విశాఖ మానసిక వైద్యశాలలో 11 పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒడిశా రైలు ప్రమాద ఘటనల్లో మృతులకు కేబినెట్ సంతాపం తెలిపినట్లు వెల్లడించారు.బాధితుల కోసం 50 అంబులెన్స్ పంపించినట్లు తెలిపారు.ఇందుకు మంత్రిమండలి సమావేశం ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్రంలో ఆధార్‌కార్డుకు చట్టబద్ధతను కల్పించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్స్-2023 ద్వారా చట్ట సవరణ చేసారు.దీని వలన ఆధార్ కార్డు లీగల్ ఐడెంటీ వస్తుంది,ఈ ఆర్డినెన్స్‌ను మంత్రి వర్గం ఆమోదించింది. 2017- డెఫ్ ఒలింపిక్స్ టెన్నిస్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం విజేత ఇండియన్ డెఫ్ టెన్నిస్ కెప్టెన్ కుమారి షేక్ జాఫ్రిన్‌కు సహకార శాఖా డిప్యూటీ రిజిస్ట్రార్ గ్రూప్-1 సర్వీసు కింద నియమాకం చేసేందుకు మంత్రి సమావేశం నిర్ణయించింది.,సమచార పౌరసంబంధాల రాష్ట్ర కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**8-6-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
పంచమి రా.10-41; శ్రవణం రా.10-51
శే.వర్జ్యం ఉ.05-42;
తిరిగి వర్జ్యం తె.02-34 ల 04-03
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** వ్యాపారులకు ఆశించిన లాభాలు ఉండకపోవచ్చు. విద్యార్థులకు విజయం.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** గృహ, భూ వసతులు ఏర్పాటు చేసుకుంటారు. విద్యార్థులకు బాగుంటుంది.

**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రుణాలు చేస్తారు.

**మీనం:** సోమరితనం దరిచేరనివ్వకండి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఔను! వాళ్లిద్దరు కౌగిలించుకున్నారు..ముద్దులు కూడా..

## తిరుమల ఆలయం సమీపంలో సినీ నటి కృతిసనన్, దర్శకుడు ఓంరౌత్ తీరు వివాదాస్పదం, మండిపడుతున్న భక్తులు, ప్రజాసంఘాలు



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో 'ఆదిపురుష్' చిత్రం దర్శకుడు ఓమ్‌రౌత్, సినీనటి కృతి సనన్‌ను హగ్‌చేసుకుని, ముద్దులు పెట్టడం వివాదాస్పదంగా మారింది. దేవుడి పట్ల భక్తి విశ్వాసాలతో,రామాయణం ఇతిహాసంతో ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మిత మైన 'ఆదిపురుష్'చిత్రం ప్రీరిలీజ్ తిరుపతిలో జరిగిన తరువాత దర్శకుడు ఓమ్‌రౌత్, సినీనటి కృతి సనన్‌తో కలసి బుధవారం ఉదయం తిరుమలకువచ్చారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఇద్దరూ చిత్రబృందంతో కలసి దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. ఆలయంలో రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం తీసుకున్నారు. శ్రీవారితీర్థప్రసాదాలు అందుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన సినీనటి కృతి సనన్, దర్శకుడు ఓమ్‌రౌత్ ఇద్దరూ పదిఅడుగులు ముందుకేసి వైభవోత్సవ మండపం సమీపంలో ఇద్దరూ హగ్ చేసుకున్నారు. ఆ తరువాత ముద్దులు పెట్టుకుని వీడ్కోలు పలికారు. ఈ చేష్టలతో ఒక్కసారిగా అక్కడ ఉన్న భద్రత సిబ్బంది, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా రంగానికి చెందినవారైనా ఆలయసాంప్రదాయాలు, మర్యాద పాటించరా?అనే ప్రశ్నలు, విమర్శలు వెల్లువెత్తాయి. సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయం పరిసరాలు పవిత్రంగా భావిస్తారు. అలాంటిది బుధవారం ఉదయం ఏకంగా వైభవోత్సవ మండపం వద్ద ఇలా వికృత చేష్టలు చేసుకోవడంతో అటు భక్తులు ఇటు ప్రజాసంఘాలు, బిజెపి, ఆర్ఎస్ఎస్, సినీ దర్శకుడు త్రిపురనేని చిట్టిబాబు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవదేవుని సన్నిధిలో ఇలాంటి చిల్లరపనులు ఏంటని భక్తులు మండిపడుతున్నారు. బాలీఉడ్ కల్చర్ అయినా దేవుని చెంత ఇలా చేయడం తప్పుకాదా?దేవుని పట్ల భక్తితో ఉండటం గొప్పఅని వ్యాఖ్యానించారు. ఏకంగా చిత్ర యూనిట్‌పైనే భక్తులు తమ కోపాన్ని వ్యక్తం చేశారు. తిరుమల ఆలయం సమీపంలో ఆదిపురుష్‌చిత్రం నటి కృతి సనన్, దర్శకుడు ఓంరౌత్ చేసిన తీరు పెద్ద వివాదంగా మారింది. గతంలో ఏకంగా ఓ సినీనటి, భర్తతోకలసి పాదరక్షలు ధరించి ఆలయం ముందు ఫోటోఫోజులుకు దిగి, చివరకు భక్తుల ఆగ్రహంతో క్షమాపణలతో సరిపెట్టేశారు. తాజాగా బుధవారం ఉదయం ఆలయం సమీపంలో జరిగిన ఈ చేష్టలపై అటు టిటిడి అధికారులు ఇటు భద్రత విభాగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సిందే. ఇదిలా ఉండగా తిరుమల ఆలయం ముందు సినీనటి, దర్శకుడు ముద్దులు పెట్టుకోవడం జుగుప్సాకరంగా ఉందని. వెంటనే భక్తులకు క్షమాపణలు చెప్పాలని బిజెపి నాయకులు రమేష్‌నాయుడు, భానుప్రకాష్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ సంఘటన్ ప్రతినిధి తురగా శ్రీరామ్ డిమాండ్ చేశారు.



## నేడు జమ్మూ ఆలయంలో మహాసంప్రోక్షణ

### భక్తులకు గోవిందుని దర్శనం

**తిరుమల,జూన్ 7ప్రభాతవార్త ప్రతినిధి:** మంచుకొండ జమ్మూకాశ్మీర్‌ప్రాంతంలో మజీన్ గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణకు ముహూర్తం సిద్ధమైంది. ఆలయంలో శాస్త్రోక్తంగా బుధవారం ఉదయం వైదిక కార్యక్రమాలు జరిపించిన అర్చకులు యాగశాలలో కార్యక్రమాలు, జలాధివాసం, రత్నన్యాసం, ధాతున్యాసం, విమానకలశస్థాపన, బింబస్థాపన(విగ్రహప్రతిష్ట)సాయంత్రం మహాశాంతి తిరుమంజనం, రాత్రి శయనాధివాసం నిర్వహించారు. నేటి ఉదయం 7.30గంటల నుండి 8.15 గంటల వరకు మిధున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహించనున్నారు. ఉదయం 9.30గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఢిల్లీ ఆలయ సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కంకణ భట్టార్ రామకృష్ణ దీక్షితులు, డిప్యూటీ ఇఒలు గుణ భూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇ రఘువర్మ, ఇఇ ఎలక్ట్రికల్ చెంగల్రాయలు, ఎఇఒ కృష్ణారావు, ఎఇ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఆలయ ఇన్‌స్పెక్టర్ సాయికృష్ణ అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారి ఆశీస్సులతో దేశప్రజలు సుభిక్షంగా ఉండాలి

### విద్యాప్రసన్నతీర్థస్వామి

**తిరుమల, జూన్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని,అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు దక్షిణ కర్నాటక కుక్కేసుబ్రమణ్యమఠం పీఠాధిపతి హెచ్‌హెచ్ విద్యాప్రసన్న తీర్థ స్వామి తెలిపారు. బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు చేరుకున్న స్వామికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయఅర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న విద్యాప్రసన్న తీర్థస్వామి తొలుత ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శనం చేసుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కమీషన్ల కోసమే స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**గుంతకల్లు టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :** అదాని ఇచ్చే కమీషన్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. అదానితో చేతులు కలిపి విద్యుత్ వినియోగదారులపై మోయలేని భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం మోపుతోందన్నారు. బుధవారం అనంతపురం జిల్లా గుంతకల్లులోని స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జగదీష్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గత జూన్ నెలలోనే విద్యుత్ చార్జీలు మూడు మార్లు పెంచడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తూచా తప్పకుండా పాటిస్తున్నారన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆ సంస్కరణలు వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్‌ను 2020 డిసెంబర్ చివరికి పూర్తి చేస్తామని మూడుమార్లు తేదీలు మార్చినా పూర్తిచేయలేకపోయారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజలను మభ్యపెట్టేందుకే అమలుకాని హామీలు ఇస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మిస్తున్న నవయుగ కంపెనీని పక్కన పెట్టి రివర్స్ టెండరింగ్ పేరుతో ఇతర కంపెనీలకు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పనులు అప్పచెప్పారన్నారు. పూర్తిస్థాయి నీటి మట్టం 150 అడుగుల ఎత్తుకు నిర్మించాల్సిన పోలవరంను 135 అడుగులకు కేంద్ర ప్రభుత్వం కుదించిందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ 150 అడుగుల ఎత్తు వుంటే కృష్ణా, డెల్టా, రాయలసీమకు నీరు తరలించడం సులువు అవుతుందని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెప్పడం జరిగిందని గుర్తుచేశారు.

అలాగే కర్నాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ వల్ల రాయలసీమ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కలుగచేసుకుని అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం నాలుగేళ్ల కాలంలో ఒక ప్రాజెక్ట్ కాదుకదా కనీసం ఒక కాలువ కూడా నిర్మించలేకపోయిందని ఎద్దేవాచేశారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వామపక్ష, ప్రతిపక్షపార్టీలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడతామని ఆయన తెలిపారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ దేశంలోనే అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటను రైతులు అత్యధికంగా 25 లక్షల ఎకరాల్లో పండించే వారన్నారు. విత్తనాలు, మందులు, ఎరువుల ధరలు పెరగడంతో కేవలం 6 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగుచేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి నాణ్య మైన విత్తనాలతో పాటు ఎరువులు, మందులు సబ్సిడీతో పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, మండల కార్యదర్శి రాముడాయల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎంచే 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' ఆటోలకు పచ్చజెండా

### తాడేపల్లిలో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సురేష్



సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించి మంత్రి ఆదిమూలపు సురేష్

**గుంటూరు,జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' (క్లాప్) కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి జూన్ 8న 26 జిల్లాలకు సంబంధించి 516 ఆటోలకు జెండా ఊపి ప్రారంభించనున్నందున అక్కడి ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, గుంటూరు మేయర్ కావటి మనోహర నాయుడు,తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి పరిశీలించారు.

సిఎం కార్యక్రమానికి సంబంధించి సభాస్థలి ఏర్పాట్లు, బారికేడ్లు, వాహనాల పార్కింగ్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సురేష్ చర్చించి తగిన సూచనలు జారీ చేశారు. డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డిపిఓ కేశవరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారయత్నం

**కందుకూరు(నెల్లూరు),జూన్7,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరులో మంగళవారం అర్ధరాత్రి ఓ మహిళపై ముగ్గురు అగాంతకులు అత్యారానికి ప్రయత్నించబోయారు. సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్‌లోని పనిమనుషులు పట్టుకుని నిరోధించి వారిని చితకబాది పోలీసులకు అప్పగించారు. అర్ధరాత్రి 11గంటల సమయంలో పామూరు రోడ్డులో బస్సు కోసం వేచియున్న మహిళను ముగ్గురు వ్యక్తులు గమనించి కాపుకాసారు.ఊర్లకు వెళ్లే ట్రిపుల్ ఆటోలా వచ్చి ఆ మహిళను ఎక్కించుకున్నారు.ఏ ఊరు అని అడిగి మాచవరం వైపు ఆటోను పోనించారు.ఊరి బయట ఉన్న పెట్రోల్ బంకు వద్ద ఆపి వారి మనసులో ఉన్న కర్కశ బుద్ధిని బయటపెట్టారు.ఆమెను బలవంతంగా దించి నిర్మానుష్య ప్రదేశంలో బలత్కారానికి తెగబడ్డారు. చీకట్లో అలజడులు,కదలికలకు గమనించిన పెట్రోల్ బంకు వర్కర్లు దగ్గరకు వెళ్లి ముగ్గురు వ్యక్తులను పట్టుకుని చితకబాది పోలీసులకు సమాచారం అందించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోర్టులో కాల్పులు

## బుల్లెట్ గాయాలతో గ్యాంగ్‌స్టర్ సంజీవ్ మృతి

### లాయర్ దుస్తుల్లో వచ్చి కాల్పులు జరిపిన దుండగులు

### ఇద్దరు పోలీసులు, ఓ మహిళ, బాలికకు గాయాలు

### లక్నోలో దారుణ ఘటన

**లక్నో, జూన్7:** ఉత్తరప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. కోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్‌ను ప్రత్యర్థులు కాల్చి చంపారు. లాయర్ దుస్తుల్లో వచ్చిన ఓ వ్యక్తి హత్యకేసులో నిందితుడి ఉన్న సంజీవ్‌జీవి అనే గ్యాంగ్‌స్టర్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో సంజీవ్ జీవా అక్కడిక్కడే దుర్మరణం పాలయ్యాడు. లాయర్ దుస్తులు ధరించి వచ్చిన దుండగుడు ఒక్కసారిగా కాల్పులకు తెగబడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. దీంతో అక్కడ ఉన్న వారు అంతా ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే సంజీవ్ జీవా కుప్పకూలిపోయాడు. ఈ ఘటనలో అక్కడే ఉన్న మరికొంతమంది కూడా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. లక్నో సివిల్ కోర్టు ముందు ఈ ఘటన చోటు చేసుకుంది. గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ అతని సోదరున్ని కాల్చి చంపిన 2 నెలలకే అలాంటిదే మరో సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాల్పుల్లో చనిపోయిన ముక్తార్ అన్సారీతో గ్యాంగ్‌స్టర్ సంజయ్‌జీవాకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలిపారు.

బిజెపి ఎమ్మెల్యే బ్రహ్మదత్ ద్వివేది హత్యకేసులో ముక్తార్ అన్సారీ ప్రధాన నిందితుడిగా ఉండగా సంజయ్ జీవా రెండో నిందితుడిగా ఉన్నాడు. ఈ హత్యకేసు విచారణలో భాగంగా పోలీసులు సంజీవ్ జీవాను బుధవారం కోర్టుకు తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే కాల్పులు చోటు చేసుకున్నాయి. కాల్పుల తర్వాత దుండగులు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో పక్కన ఉన్నవారికి కూడా గాయాలైనట్లు తెలుస్తోంది. కోర్టు హాలు సమీపంలోనే ఈ సంఘటన మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగింది. వెనుక వైపు బుల్లెట్ గాయాలయ్యాయి. ఇద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు. ప్రస్తుతం వారిప్రాణాలకు ముప్పులేదు. ఒకమహిళ ఆమె చిన్నపిల్లకూడా గాయాల పాలయినట్లు తేలింది. సంజీవ్‌జీవాను ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చనిపోయినట్లు ధృవీకరించారని లక్నో పోలీస్ జాయింట్ సిపి ఉపేంద్ర అగర్వాల్ వెల్లడించారు. దాడికి పాల్పడిన నిందితుడినికూడా అరెస్టుచేసినట్లు తెలిపారు.

నిందితుడితోపాటు మరికొందరు ఆతనికి మద్దతుగా వచ్చారు. వీరిలో ఒకరిని పట్టుకుని న్యాయవాదులు పోలీసులకు అప్పగించారు. గ్యాంగ్‌స్టర్ సంజీవ్ ఆకుపచ్చరంగు టీషు, నీలిరంగుడెనిమ్స్ ధరించి వచ్చాడు. లక్నోలోని కైసర్‌బాగ్ ప్రాంతంలో ఉనన స్థానిక కోర్టుకు తీసుకువచ్చారు. కోర్టు హాలులోకి ప్రవేశిస్తుండగానే ఆతనిపై కాల్పులుజరిపారు. సంజీవ్ జీవాపై డజనుకుపైగా క్రిమినల్ కేసులు నమోదయి ఉన్నాయి. రాష్ట్రంలో అనేక క్రిమినల్ సిండికేట్లను కూడా నడిపాడు. కొన్నేళ్లపాటు జైలులో ఉన్నాడు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 50కిపైగా క్రిమినల్‌కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో కొందరు ప్రముఖ గ్యాంగ్‌స్టర్లతో సంబంధాలున్నాయి. వారిలో ముక్తార్ అన్సారీ కూడా ఒకరు. అయితే పోలీసు తనిఖీలను తప్పించుకుని రివాల్వర్‌తో కోర్టుగదిలోకి ఎలా రాగలిగాడన్నది అంతుబట్టకుండా ఉంది. ఆదిశగా కూడా పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

## హజ్‌యాత్రను ప్రారంభించిన డిప్యూటీ సిఎం అంజాద్ బాషా



బుధవారం నంబూరులోని మదర్సా నుంచి హజ్ యాత్రకు బయలుదేరి బస్సును జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

**గుంటూరు, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం గుంటూరుజిల్లా నంబూరులోని సిరాజుల్ ఉలూమ్ మదర్సాలో ఏర్పాటుచేసిన తాత్కాలిక హజ్ హౌస్ నుంచి బుధవారం ఉదయం మొదటి రోజు హజ్‌ల బస్సును డిప్యూటీ సిఎం, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ జకీయా ఖానం, ఎపి హజ్ కమిటీ చైర్మన్ బద్వేల్ షేక్ గౌసుల్ అజామ్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, గుంటూరు 'పశ్చిమ' ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య , మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పచ్చజెండా ఊపి ప్రారంభించారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ చేరుకున్న పిదప 170 మంది ప్రయాణికులు విమానంలో సౌదీ అరేబియాలోని జెద్దాకు బయలుదేరి వెళ్లారు. 41 రోజుల పవిత్ర హజ్ యాత్రను ముగించుకుని మదీనా నగరం నుంచి హాజీలు విజయవాడకు చేరుకుంటారు. ఈకార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు జియాఉద్దీన్, డిఎస్ హాబిబుల్లా, ముఫ్తీ సయ్యద్‌షా, గుంటూరు వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ముక్తియార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్లు 9వరకు రద్దు

**విజయవాడ,జూన్7, ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా రైలు ప్రమాద ఘటన నేపథ్యంలో పలు ట్రైన్స్ రద్దును ఈ నెల 9వ తేది వరకు కొనసాగిస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు 22831 హవ్‌డా-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 12839 హవ్‌డా- చెన్నయి సెంట్రల్, తాంబరం-సంత్రాగచ్చి, 22503 కన్యాకుమారి- దిబ్రూగడ్, 12864 బెంగుళూరు-హవ్‌డా,2288 బెంగుళూరు -హవ్‌డా, 22832 శ్రీసత్యసాయి ప్రశాంతినిలయం- హవ్‌డా 18048 వాస్కోడిగామా-షాలిమార్,12503 బెంగుళూరు - అగర్తలా -హవ్‌డా, 18048 వాస్కోడిగామా-షాలిమార్,12503 బెంగుళూరు- అగర్తలా రైళ్లు రద్దయ్యాయి, ఆయా ప్రాంతాలకు వెళ్లాల్సిన నేటి రైళ్లు రద్దు అయ్యాయి.

# మహారాష్ట్రవాసులకు తిరుమల బాలాజీ ఆశీస్సులు

## నవీముంబైలో వెంకన్న ఆలయనిర్మాణానికి భూమిపూజ



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** మహారాష్ట్రప్రజల చిరకాల కోరికను నెరవేర్చి మనల్ని ఆశీర్వదించడానికి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి(బాలాజీ) నవీముంబైలో కొలువుదీరనున్నారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే సంతోషం వ్యక్తం చేశారు. 'వేంకటరమణా గోవిందా' అంటూ ముఖ్యమంత్రి షిండే రాబోయే రోజుల్లో ముంబైలోనే శ్రీబాలాజీ దర్శనం చేసుకునే అదృష్టం మహారాష్ట్ర ప్రజలకు లభించనుందని చెప్పారు. నవీముంబైలోని ఉల్వేలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల స్థలంలో వందకోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం ఉదయం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేందర్‌ఫడ్నవీస్, రేమాండ్స్‌సంస్థ అధినేత గౌతమ్‌సింఘానియా, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు మిలింద్‌నర్వేకర్, అమోల్‌కాలే,రాజేశ్‌శర్మ, సౌరభ్‌బోరా, సిడ్కోవిసి డాక్టర్ సంజయ్‌ముఖర్జీ, టిటిడి ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి,మహారాష్ట్ర అధికారులు పాల్గొన్నారు.

తిరుమలలో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం తరహాలోనే నవీముంబైలో బాలాజీ ఆలయం నిర్మాణం జరగనుందని చైర్మన్ సుబ్బారెడ్డి వెల్లడించగా, దివ్యకార్యంలో భాగంకావడం నా అదృష్టమని గౌతమ్‌సింఘానియా తెలిపారు. తిరుమలకు వెళ్లి బాలాజీని దర్శించుకునే అదృష్టం అందరికీ ఉండదని, అందుకే అలాంటి భక్తుల కోసం ముంబైలోనే బాలాజీ ఆలయం రానుందన్నారు. ముంబై ట్రాన్స్‌హార్బర్ లింక్‌లోని 22 కిలోమీటర్లు పొడవైన సింగిల్ బ్రిడ్జి త్వరలో మహాలక్ష్మి ఆలయానికి అనుసంధానించబడుతుందన్నారు. ఈ పనులన్నీ బాలాజీ ఆశీర్వాదంతో జరుగుతున్నాయని మహారాష్ట్ర సిఎం, ఉపముఖ్యమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆలయ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం పూర్తిసహాయ సహకారాలందిస్తుందని తెలిపారు. అందరి సహకారంతో ఆలయాన్ని అత్యంత వేగంగా నిర్మిస్తామన్నారు. అనంతరం మహారాష్ట్ర సిఎం షిండే,ఉపముఖ్యమంత్రి ఫడ్నవీస్, రేమాండ్స్‌అధినేత సింఘానియాలను శ్రీవారి పుష్పప్రసాదం చిత్రపటం,ప్రసాదాలతో సత్కరించారు.

# సిపిఎస్ రద్దు అపోహలు మాత్రమే

## ఉద్యోగులకు ఒపిఎస్ కావాలి

### టిటిడి చీర్ల కిరణ్ డిమాండ్



**తిరుమల, జూన్ 7ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగుసంవత్సరాలుగా సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ పున:ప్రవేశపెట్టాలని నాలుగు లక్షలమంది ఉద్యోగులు అడుగుతుంటే బుధవారం ఉదయం మంత్రివర్గ సమావేశంలో ఓపిఎస్ రద్దుచేసి, జిపిఎస్ అమలుచేస్తున్నామని చెప్పిన ప్రకటన అవాస్తవమని, సిపిఎస్ రద్దుచేయలేదని టిటిడి ఉద్యోగుల సంక్షేమసంఘంనేత,రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల నేత చీర్లకిరణ్ తెలిపారు. అయితే ఉద్యోగులు కోరుకుంటున్నది ఓపిఎస్ కావాలనిడిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దయినట్లు సామాజికమాధ్యమాల్లో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమన్నారు. గత కొన్నేళ్లుగా సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ కావాలని 4లక్షలమంది ఉద్యోగులు అడుగుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సిపిఎస్ స్థానంలో జిపిఎస్ తో ఎరుగైన స్కీంను ఇస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు ఉద్యోగులకు నష్టమేనని అన్నారు. విలీనం అయిన ఆర్టీసి, సచివాలయ ఉద్యోగులతో కలసి 4లక్షల మంది లక్షలాదికళ్ళతో ఎదురుచూస్తున్న ఒకేఒక ఓపిఎస్ కావాలని డిమాండ్ చేశారు. ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్, జార్ఖండ్ రాష్ట్రాలలో సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్‌ను అమలుచేశారన్నారు.

తమిళనాడు, కర్నాటక, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో సిపిఎస్ రద్దుకోసం కార్యాచరణ జోరుగా సాగుతోందన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రకెక్కుతుందని అనుకుంటే సిపిఎస్‌ను రద్దుచేయకపోగా దాని స్థానంలో జిపిఎస్ డిమాండ్ చేయడం మంచిది కాదన్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఓపిఎస్ ఒకటే కావాలని, పాత పెన్షన్‌నుతక్షణమే అమలు చేయాలని, జిపిఎస్‌ను వెనక్కుతీసుకోవాలని చీర్ల కిరణ్ డిమాండ్ చేశారు.

వార్త

ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటల మూలంగానే జనిస్తాయి.

-బర్క్

# ఆకస్మిక నిరసనలతో జనం పాట్లు!

ఎందరో నాయకులు, మహానుభావులు ఆత్మబలిదానంతో త్యాగాలతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, ధర్నాలాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఒక నియమ నిబంధనలంటూ లేకుండా ఎవరికి వారు ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పు లేకపోవచ్చు.కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉండేది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. తమ గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదనో, మురికి కాలువలు నిర్మించలేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటలతరబడి మామూలు రోడ్లపైనే కాదు ఏకంగా జాతీయ రహదారులపై కూడా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతోముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలనుకునేవారు, విమాన ప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కున్న దేశ వ్యాప్తంగా లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు సుప్రీంకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళనల పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఇక ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి.ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది.1858లో దేశంలో బ్రిటీష్ ప్రత్యక్షపాలన ప్రారంభం కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859లో వర్క్‌మెన్ బ్రీచ్‌ఆఫ్ యాక్ట్, 1881లో ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంత వరకు తొలికార్మిక చట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించినా ఆశించినమేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. 1890లో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో ఉన్న కార్మికుల పరిస్థితులను మెరుగుపరచాలని తీర్మానించింది. అప్పటికీ చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకపోయినా లోకమాన్యబాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబాయిలో కార్మికలోకం సంఘటితమై తీవ్ర నిరసన తెలిపింది. ఆ నిరసన సమ్మెతో సంఘటితం కావడం ఆరంభమైంది. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభించారు.1920 ట్రేడ్‌ఆఫ్ డిస్‌ప్యూట్ యాక్ట్ అమలులోకి వచ్చింది. అదే యేడాది అక్టోబరు 30న లాలలజపతిరాయ్ నాయకత్వంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటయింది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదేచట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెంది ఎన్నో మార్పులు, చేర్పులు చేశారు. ఇలా ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సమ్మె ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కులులభించాయి. కానీ ఆనాటి సమ్మెలకు, నిరసనలకు ధర్నాలకు ప్రజా మద్దతు ఎంతోఉండేది. రానురాను పరిస్థితి మారిపోతున్నది. ఈ హక్కును కొందరు దుర్వినియోగం చేస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు నిర్వహించే పరిస్థితులు ఏర్పడ్డాయి. గత యేడాది ఆకస్మిక ఆందోళనల్లో ప్రధానమంత్రి కూడా ఇరుక్కుపోయిన సంఘటన చోటు చేసుకున్నది. గత యేడాది జనవరి మొదటివారంలో పంజాబ్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నమోడీకి అనూహ్య పరిణామం ఎదురైంది. బహుశ భారతదేశ చరిత్రలో ఏ ప్రధానికి అలాంటి అనుభవం జరిగి ఉండకపోవచ్చు. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బఠిండా విమానాశ్రయంలో దిగి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని ఉసేనివాలాకు వెళ్లాల్సి ఉంది. హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం సహకరించకపోవడంతో రోడ్డుమార్గంలోనే ప్రధాని బయలుదేరారు. మరో ముప్పై నిమిషాల్లో ప్రధాని కాన్వాయ్ గమ్యస్థానానికి చేరుకుంటున్న దశలో అకస్మాత్తుగా వందమందికిపైగా రైతులు కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. ఎంతకీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో పావుగంటపైనే రోడ్డుపైనే వేచిచూసిన ప్రధానితిరిగి విమానాశ్రయం చేరుకొని కార్యక్రమాలు రద్దుచేసుకొని ఢిల్లీ వెళ్లిపోయారు.ఈ సంఘటనపై కేంద్రహోంశాఖ తీవ్రంగానే స్పందించింది. ఆ దర్యాప్తు ఏమైందో ఇప్పటికీ తెలియదు. దేశప్రధానికి ఇలాంటి పరిస్థితి ఎదురైతే మామూలు ప్రజల సంగతి ఏమిటి? తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఎలాంటి తప్పులేదు. దానికో పద్ధతిఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకానీ తమ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడు రహదారులపైకి వచ్చి గంటల తరబడి రాస్తారోకోలు చేస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బందిపెట్టడం ఏరకంగా న్యాయం కాదు. ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోల పట్ల అసహనం పెరుగుతున్నది. వినడానికి కటువుగా అన్పించినా ఇది వాస్తవం.

ప్రపంచాన్ని మార్చదలచినవాడు ముందుగా తనను తాను మార్చుకోవడం నేర్చుకోవాలి.



సోక్రటీస్

మార్పు చెందడానికి మార్గాలు లేని రాజ్యం జీవన వనరులు లేని రాజ్యం వంటిది.



ఎడ్మండ్ బర్క్

# ప్రజావాక్కు



## రాజకీయాలకు దూరంగా ఉండాలి

దేశం బాగుపడాలంటే ఏరాజకీయవాది విద్యార్థుల జోలికి పోకూడదు. విద్యార్థులు కూడా తమ చదువు పూర్తి అయ్యేవరకు చదువు తప్ప మరొక సంగతిని పట్టించుకోకూడదు. విజ్ఞాన సంపదలో నిమగ్నులై, భావిపౌరులుగా శిక్షణ పొందేంతవరకు రాజకీయాల్లో పాల్గొనడం,రాజకీయనాయకుల ఆదేశాల ప్రకారం ప్రదర్శనలో పాల్గొనడం విద్యార్థులకు మంచిదికాదు. విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉంటూ, చదువు మీద దృష్టి పెట్టడం వల్ల తమలోతాము ఐక్యతతో, సోదరభావంతో తమ చదువుకు ఏమాత్రం అంతరాయం లేకుండా పూర్తి చేసుకోగలుగుతారు. ఇలా చదువు పూర్తిచేసుకున్న విద్యార్థులు తరువాత ఏ రాజకీయ పార్టీలో చేరినా, దేశాన్ని ప్రగతిపథంలో నడిపించగలవారవుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## రైల్వేల్లో ఖాళీలను భర్తీ చేయాలి

ఇండియన్ రైల్వేలో దాదాపు మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా పడి ఉన్నాయి. ఏటికేడు ఈ సంఖ్య పెరుగుతూపోతోంది.అలాగే రైల్వేలో రక్షకదళం అయిన ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్, ఎస్సైలాంటి పోస్టులు వేలకు వేలు ఖాళీగా పడిఉన్నాయి. వీటిని భర్తీ చేయక దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తోంది. ఆర్‌ఆర్‌బి, ఆర్‌ఆర్‌సి బోర్డు నుంచి రిక్రూట్మెంట్ జరపడం లేదు. ఫలితంగా ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరుగుతోంది. ప్రభుత్వంమాత్రం ఖజానా నింపుకోవడానికి ప్రయత్నం చేస్తోంది.కానీ ఖాళీగాపడి ఉన్న ఉద్యోగాల భర్తీనిగాలికి ఒదిలేసింది. ఫలితంగా రైలుప్రమాదాలు జరిగి అధిక ప్రాణనష్టం సంభవిస్తోంది. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించి, ఉద్యోగాలను భర్తీ చేసి రైలు ప్రమాదాలను నిలువరించాలి.

-బిల్లు కుల్లాయప్ప, సత్యసాయిజిల్లా

## లొసుగుల పాలనకు పరదాలు!

పోలవరం ప్రాజెక్టువద్ద మీడియాపై ఆంక్షలు, విశాఖ రుషి కొండ అక్రమాలు చూడకుండా ప్రతిపక్షాలపై నిర్బంధాలు, ఇకముఖ్యమంత్రి గారిపర్యటనలో విధిస్తున్నఆంక్షలు ప్రత్యేకంగాచెప్పనవసరంలేదు.ప్రజాభిమానం చూరగొన్న నేతకు ఇన్ని నిర్బంధాలువిధిస్తున్నాయంటే అర్థం ఏమిటి? పాలన వైఫల్యాలుప్రజలకు తెలియకూడదన్న భయమే ఈ నిర్బంధకాండకు అసలు కారణం! ఈ పోకడలు చూస్తుంటే అసలురాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు అని చెప్పాల్సివస్తుంది. ప్రతిదానికి గగ్గోలుపెట్టిన మేధావులుపెదవివిప్పడం లేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఎరువులపై సబ్సిడీ తగ్గింపు

పోషక విలువలుగల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట ఆశని పాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి.ప్రభుత్వ నిర్ణయంవలన ఎరువుల ధరలు పెరుగుతాయి.రైతులు ప్రకృతివైపరీత్యాల వల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాలవర్షాలు,వర్షాభావపరిస్థితుల వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయక పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్తున్నారు.వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.సాయిప్రతాప్, శ్రీకాకుళం

## కట్టిన పన్నులు ఏమవుతున్నాయి?

ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కుడుతుంటే మీడియాకు వచ్చిన ఇబ్బంది ఏమిటని పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రశ్నిస్తున్నారు. నిజంచెప్పాలంటే గతంలో లేని పన్ను ఇప్పుడు ఎందుకు చెల్లించాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు! అసలు ఆ చెత్త పన్ను లక్ష్యం ఏమిటి? కట్టిన పన్నులు ఏమవుతున్నాయి. అనే మీడియా ప్రశ్నిస్తున్నది.అది మీడియా బాధ్యత. మీడియాలో వచ్చిన కథనాలకు కార్యదర్శి ఎదురు ప్రశ్నలు బాధ్యతారాహితం అని చెప్పాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో మీడియాపాత్ర కీలకం అన్న మౌలిక అంశాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం వారి దురహంకారాన్ని తెలియచేస్తున్నది.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

## తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్నిరంగాల్లోవెనుకబడి కుంగిపోతున్న తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో కాపుకులంతో తెలగ కులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలో ఉన్నతెలగ కులాన్నిబిసిగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగ కులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు.రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉద్యోగాలు సంపాదించలేకపోయారు. రాజకీయాల్లో రాణించలేకపోయారు. వారిజీవితాల్లో ప్రగతిసూర్యోదయాన్ని చూడలేక పోతుంది.

-గన్ని అశోక్‌కుమార్, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒయు పరిస్థితుల్లో మార్పు వచ్చేదెప్పుడు?

**యూనివర్సిటీ విసి అంటే విద్యార్థులు, అధ్యాపకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి.వర్సిటీని అభివృద్ధిపథంలో ముందుండి నడిపించాలి. కానీ విసి చాంబర్ ముందు నిత్యం ఇరవైమంది సెక్యూరిటీగార్డ్సు,పదిమంది పోలీసులను కాపలా పెట్టుకొని పాలన సాగిస్తుండడం దురదృష్టకరం. తన పాలన మంచిగా ఉన్నప్పుడు ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోనప్పుడు అంతమంది పోలీసుల పహారాలో పాలన చేసే అవసరం ఏమొచ్చింది. ఇంతకముందు విసిలు ఎవరూ ఇలాచేయలేదు. విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత విసి భుజస్కంధాలపై ఉంది. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన వారే కొత్త సమస్యలు సృష్టిస్తూ ఉంటే వర్సిటీ ఎలా అభివృద్ధి చెందుతుంది.**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యకు తలమానికం ఉస్మానియా యూనివర్సిటీ. ఈ సమాజానికి ఎంతో మంది మేధావులు, రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలను అందించడంలో కీలకభూమిక పోషిస్తోంది. అటువంటి యూనివర్సిటీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన కునారిల్లుతుంది. పరిశోధనలకు కాలపరిమితి విధించి విద్యార్థుల అడ్మిషన్లు రద్దుచేయడం, తక్షల పేరిట నిధులవృధా. ఈ విధంగా విద్యార్థి,అధ్యాపకుల వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ ఒకరకంగా వర్సిటీని నిర్వీర్యం చేశారు.అందువలన జాతీయస్థాయిలో ఒయు ర్యాంకు 64వ స్థానానికి పడిపోయింది. తిరిగి మళ్లీవర్సిటీ పునర్వైభవం అంటూ అబద్ధపు రాతలురాస్తూ వాటిని నిజం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతకుముందు విసిలు అలా కాకుండా మొదట అవర్లోనే క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠం బోధించి ఆ తరువాత పాలనవ్యవహారాలలో నిమగ్నమయ్యేవారు. ఆ విధంగా తనతోటి ఆచార్యులకు కూడా మార్గదర్శకంగా నిలిచేవారు. కానీ ప్రస్తుత వర్సిటీలో అటువంటి పరిస్థితులు లేవు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం కేజి నుండి పిజి వరకు ఉచిత విద్యను అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. కానీ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ఫీజులను భారీగా పెంచారు. ప్రస్తుతం యూనివర్సిటీలో అమలులో ఉన్న ఫీజులను ఒకేసారి పదింతలుగా పెంచారు. ఈ ఫీజులు ప్రైవేట్ కాలేజీల యూనివర్సిటీలలో ఉన్న విధంగా ఉన్నాయి. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రభుత్వ యూనివర్సిటీలో ఫీజులు పెంచడం అనేది పరోక్షంగా ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహించడమే అవుతుంది. అందువలన గ్రామీణ ప్రాంతాల నుండి ఒయుకు చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు ఈ నిర్ణయం ఆశనిపాతమైంది. దీనితో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. కావున వెంటనే యూనివర్సిటీ యాజమాన్యం ఫీజుల పెంపు విషయంలో మొండిగా పోకుండా పునరాలోచించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయవద్దు అని అన్ని విద్యార్థి సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి. మేము పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకోవడం కాదు. నాణ్యమైన పరిశోధనలు జరగాలంటే విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలనే దృఢ సంకల్పం ఉండాలి. అందుకు ఆచరణాత్మక పనివిధానంతోడవ్వాలి. అలా కానప్పుడు అది అబద్ధమే అవుతుంది. యూనివర్సిటీలో నాణ్యమైన పరిశోధనలు జరగాలి. అవి సమాజానికి ఉపయోగపడేవిధంగా ఉండాలి. కానీ ఒయులో పరిశోధన

డా.పెంటకృష్ణ

విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి ఫెలోషిప్‌లు ఇవ్వకపోవడం వలన వారు తమ పరిశోధనలు సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. కానీ పరిశోధన విద్యార్థులంతా ఖచ్చితంగా వారి కాలపరిమితిలోనే తమ పరిశోధనలు పూర్తి చేయాలి.లేదంటే అడ్మిషన్లు రద్దు చేస్తామని సర్క్యులర్ జారీ చేయడంతో చేసేదేమీ లేక కొందరు తమ పరిశోధనలు పూర్తి చేశారు. కానీ ఇంకావందల మంది తమ పరిశోధనను పూర్తి చేయలేకపోయారు. దానితో వారి అడ్మిషన్లు రద్దు అయ్యాయి. ఇటువంటి అనాలోచిత నిర్ణయాల వలన నాణ్యమైన పరిశోధనలు జరుగకపోగా అసలు పరిశోధనల ఉద్దేశ్యం నీరుగారే ప్రమాదం ఉంది.ఇటువంటి పనుల వలన యూనివర్సిటీకి గాని, సమాజానికి కానీ ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఒయులో రీసెర్చ్ సెంటర్లను చూస్తే ఒకింత బాధ



కలుగుతుంది. ప్రాంతీయ పట్టణ పర్యావరణ అధ్యయన కేంద్రం అనేది ఒయులోని ఒక రీసెర్చ్ సెంటర్. తొమ్మిది రాష్ట్రాలకు చెందిన దీని ప్రాంతీయ కార్యాలయం ఒయులో ఉంది. ఇక్కడ పట్టణ పర్యావరణ సంబంధిత సమస్యల పరిష్కారాలకై మునిసిపల్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడమే కాకుండా పరిశోధనలు కూడా చేపడతారు.ఈ సెంటర్‌కు నిధులు గ్రాంట్ల రూపంలో కేంద్రంలోని మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ నుండి వస్తాయి. ఈ సెంటర్లో గత ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న 12 మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని అకారణంగా తొలగించారు. ఎందుకు ఈ ఉద్యోగులను తొలగించారో ఇప్పటివరకు ఎటువంటి సమాధానం లేదు. అయినా ఈ ఉద్యోగుల వలన అటు రాష్ట్ర ప్రభుత్వంపై కానీ వర్సిటీపై కానీ ఒక రూపాయి కూడా ఆర్థిక భారం పడదు. ఇది ఇలాఉంటే ఈ మధ్యనే ఒయులో మూడు కొత్తగా రీసెర్చ్ సెంటర్లు నెలకొల్పారు. కానీ ఈసంస్థలకు నిధులు లేవు. కేవలం అలంకారప్రాయంగా మాత్రమే వాటికి బోర్డులు తగిలించారు. అక్కడ సిబ్బంది కూడా లేరు.ఇది ఒయులో రీసెర్చ్ సెంటర్ల వాస్తవ పరిస్థితి.ప్రభుత్వం నుండి యూనివర్సిటీకి రావాల్సిన బ్లాక్ గ్రాంట్ నిధులు వర్సిటీకి తేవడంలో విసిలది ప్రధాన పాత్ర ఉంటుంది. ఈ నిధులు తీసుకురావడంలో విసిలు అలసత్వం ప్రదర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా వర్సిటీలు నేడు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వంనుండి ప్రతినెల ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లకు మాత్రమే నిధులు విడుదల చేస్తుంది. కానీ వర్సిటీ అభివృద్ధికి అంతర్గత నిధులతోనే కాలం వెళ్లదీస్తున్నాయి.ప్రభుత్వం వర్సిటీలకు ఇవ్వాల్సిన బ్లాక్ గ్రాంట్‌నిధులు ఇచ్చి యూనివర్సిటీలని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది.వాటిని ప్రభుత్వంతో మాట్లాడి తెచ్చుకునే పని విసిలపై ఉంది.అప్పుడుమాత్రమే యూనివర్సిటీలు ఆర్థికంగా మనుగడ సాధించగలుగుతాయి.వర్సిటీల టీచింగ్ పోస్టుల భర్తీని ఉమ్మడి నియామక రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనలను మొదట ఆమోదించింది ఒయు వైస్ ఛాన్సలర్. ఈ నిర్ణయం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసేవిధంగా ఉంది.యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలకు వ్యతిరేకం. చివరకు వర్సిటీల ఉమ్మడి నియామక రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బిల్లును విరమించుకొని వర్సిటీలలో పాతపద్ధతిలోనే అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేయాలి.దానికి ప్రభుత్వంపై వైస్ ఛాన్సలర్లు ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. వర్సిటీల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్న ప్రభుత్వనిర్ణయాలు ఏమైనావాటికి ఆమోదం తెలిపేటప్పుడు వైస్‌ఛాన్సలర్లు ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన అవసరం ఎంతో ఉంది. వర్సిటీలలో నియామకాలు ఆలస్యం కావడానికి ప్రభుత్వ నిర్లక్ష్యం తోపాటు విసిల వైఖరి కూడా ప్రధాన కారణం. యూనివర్సిటీ విసి అంటే విద్యార్థులు, అధ్యాపకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి.వర్సిటీని అభివృద్ధిపథంలో ముందుండి నడిపించాలి. కానీ విసి చాంబర్ ముందు నిత్యం ఇరవైమంది సెక్యూరిటీగార్డ్సు,పదిమంది పోలీసులను కాపలా పెట్టుకొని పాలన సాగిస్తుండడం దురదృష్టకరం. తన పాలన మంచిగా ఉన్నప్పుడు ఎటువంటి తప్పుడునిర్ణయాలు తీసుకోనప్పుడు అంతమంది పోలీసుల పహారాలో పాలన చేసే అవసరం ఏమొచ్చింది. ఇంతకముందు విసిలు ఎవరూ ఇలాచేయలేదు.విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత విసిభుజస్కంధాలపై ఉంది. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన వారే కొత్త సమస్యలు సృష్టిస్తూ ఉంటే వర్సిటీ ఎలా అభివృద్ధి చెందుతుంది. ●

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

మానవజీవితం నీటితో ముడిపడి ఉన్నది. ప్రపంచ మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు. భూమిలో 70 శాతం మహా సముద్రాలున్నాయి. మహాసముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97శాతం మహా సముద్రాలలో ఉంది.మనం ఊపిరి పీల్చుకోవాల్సిన ఆక్సిజన్‌లో 70 శాతం మహాసముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరంలో 70-80శాతం నీరే ఉంటుంది. సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారం ప్రపంచ జనాభాలో 25 శాతం సముద్ర తీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు. ఏ ప్రాణీ బతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానం చేపలదే. తరువాత తాబేళ్లు, తిమింగళాలు, సీల్సు,మున్నగునవి. సముద్ర తీరాన్ని ఆధారంగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకం. ఇవికాక కోరల్స్, ముత్యాలనిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్థం లేదు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతి యేటా జూన్ 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది.సముద్ర రక్షణగురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.1992లో బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆ సందర్భంగా సముద్రాల మీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటి వరకు తుఫాన్‌లను మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005లో వచ్చిన సునామీ అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరం ఉందని తీర్మానించుకున్నారు. 2008లో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ

ఎస్.ఆర్.కిష్టయ్య

ప్రారంభమైనది. నాటి నుండి ప్రతియేటా జూన్8న సముద్ర దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం మహాసముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది.



ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ వారు జలభాగాన్ని మొత్తం ఐదు మహాసముద్రాలుగా విభజించారు. ఐదు మహా సముద్రాలతో కలిపి మొత్తం 100 నుండి 110 సముద్రాలను గుర్తించవచ్చును. వీటిలో అట్లాంటిక్‌లో అత్యధికంగా 40, పసిఫిక్‌లో 33,ఆర్కిటిక్‌లో 17,అంటార్కిటిక్‌లో 11, హిందూమహా సముద్రంలో 9 ఉన్నాయి. భూగోళం మీద మూడింట రెండు వంతుల మేర సముద్రం ఆవరించి ఉంది. విస్తారమైన ఉప్పు నీటి భాగాన్నే సముద్రం అంటారు. మానవులు వినియోగించే అధిక శాతం ప్రోటీన్లు సముద్ర జీవులైన చేపలు, రొయ్యలు, మొదలగు మత్స్యసంపద ద్వారా వస్తున్నదే. వాతావరణంలో మార్పులను మానవ నివాసానికి అనుకూలంగా మారుస్తున్నది సముద్రాలే. మానవులకు నీటివనరులను అందించే వర్షాలు కురిసేది సముద్ర జలాలు నీరు ఆవిరవడం వల్లనే. గాలి విస్తున్నది. ఉష్ణోగ్రతను నియంత్రిస్తున్నది సముద్రాలే. మనిషి సహజ వాయువు, ముడి చమురు నిక్షేపాలను సముద్ర గర్భం నుండే పొందుతున్నారు. సముద్ర జీవులను ఆహార, ఔషధ తయారీలో వినియోగించడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం ప్రజలకు, సమాజానికి అంతర్జాతీయ షిప్పింగ్ ఉపయోగపడుతుంది. నీటి ఉపరితలంపై పదివేల నౌకలు ప్రయాణిస్తాయి. సైనిక జలాంతర్గాములు నీటికింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి,సముద్రపు అడుగుభాగం నుండి చమురు బయటకు పంపుతారు. నీటి ఉపరితలంపై ఏదైనా పరికరాల పనిఎగ్జాస్ట్ వాయువుల ఉద్గారంతోపాటు, తరచూ వివిధ సాంకేతిక ద్రవాల లీకేజీతో కూడిఉంటుంది.సముద్రాలకు జరిగే ప్రధాన నష్టంకాలుష్యం. ఏదైనా సముద్రానికి కాలుష్యానికి, ప్రత్యేకమైన స్థిరమైనమూలం ప్రవహించే నదులు. అనేక నగరాల నుండి వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవ వ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. ప్రస్తుతానికి మానవ అవసరాలకు, అనియంత్రిత చమురు తీయడం సమస్యగా మారింది. ఇది సముద్ర జీవులకు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. సముద్రజలం వల్ల లబ్ధిపొందుతున్న మానవుడు తాను కలిగిస్తున్న నష్టం గురించి గాని, సముద్ర జలాలలో వస్తున్న మార్పును అంతగా పట్టించుకోవడం లేదు. తన చర్యల వల్ల కాలుష్యం అధికమై భూతాపం పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్ర మట్టం పెరుగుతుందని గమనించి మానవుడు మేల్కొనక తప్పదు. నేటి వరకు పర్యావరణమంటే అడవులు, నదుల వరకే అనుకుని వాటికి సంబంధించిన అవగాహన మాత్రమే కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థలు సముద్ర జలాల గురించి ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ●

# చెరువుల అనుసంధానమే లక్ష్యం!



డా.సంగని మల్లేశ్వర్

తెలంగాణలో వ్యవసాయం పూర్తిగా చెరువులపైనే ఆధారపడి ఉండేది. నిజాం పాలన వరకు తెలంగాణ ప్రాంతంలో ట్యాంకులలో 244 టిఎంసిల సామర్థ్యం ఉండేవి. 1956లో 70వేల ట్యాంకుల కింద సాగునీరు (ఆయకట్టు) దాదాపు 25 లక్షల ఎకరాలు ఉండేది. 2014 నాటికి 46,531 ట్యాంకులు మిగిలిఉన్నాయి. వాటిలో దాదాపు సగం ఎండిపోయా యి. రైతులు సాగునీటి బావులపై ఆధారపడటం ప్రారంభించారు. నీటి మట్టం తగ్గడంతో బావులు ఎండిపోవడంతో రైతులు బోర్‌వెల్‌లు తవ్వడం ప్రారంభించారు. అవి కూడా భూమి, భూగర్భజలాలు లేకపోవడంతో ఎండిపోయాయి. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమం వల్ల రాష్ట్రంలోని చెరువులు, కాలువలు నీటితో కళకళలాడాలన్న ఉద్దేశంతో కెసిఆర్ ప్రభుత్వం మిషన్ కాకతీయ (మన ఊరు, మన చెరువు)ను ప్రారంభించింది. వేల ఏళ్లపాటు తెలంగాణను సస్యశ్యామలం చేసి, కొన్ని దశాబ్దాలుగా పూడుకుపోయిన దాదాపు 46 వేలకుపైగా చెరువులను మళ్లీ పునరుద్ధరించడమే మిషన్ కాకతీయ ప్రధాన లక్ష్యంగా చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 46,531 చెరువులు, సరస్సులలో 265 టిఎంసి నీటిని నిల్వ చేయడం కోసం ఇది రూపొందింది. చెరువులను నింపడంలో సిఎం మానసపుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టు కీలక భూమిక పోషిస్తున్నది. మూడేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రూపురేఖలను మారుస్తున్నది. 2014 జూన్‌లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన తొలి కార్యక్రమం ఇది. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి పూడిక తొలగించడానికి ట్యాంకులు, సరసులను తవ్వారు. ఆయకట్టు ప్రాంతంలో గృహ వ్యవసాయాదాయం కూడా 78.50 పెరిగింది. నీటి వనరుల సంరక్షణ, చెరువుల పరిరక్షణ అంశంలో ఇప్పుడు యావత్తు దేశానికే ఈ పథకం దిక్సూచిగా నిలుస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కాకతీయ, రెడ్డిరాజులకు దండం పెట్టి మేం కచ్చితంగా మా చెరువులు కళకళలాడేటట్టు చేసుకుంటామని ఉద్యమ సందర్భంలో చెప్పినట్టుగానే మరో చరిత్రాత్మక సంకల్పాన్ని తెలంగాణ భుజానికెత్తుకున్నది. అగజూడు వాళ్ల కాకతీయ మిషన్ ఎట్ల చేసుకున్నారో, అగజూడు రోడ్లెట్ల చేస్కుంటున్నారో అని చెప్పి అద్భుతంగా దేశం ముందు మనం



నిలిచి, గెలిచి చూపెట్టాలే సమైక్య పాలకుల దశాబ్దాల వివక్షను సమాధి చేస్తూ కొత్తరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ తన ఆయువుపట్టయిన చెరువులను పునరుద్ధరించుకునేందుకు ఇప్పుడు మరో ఉద్యమానికి సిద్ధమైంది. వేల ఏళ్లపాటు తెలంగాణను సస్యశ్యామలం చేసి, దశాబ్దాలుగా నిర్లక్ష్యం పూడుకుపోయిన దాదాపు 46వేలకుపైగా చెరువులను మళ్లీ జలకళలాడించేందుకు కంకణం కట్టుకున్నది. మునుపైతే ఎండకాలమొస్తే చాలు ఎడ్లబండ్లతోనైనా సరే చెర్లమట్టంతా పొలాల్లకు కొట్టేది. భూమిలో మంచి సారం పెరిగేది. చెర్లన్నీ పూడిక తీయించుకున్నాం.దాని ఫలితంగా చెర్లన్నీ తాంబాళంలాగా మారిపోయినాయి. పూడికతో నిండిపోయిన పాత చెరువు ఇప్పుడు కొత్త కాంతులీనేందుకు తయారైంది. రాష్ట్రంలో పాత చెరువుల రూపురేఖలు మార్చేందుకు ఉద్దేశించిన ప్రతిష్ఠాత్మక మిషన్ కాకతీయ కార్యక్రమానికి అంకురార్పణ చేసిన ముఖ్యమంత్రి దీనిని పవిత్ర యజ్ఞంలా భావించాలని సిఎం కెసిఆర్ గడ్డపార చేతబట్టి చెరువులోని పూడిక మట్టి తట్టఎత్తి ఉత్సాహాన్ని నింపినారు. ఎరువులకు తోడుగా చెరువులు నుంచి తవ్విన పూడికలో మట్టి పోషకాలు అధికంగా ఉన్న మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకున్నారు. తాంబాళాలుగా ఉన్న చెరువులు గంగాళాలుగా మారి చెట్ల జాగల నీళ్ల తళకులు కనబడి అన్నదాతలకు సంతోషమైంది. నాడు తెలంగాణలో ఎక్కడచూసినా చుక్కనీరులేక పడావు పడ్డ భూములు, చేతినిండా పనిలేక వలసపోయిన ఊళ్లు. నేడు స్వరాష్ట్రంలో కాకతీయుల స్ఫూర్తితో సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టిన మిషన్ కాకతీయ పథకంతో ఊరొక ఊట చెలిమెఅయింది. ప్రతి పల్లె కనుచూపు మేర పరుచుకొన్న పచ్చదనంతో కొత్త అందాలను సంతరించుకొన్నది. వలసెళ్లిన ఎత్తిపోతల దృశ్యాలు ఎగసిపడుతూ మిషన్ కాకతీయ ప్రాజెక్టుల నుంచి చెరువుల తూముల నుంచి ఎర్రసెలకలమీదికొచ్చి నిక్షిప్తమైంది. ఇప్పటివరకు నాలుగు దశల్లో రూ. 9,155 కోట్లతో 27,627 చెరువులను పున రుద్ధరించారు. ప్రస్తుతం 5వ దశలో భాగంగా మిగిలిన చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. మిషన్‌కాకతీయ పథకం ఇప్పుడు తొమ్మిదిఏళ్ల కాలంలోనే అద్భుత ఫలితాలను అందిస్తున్నది. ఆయా చెరువుల్లో నీటి నిల్వసామర్థ్యం గణనీయంగా పెరగడంతో గ్రామాల్లో భూగర్భ జలాల మట్టం పైపైకి వచ్చింది. గొడ్డు గొదకి నీళ్ల కొరత లేకుండా పోయింది. నీటివనరుల వృద్ధితో తెలంగాణ క్రమంగా పూర్వవైభవాన్ని సంతరించుకొన్నది. పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతుండగా రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలుసైతం క్రమంగా తగ్గిపోతున్నాయి. యేపటికేడు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కూడా పెరుగుతున్నది.ఒక్కమాటలో చెప్పాలంటే మిషన్‌కాకతీయ పథకం పల్లెకు జీవం పోయడంతోపాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఊతమిస్తున్నది. ప్రాజెక్టులతో చెరువుల అనుసంధానం మొత్తంగా పూర్తయితే గతంలోని పూర్తిస్థాయి ఆయకట్టుకు రెండు పంటలకు భరోసాకు ఢోకాలేదు. ఈ పథకం ఫలితాలపై యావత్ దేశమే ప్రశంసలు కురిపిస్తున్నది. నీటిరంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు వేనోళ్ల కొనియాడుతున్నారు. ●

విజయవాడ వార్త

# కృష్ణా డెల్టాకు సమృద్ధిగా నీరు

**-కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగు, మంచినీటి విడుదల-జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు**

**గుంటూరు, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా డెల్టాకు కావాల్సిన నీరు సమృద్ధిగా ఉందని పట్టిసీమ నుంచి నీటిని తీసుకురావల్సిన అవసరం రాలేదని రా ష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం తాడేపల్లిలోని కృష్ణా బ్యారేజ్ హెడ్ రెగ్యులేటర్ నుంచి కృష్ణా పశ్చిమ డెల్టా కాలువలకు సాగు, మంచినీటి అవసరాలకు నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడారు.. పూర్వం జూన్ నెలచివరి



బుధవారం తాడేపల్లిలోని కృష్ణా బ్యారేజ్ హెడ్ రెగ్యులేటర్ నుంచి కృష్ణా,పశ్చిమ డెల్టా కాలువలకు నీటిని విడుదల చేసిన మంత్రి అంబటి రాంబాబు

నాటికి లేదా జూలై ప్రారంభంలో సాగు, మంచినీటి అవసరాలకు నీటిని విడుదల చేయటం ఆనవాయితీగా ఉందన్నారు.. అందులో భాగంగా గత ఏడాది జూన్ 10న ఇక్కడ నుంచి నీటిని విడుదల చేయటం జరిగిందన్నారు.. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల ముందుగానే ఇవాళ నీటిని విడుదల చేయటం జరుగుతోందన్నారు. త్వరగా ఖరీఫ్‌సీజన్ ప్రారంభం అవటం వలన మూడుపంటలు పండించుకునే అవకాశం ఉన్నందున, రైతులు ఖరీఫ్ పంటలు పండించుకుని గాలులు, వానలు, తుఫానులు సంభవించటానికి ముందే పంటలు ఇళ్లకు చేర్చుకోవటం జరుగుతుందన్నారు. కృష్ణా బ్యారేజీలో3 టిఎంసిల నీరు నిల్వఉందన్నారు. పులిచింతల ప్రాజెక్టులో 35 టిఎంసిల నీరు పుష్కలంగా ఉందన్నారు. కృష్ణా డెల్టాకు కావాల్సిన నీరు సమృద్ధిగా ఉండటం వల్ల పట్టిసీమ నుంచి నీటిని తీసుకురావాల్సిన అవసరం రాలేదన్నారు. అందువల్ల రైతులు త్వరగా నారుమళ్లు పోసుకుని పంటలు పండించాలని కోరుతున్నానని అన్నారు. గత ఏడాది పంటలు ముందుగా పండించటం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. నాగార్జునసాగర్ నుంచి నీటిని విడుదల చేయకుండానే పులిచింతల ప్రాజెక్టులో ఉన్న నీటినే వాడుకోవచ్చున్నారు. అవసరమైన పక్షంలో సాగర్ నుంచి కూడా నీరు విడుదలకు అవకాశం ఉందని భావిస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ, కృష్ణా పశ్చిమ డెల్టా కాలువలకు సాగు, మంచినీటి అవసరాలకు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేయటం జరిగిందన్నారు.. అవసరాన్ని బట్టి నీటి విడుదల పెంచటానికి అవకాశం ఉందని తెలిపారు.. జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ సి.నారాయణరెడ్డి, గుంటూరు జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ ఉమామహేశ్వరరావు, విజయవాడ పర్యవేక్షక ఇంజనీర్ శేషం తిరుమలరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లికార్జున, ఎంవికె ప్రసాద్, జలవనరులశాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.



బుధవారం గుంటూరుజిల్లా నంబూరులోని మదర్సా నుంచి హజ్ యాత్రకు బయలుదేరి బస్సును జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ సిఎం, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్‌బాషా (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# సిఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

**క్రోసూరు, జూన్ 7 ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని సిఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశిల రఘురామ్ అన్నారు. క్రోసూరులో సిఎం బహిరంగ సభ జరిగే మోడల్ స్కూల్‌ను పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి సందర్శించారు. వీరి వెంట కలెక్టర్ శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. సిఎం వై.ఎస్.జగన్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిర్దిష్ట ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని క్రోసూరు మోడల్ స్కూల్ నుంచి సిఎం జగన్ ప్రారంభిస్తారన్నారు. ఈ పర్యటనలో క్రోసూరు మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేయబోయే స్టాల్స్‌ను పరిశీలిస్తారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చెప్పారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో రెవిన్యూ, ఆర్అండ్‌బి, పంచాయితీరాజ్, విద్యుత్, రవాణా, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖ, సమగ్ర శిక్ష, పోలీస్‌శాఖ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# కాలువల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 7,ప్రభాతవార్త**
కాలువల్లో చెత్తా చెదారం వేయడం ద్వారా నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశాలున్నాయని, ఏలూరు,బందరు కాలువలో ఐదు వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించామని, ప్రజలందరూ కాలువల పరిశుభ్రతకు సహకరించి, ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు తోడ్పాటునివ్వాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కృష్ణానది రిటైనింగ్ వాల్ వెంబ డి సుందరంగా,ఆహ్లాదకరమైన పార్కు ఏర్పాటుకు కనకదుర్గ వారధి నుండి రామలింగేశ్వర డీపి స్టేషన్ వరకు 1.5 కి.మీ పొడవున సుమారు రూ.7 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్క్‌ను పరిశీలించారు. ప్రత్యేక ఆకర్షణటగా నిలిచే ట్రీ కెనాఫీ,వాకింగ్,సైక్లింగ్ ట్రాక్ రోడ్లు,బేస్మెంట్ పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం రాఘవయ్య పార్కు,వంగవీటి మోహనరంగా విగ్రహం దగ్గర నుండి నగరంలో ఉన్న ప్రదాన కాలువల ద్వారా సరఫరా అవుతున్న మంచీనీరు,దిగువ నివాసం ఉంటున్న లక్షలాది మంది ప్రజలు త్రాగునీరు అందించే ప్రధాన బందరు కాలువను పరిశీలించి కాలువలో చెత్తాచెదారం వేయండా ద్వారా నీరు కలుషితంగా మారుతుందన్నారు.చెత్త సేకరణ కోసం ప్రతి రోజు ఇంటి వద్దకి కార్పొరేషన్ సిబ్బంది వస్తున్నారని, ప్రజలు చెత్తను రోడ్లపై,కాలువలపై వేయరాదని పేర్కొన్నారు. గత 15 రోజుల నుండి ప్రత్యేక డ్రైవింగ్‌ను ఏర్పాటు చేసి కాలువలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. బందర్,ఏలూరు కాలువల నుండి దిగువ ప్రాంతాలకు పరిశుభ్రమైన నీటిని అందించాలనే లక్ష్యంతో ఉన్నామని, ప్రజలందరూ కాలువల పరిశుభ్రతకు సహకరించి ప్రజలకు సురక్షితమైన త్రాగు నీరు అందించేందుకు సహకరించాలన్నారు. ఈ పర్యటనలో ఎస్ఇ నర్సింహమూర్తి,డిఇఇ కరీముల్లా,ఏడిహెచ్ శ్రీనివాస్,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు..



కాలువను పరిశీలిస్తున్న దృశ్యం



ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా

# 12న రాష్ట్రస్థాయి విత్తన మహోత్సవం

**-గుంటూరు పరిధిలో లాం వద్ద భారీ ఏర్పాట్లు**

**-వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి**

**గుంటూరు, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జూన్ 12న రాష్ట్రంలో 'మన రైతు కోసం మన నాణ్యమైన విత్తనం కొరకు మన వ్యవసాయ విశ్వవిద్యాలయం' అనే నినాదంతో విత్తన మహోత్సవం (మెగా సీడ్ మేళా)ను గుంటూరు పరిధిలోని లాంలో నిర్వహిస్తున్నట్టు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

వివరాలు మెయిన్‌లో

# అంబేడ్కర్ చైర్‌కు కేంద్రమంత్రి కితాబు

**--దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందని అభినందన**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్ 7, ప్రభాతవార్త :**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్ దినదినాభివృద్ధి చెందుతూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది.ఇందులో భాగంగా మంగళవారం న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేడ్కర్ ఫౌండేషన్‌లో జరిగిన అంబేడ్కర్ చైర్‌ల రివ్యూ సమావేశంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంబేడ్కర్ చైర్‌కు ప్రత్యేక ప్రశంస దక్కిందని




ప్రొఫెసర్,విభాగాధిపతి ఆచార్య వై అశోక్‌కుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్‌లు తెలిపారు. 2022-23విద్యాసంవత్సరానికి సంబంధించి సమరి ్పంచిన వార్షిక నివేదికలో అంబేడ్కర్ చైర్ చేస్తున్న కార్యకలాపాలను వీరు ఇరువురు వివరించారు.ఈ సందర్భంలో దేశంలో ఉన్న 25అంబేడ్కర్ చైర్లలో జరుగుతున్న కార్యకలాపాలను ఆయా చైర్ల ప్రొఫెసర్లు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖమంత్రి నారాయణస్వామి నాగార్జున వర్సిటీ అంబేడ్కర్ చైర్మన్ ఉత్తమ పరిశోధన కేంద్రంగా ప్రకటించడం జరిగింది.అంబేడ్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ వికాస్ త్రివేది కూడా దేశంలో ఉన్న అన్ని అంబేడ్కర్ చైర్ కంటే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంబేడ్కర్ చైర్ మొదటి స్థానంలో నిలిచిందని ప్రకటించారు.ఈ అభినందనలు ప్రశంసలు దక్కటానికి కారణం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్,రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ కరుణ,ఇతర అధికారులు,అధ్యాపకులు,పరిశోధకులు ప్రోత్సాహం,సహకారం మరువలేనిదని ఈ సందర భ్ంలో ప్రొఫెసర్ అశోక్‌కుమార్,డాక్టర్ అబ్రహం లింకన్‌లు సంతోషం వ్యక్తంచేశారు.

# ఫస్ట్ ఫ్లోర్,గ్రౌండ్ ఫోర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 7,ప్రభాతవార్త**
మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మాణంలో ఉన్న భవనం యొక్క గ్రౌండ్ ఫ్లోర్,ఫస్ట్ ఫ్లోర్ పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అధికారులతో కలిసి సదరు భవనాన్ని పరిశీలించారు. మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయ ఆవరణలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించి, దాని నిర్వహణ పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ప్రజారోగ్య శాఖాధికారులు ప్రతి రోజు ఉదయం క్షేత్రస్థాయిలో నగరపాలక సంస్థ ఆవరణలో పారిశుధ్య నిర్వహణ పనితీరును పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్లాంట్ ఆవరణలో జరుగుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 7,ప్రభాతవార్త**
ఎక్సెల్ ప్లాంట్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి ఎక్సెల్ ప్లాంట్‌ను పరిశీలించారు. ప్లాంట్ ఆవరణలో ఉన్న ట్రీ వేస్ట్ ప్రాసెసింగట్ యూనిట్,టౌన్ ప్లానింగ్ సెక్షన్ స్క్రాప్ ప్లేసింగ్ యూనరిట్,ఆఫీసు బిల్డింగ్, మాట్రిన్స్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్,సి అండ్ డి వేస్ట్ రీ సైక్లింగ్ యూనిట్,వెహికల్ పార్కింగ్ వంటి ప్రదేశాలను పరిశీలించి,అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్సెల్ ప్లాంట్‌కు రోజుకు ఎంత చెత్త వస్తోందో కంప్యూటర్ ద్వారా తనిఖీ చేశారు. వాటర్ ఫౌంటెన్ పనితీరును పరిశీలించి, ప్లాంట్ ఆవరణలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# రాష్ట్రంలో దళితులపై హత్యలు, దాడులకు ఖండన నిరసన, ఆందోళన..

**రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేయాలని డిమాండ్**

**ఎ కొండూరు, జూన్ 7, ప్రభాత'వార్త' :**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ర ంలో వైసిపి ప్రభుత్వంలో నానాటికి పెరిగిపోతున్నదాడులు,హత్యలను ఖండిస్తూ బుధవారం టిడిపి శ్రేణులు నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా



టిడిపి ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిపి వాసం మునియ్య మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఉప సర్పంచ్ వనపర్ల డేవిడ్‌రాజు ఎస్సీ సెల్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఎం.ఏలియా బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, అలాగే అంబేద్కర్ రాజ్యాంగం బదులు వైఎస్ రాజా రెడ్డి రాజ్యాంగాన్ని సిఎం అమలు చేస్తుందని ప్రకాశం జిల్లా కొండేపి ఎమ్మెల్యే వీరాంజనేయ స్వామిపై దాడి అంగన్‌వాడీ కార్యకర్త హనుమాయమ్మ హత్యను ఖండిస్తూ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన, ఆందోళన చేపట్టినట్లు వీరు పేర్కొన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని, దళితులకు రక్షణ కల్పింఆలని, దళితులకు మేనమామ అని చెప్పి దళిత ఓట్లతో ముఖ్యమంత్రి అయిన దగ్గర నుండి దళితుల దన మాన ప్రాణాలకు రక్షణ కరువైందని ఈ విషయంలో దళిత ఎమ్మెల్యేలు, హోంమంత్రి సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి దళితుల కోటాలో మంత్రి పదవులు పొంది దాడుల విషయంలో మౌనం వహించడం దళితులకు తీరని ద్రోహం చేయడం కాదా అని వీరు ప్రశ్నించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పోలిశెట్టిపాడు సర్పంచ్ బొల్లిపోగు చిట్టిబాబు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కె.శౌరి, జిల్లా తెలుగు యువత మాజీ కార్యదర్శి కోట బాబూరావు, మల్లాది పుల్లయ్య, దుర్గారావు, సురేష్, కొంగల కృష్ణ, వెంపాటి సురేష్, బాలమర్తి కృష్ణరామస్వామి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భార్యను కడతేర్చిన భర్త

**-ఆపై ఆత్మహత్యాయత్నం**



**సత్తెనపల్లి, జూన్ 7 ప్రభాతవార్త :** పట్టణంలోని రంగాకాలనీకి చెందిన ఒంటిపులి అరుణ (18) హత్యకు గురైంది. ఆమెను భర్త ఒంటిపులి కార్తీక్ గొంతునులిమి హత్య చేసినట్లుగా మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. భార్యభర్తల మధ్య గొడవలే ఈ హత్యకు కారణమని స్థానికులు అంటున్నారు. హత్య అనంతరం భర్త కార్తీక్ ఎలుకల మందు తిని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. గమనించిన స్థానికులు కార్తీక్‌ను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# 9న ఆర్‌విఆర్ జేసి' గ్రాడ్యుయేషన్ డే

**వెంకయ్యనాయుడు రాక**

**గుంటూరు విద్య, జూన్ 7, ప్రభాతవార్త :** ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాల 8వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఈనెల 9న కళాశాల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.వేడుకలకు ముఖ్యఅతిధిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు,విశిష్ట అతిథిగా అచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెషర్ పి.రాజశేఖర్ పాల్గొననున్నట్లు తెలిపారు.2019-23 సంవత్సరంలో 35వ బ్యాచ్‌కు చెందిన 1177మంది విద్యార్థుల్లో డిగ్రీ పూర్తిచేసుకున్న 991మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు సివిల్,మెకానికల్,కెమికల్,కంప్యూటర్ సైన్స్,కంప్యూటర్ సైన్స్ బిజినెస్ సిస్టమ్,ఎలక్ట్రికల్ తదితర విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను అతిధుల చేతుల మీదుగా అందించనున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు 1146మంది విద్యార్థులు ప్రముఖ జాతీయ,అంతర్జాతీయ కంపెనీల్లో మంచి వేతనాలతో ఉద్యోగాలు సాధించారన్నారు.వేడుకల్లో కళాశాల ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర జగదీష్ కుమార్, రాయపాటి గోపాల కృష్ణ,కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్,కళాశాల పాలకమండలి సభ్యులు పాల్గొని విద్యార్థులకు డిగ్రీ పట్టాలను వారి తల్లిదండ్రుల సమక్షంలో అందించనున్నారని డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.

# రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలంటే పవన్ కల్యాణ్‌తోనే సాధ్యం

**-జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్**

**గుంటూరు, జూన్ 7, ప్రభాతవార్త :** ఎన్నికలకు ముందు జగన్‌తోపాటు వైసీపీ నేతలు వల్లెవేసిన మాయమాటలు నమ్మి నిలువెల్లా మోసపోయమని,ఒక్క చాన్స్ ఇస్తే రాష్ట్రంలో ఇంత విధ్వంసం జరుగుతుందని అసలు ఊహించలేదని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ ముందు ప్రజలు ఆవేదన వెలిబుచ్చారు.బుధవారం పివికే నాయుడు కూరగాయల మార్కెట్లో ప్రజలతో,వ్యాపారులతో జనసేన పార్టీ నేతలు ముఖాముఖి నిర్వహించారు.వైసీపీ నేతలు అధికారంలోనికి రాకముందు ఒకలా అధికారంలోనికి వచ్చిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని పునర్మిర్మాణం చేయాలంటే నీతి నిజాయితీ,నిబద్ధత ఉన్న పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమన్నారు. బద్రి,నాగార్జున,ఏనుగుల సుబ్బారావు,జిల్లా ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లిక,ప్రధాన కార్యదర్శి ఉప్పు రత్తయ్య,అధికార ప్రతినిధి ఆళ్ళ హరి,నగర ఉపాధ్యక్షుడు చింతారాజు,కటకంశెట్టి విజయలక్ష్మి,యడ్ల నాగమల్లేశ్వరరావు,ఆనంద్‌సాగర్,బండారు రవీంద్ర,కవిత, మెహబూబ్ భాషా ,కొత్తకోట ప్రసాద్,పాములూరి కోటేశ్వరరావు,ఆషా ,నెల్లూరి రాజేష్,సుంకే శ్రీను,నాని,శేషు,తిరుపతిరావు,అలా గోవింగ్,డివిజన్ అధ్ యక్షులు,జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**కర్లపాలెం,జూన్7,ప్రభాతవార్త :** మండల పరిదిలోని కర్లపాలెం రేపల్లె రహదారిలో జనసేన పార్టీ కార్యాలయాన్ని అ పార్టీ జిల్లా అద్యక్షులు వెంకటేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి మండల కేంద్రంలో కూడా పార్టీ కార్యాలయాలు



ప్రారంబిస్తున్నట్లు ఆయన తెలి పారు.ప్రతి గ్రామంలో జనసేన పార్టీ గురించి అ పార్టీ విధానాల గురించి ప్రజలకు వివరించి రాబోయే రోజుల్లో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు అందరూ సన్నంద్దంగా ఉండాలన్నారు.ఆయన వెంట పార్టీ మండల అద్యక్షులు గొట్టిపాటి శ్రీ కృష్ణ,సురేంద్ర,మాధవి,పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## 'క్రీడలతో మానసిక వికాసం'

**కర్లపాలెం,.జూన్7,ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపోందించడమే కాకుండా ప్రతి మనిషి మద్య ప్రేమానురాగాలు పెంచుతాయని ప్రముఖ సమాజ సేవకులు మోపర్తిజాన్ అన్నారు. మండల పరిదిలోని ఏట్రవారిపాలెంలో యువనేత మునగాల అయ్యప్పరెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరబ్రహే ౦ంద్ర రాష్ట్ర స్థాయి క్రికెట్



టోర్నమెంట్ ను బుధవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా మోపర్తి జాన్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్పూర్తిని ప్రదర్శించ,క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కపర్చి స్నేహపూర్వకంగా అడుకోవాలన్నారు. గెలిచిన వారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్పూర్తితో మెలగాలన్నారు. క్రీడల వలన శారీరకంగా మానసికంగా యువత దృడంగా తయారవుతారన్నారు. క్రిడతనుప్రోత్స హించడంలో తాను ముందుంటానన్నారు. తొలి రోజు కొండుబోట్లవారిపాలెం,ధండర్ బాయ్స్ జట్ల మద్య హోరాహోరి మ్యాచ్ కొనసాగింది.ఈ కార్యక్రమంలో మిషన్స్ డైరెక్టర్ స్టివ్ కొలిన్స్ ప్రతినిధి బుజ్జిబాబు,టోర్నమెంట్ నిర్వాహకులు ఎం.అయ్యప్పరెడ్డి,ఏట్రగోపిరెడ్డి,పిట్లు బ్రహ్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## 'భూవివాదాల పరిష్కారానికి శాశ్వత చర్యలు '

**కర్లపాలెం,జూన్7,ప్రభాతవార్త :** గ్రామాల్లో ని భూవివాధాల ను పరిష్కరించడానికి శాశ్వత పరిష్కారం కనుగొనన్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. మండల పరిదిలోని కర్లపాలెంలో బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. తొలుత పాత



నందాయపాలెం గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.అనంతరం కర్లపాలెం రెవిన్యూ కార్యాలయంలో విఆర్వోలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భూ వివాధాలను పరిష్కరించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జరగుతున్న నాడు నేడు పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ కేశవనారాయణ,ఎంపిడివో రాంబాబు,పంచాయితి కార్యదర్శులు ,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌కు బకింగ్‌హామ్,గుంటూరు కెనాల్స్‌కు నీరు విడుదల

**మంగళగిరి, జూన్ 7, ప్రభాతవార్త :** ఖరీఫ్‌కు బకింగ్‌హామ్,గుంటూరు కెనాల్స్ డెల్టాకు నీరు విడుదల చేసిన జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ బకింగ్‌హామ్ కెనాల్,గుంటూరు డెల్టా ఆయకట్టులో నారుమళ్ళు పోయడానికి రైతులు సిద్ధం అవుతున్న నేపధ్యంలో 200క్యూసెక్కులు చొప్పున తాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేసినట్లు



తెలిపారు.గుంటూరు కాల్వ,కొండవీటి వాగులో తూటికాడ సమస్యని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హనుమంతరావు తెలిపారు.కార్యక్రమంలో జలవనరుల శాఖ అధికారులు పలువురు పాల్గొన్నారు.

## రామాలయానికి రూ.50వేలు ఆర్థిక సహాయం

**రేపల్లెరూరల్, జూన్ 7, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని నగరం మండలం ఈదుపల్లి గ్రామంలో వేంచేసియున్న కోదండ రామస్వామి దేవాలయానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు రూ.50వేలను ఆర్థిక సహాయం అందచేశారు. బుధవారం నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో



ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవం పట్ల ప్రతి ఒక ౖరూ భక్తిభావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటి చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ కాంపొనెంట్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు

**రేపల్లెరూరల్, జూన్ 7, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఉన్న రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ నందు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న కాంపొనెంట్ స్టోరేజ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం లైసెన్సులు ఇవ్వటం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, డాక్టర్ వసంతం వీరయ్యరాఘ వయ్యలు అన్నారు. బుధవారం



వారు మాట్లాడుతూ మచిలీపట్నం రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ మదర్‌బ్లడ్ బ్యాంక్‌గా రేపల్లెలో ఈ సెంటర్ ఏర్పాటు కానున్నదన్నారు. అందుకు తగిన యంత్ర సామాగ్రి పరికరాలు, అవసరమైన లైసెన్సులు వచా ్చయని, బ్లడ్ కాంపొండ్స్ ముఖ్యమైన ప్యాకెట్ సెల్స్ అన్నారు. వాటి ద్వారా ఆర్‌బిసి లభ్యం కానున్నదన్నారు.రేపల్లె ప్రాంత వైద్యులు పేషెంట్లకు బ్లడ్ కాకుండా కాంపొనెంట్ ఆర్‌బిసి మాత్రమే ఎక్కించుకునేందుకు వీలు పడుతుందన్నారు. అత్యున్నత ప్రమాణాలతో రెడ్ క్రాస్ బ్లడ్‌బ్యాంక్ నడుస్తుందని కాకినాడ సిపోర్టు లిమిటెడ్‌వారి ఆర్థిక సహాయంతో తూర్పుగోదావరి జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డి.వై.రామారావు ప్రోత్సాహంతో బ్లడ్‌బ్యాంక్ రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ 10 కెవి కెపాసిటితో ఏర్పాటైందని అతి త్వరలో వీటిని ప్రారంభించండం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

## భక్తిశ్రద్ధలతో గంధ మహోత్సవం

**పొన్నూరు,జూన్ 7,ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ ఖాజా జందానవాజ్ గేసు దరాజ్ షాహబాజ్ బూలంద్ పర్వజ్ మహాత్ముల వారి జెండా, గంథమహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. కడప 11వ పీఠాధిపతి వారి ఆశీస్సులతో నిర్వహించిన ఈ కార్యక్రమం డప్పేట



ఇదరా ఏ అమినియా కమిటి ఆధ్వర్యంలో జరిగింది. తొలుత భక్తిశ్రద్ధలతో జెండా మహోత్సవాన్ని నిర్వహించారు. మహోత్సవంలో భాగంగా పకీర్ల మేళ వాయిద్యాలతో గంధం బయలుదేరి ఇటికంపాడు రోడ్డులోని బంధనవాజ్ జెండా చెట్టు వరకు ఈ ఉత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇదరా ఏ అమినియా కమిటి సభ్యులు షేక్ బాబూఖాన్, మొల్లా కరీమ్,షేక్ మునీర్, షేక్ గౌస్, పీర్, షేక్ అహ్మద్ అలీ, షేక్ బుడే మస్త్రీ, షేక్ జాని పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## మత్స్యశాఖ సబ్సిడీలపై అవగాహన చేసుకోండి

**- జిల్లా మత్స్యశాఖాధికారి పి.గాలిదేవుడు**

**పొన్నూరు,జూన్ 7,ప్రభాతవార్త:** నిడుబ్రోలు మత్స్య క్షేత్రంలో ఎన్ఎఫ్‌డిబి(నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు) సౌజన్యంతో పొన్నూరు మండలంలోని ఎస్సీ మత్స్యకారులకు మంచినీటి వనరులతో చేపల పెంపకంపై మూడురోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముగింపు సందర్భంగా జిల్లా మత్స్యశాఖాధికారి పి.గాలిదేవుడు



మాట్లాడుతూ చేపపిల్లల ఉత్పత్తి, పెంపకము, చెరువులలో చేపల పెంపకంలో పాటించాల్సిన మేలైన యాజమాన్యపద్ధతులను అవగాహన చేసుకొని ముందుకు సాగాలన్నారు. పిఎంఎంఎస్‌వై( ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన)పథకం ద్వారా సబ్సిడీపై ఇస్తున్న యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డొమెస్టిక్ మార్కెటింగ్ ద్వారా ఫిష్ ఆంధ్రా షాపుల ఏర్పాటు కూడా జరుగుతుందన్నారు. వాటిపై కూడా అవగాహన అవసరం అన్నారు. రంగు చేపల పెంపకం వల్ల ఉపయోగాలు మరియు చేపల పెంపకంలో నూతన టెక్నాలజీపై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా మత్స్య శాఖాధికారి బి.కృష్ణకిషోర్, చీరాల మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఎం.జయనుల్లాఖాన్, నిడుబ్రోలు మత్స్యశాఖ సహాయ పరిశీలకులు ప్రశాంత్, గ్రామసహాయకులు మాధవి, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బహిరంగ వేలము

**పొన్నూరు,జూన్ 7,ప్రభాతవార్త:** అమర్తలూరు మండలం, గోవాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల కోటేశ్వరస్వామివారి దేవాలయానికి చెందిన మాగాణి భూమిని కౌలుకు ఇచ్చేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఈమని అశోక్‌రెడ్డి చెప్పారు. ఈ నెల 8వ తేదీ దేవాలయ ఆవరణలో ఉదయం 11గంటలకు జరిగే వేలం పాటలో పాల్గొని మాగాణి కౌలు హక్కును పొందవచ్చన్నారు. పూర్తి వివరాలకు గోవాడ దేవాలయం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. 2023-2024 నుండి 2025-26 సంవత్సరముల వరకు హక్కులు చెందచేయనున్నట్లు చెప్పారు.

## దళితుల ద్రోహి వైకాపా పార్టీ

**- టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి**

**పొన్నూరు,జూన్ 7,ప్రభాతవార్త:** ఎన్నికల ముందు దళితుల పక్షపాతి అని చెప్పి, వారి ఓట్లతోనే అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం దళితులపై దాడులు, దౌర్జన్యాలు చేయిస్తుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రతి రోజు



రాష్ట్రంలో ఏదో ఒకచోట దళితులపై దాడులు చేయిస్తుందన్నారు. నాటి డాక్టర్ సుధాకర్, చీరాలలో కిరణ్, గుంటూరులో రమ్య దగ్గర నుండి నేటి వరకు జగన్మోహనరెడ్డి అరాచకాల వల్ల సుమారు 60మంది చనిపోయారంటే వైసిపి ప్రభుత్వానికి దళితులపై ఎంత కక్షసాధింపు ఉందో అర్ధమవుతుందన్నారు. సామాన్యుల నుండి శాసనసభ్యులకు సైతం ఈ ప్రభుత్వంలో రక్షణ కొరవడిందన్నారు. ప్రశ్నించిన దళిత శాసనసభ్యుడు అయిన బాల వీరాస్వామిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైకాపా అరాచకాలకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. సమావేశంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎద్దు సోంబాబు, మోపర్తి స్టాలిన్, ఉప్పరపాలెం మాజీ సర్పంచి బద్దెల మురళీకృష్ణ, తమనం రవి, మధు, చిలకా రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎదుగుదలకు కార్యకర్తలు కృషి చేయాలి

**పొన్నూరు,జూన్ 7,ప్రభాతవార్త:** భారతీయజనతాపార్టీ ఎదుగుదలకు కర్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వట్టికూటి సుధాకర్ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల



సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించాలని, పాత కర్యకర్తలందరినీ మండల, గ్రామ స్థాయిలో కలిసి సమీకరించుకొని బలోపేతం చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి ఎదుగుదలకు కార్యకర్తలు ఇచ్చే సూచనలను, సలహాలను తీసుకోవాలన్నారు. కలిసికట్టుగా పనిచేసి జిల్లాస్థాయిలో పార్టీని బలోపేతం చేద్దామన్నారు. సమావేశంలో మొగిలిపువ్వు సాంబశివరావు, గోవాడ వెంకటకృష్ణారావు, వడ్రాణం ఉదయ్‌కుమార్, తన్నీరు శివరామకృష్ణ, కోటి వెంకటేశ్వర్లు, భట్టిప్రోలు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులతో లక్ష్మణ్‌రావును అరెస్టు చేయటం దుర్మార్గం

**రేపల్లెరూరల్, జూన్ 7, ప్రభాతవార్త :** మండలంలోని చెన్నుపల్లివారిపాలెం గ్రామానికి చెందిన జనసేపార్టీ రూరల్ అధ్యక్షులు గాదె లక్ష్మణ్‌రావుపై చౌడాయి పాలెం పోలీస్‌స్టేషన్‌లో అక్రమ కేసులు బనాయించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేనపార్టీ జిల్లా అధ్యక్షులు గాదె



వెంకటేశ్వరరరావు అన్నారు. బుధవారం స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు అధికారం పార్టీకి కొమ్ముకాయటం దుర్మార్గమన్నారు. జనసేనపార్టీ ఫ్లెక్సీలు పెట్టకూడదని అధికారపార్టీ నాయకులు అప్రజాస్వామికంగా మాట్లాడటం సరికాదని వారికి కొమ్ముకాయటం పోలీసులకు తగదన్నారు. త్వరలో నియోజకవర్గం మొత్తం జనసేనపార్టీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని ఎవరు వాటిమీద చేయి వేస్తారో వారి సంగతి చూస్తామని హెచ్చరించారు. ప్రజలు తిరస్కరించిన నాయకుడిని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎంపి పదవి ఇచ్చి రాజ్యసభకు పంపితే ఆయన అండ చూసుకొని అనుచరగనం అరాచకాలు చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రేపల్లె నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. స్థానిక శాసనసభ్యులు నియోజకవర్గంలో అనేక సమస్యలున్న పట్టించుకోకపోవటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ పట్టణ అధ్యక్షులు ఆర్.మహేష్, చెన్నుపల్లివారిపాలెం సర్పంచ్ జయరామయ్య, గాదె లక్ష్మణ్‌రావులు పాల్గొన్నారు.

## ఫార్మశీ కళాశాలకు ఐఎస్ఓ ప్రమాణిక పత్రం మంజూరు

**తెనాలి,జూన్ 7, ప్రభాత వార్త :** స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఎఎస్ఎన్ పార్మశీ కళాశాలలో ఐఎస్ఐ ప్రమాణిక పత్రం లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట రమణ పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫార్మశీ కళాశాలలో బోధనా లైబ్రరీ, వసతులు, తరగతుల డిజిటలైజేషన్, లేబరేటరీ,



నిర్ధేశిత ప్రమాణాలతో ఉన్న నేపథ్యంలో ఐఎస్ఓ సంస్థకు చెందిన ప్రతినిధులు కుటుంబరావు, సింగయ్య తమ కళాశాలను పరిశీలించి ఆమేరకు ఐఎస్ఓ ప్రమాణిక పత్రం అందజేసినట్లు తెలిపారు. కాగా కళాశాలకు పార్మశీ విద్యాబోధనలో ఉండవలసిన సదుపాయాలన్ని కూడా సక్రమమైన రీతిలో ఉన్న క్రమంలో లభించే ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటుకున్న గ్రేస్ ఫౌండేషన్

**తెనాలి,జూన్ 7, ప్రభాత వార్త :** అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబానికి గ్రేస్ ఫౌండేషన్ అధినేత షాలెంరాజు మానవత్వాన్ని చాటుకుంటూ ఆ కుటుంబానికి సహాయాన్ని అందించడం పట్ల పలువురు బాధిత కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గడప గడపకు గ్రేస్ ఫౌండేషన్ కార్యక్రమంలో భాగంగా చుండూరు మండలంలోని మండూరు గ్రామానికి చెందిన పెళ్ళి భూషణంకు చెందిన పూరిల్లు ఇటీవల అగ్నికి ఆహుతై ఆ కుటుంబ సభ్యులు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నిరాశ్రయులైన విషయం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ నిర్వాహకులు బాధిత కుటుంబానికి చేయూతనిచ్చారు. బుధవారం ఆ



కుటుంబానికి బీరువా, డ్రసింగ్ టేబుల్, కుర్చీలు, మంచాలు, వంట సామాగ్రి, నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత షాలెంరాజు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఆపన్నులను ఆదుకునేందుకు గ్రేస్ పౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అదే విధంగా గతంలో కూడా పలు సందర్భాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం, వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు, మెగా వైద్య శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలకు తగు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిరుపేద కుటుంబాల్లోని విద్యార్ధుల విద్యా అవసరాలు తీర్చేందుకు సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యన్నం సురేష్, యల్లమాటి దాసు, వంపుగాని గురవయ్య, కాప్ర నాని, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో చర్చనీయాంశమైన ఆలపాటి పెళ్ళి కానుక

**తెనాలి,జూన్ 7, ప్రభాత వార్త :** తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ పరిధిలో పార్టీ పురోభివృద్ధిని సాధించే విధంగా ఇటీవల కాలంలో సంవత్సర కాలం పాటు ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు నిర్వహించి రాష్ట్రంలోనే తెనాలికి ఓ గుర్తింపు తెచ్చిన క్రమంలో తాజాగా జూన్ 1నుండి నియోజకవర్గంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ నిరుపేద కుటుంబాల్లో పెళ్ళిళ్ళు చేసుకునే వారికి పెళ్ళి కానుక అందించే అంశం గ్రామాల్లో ఇటు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. అదే విధంగా అనుకున్న



లక్ష్యం మేరకు ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని నిరుపేద కుటుంబాల్లో హిందూ సామాజిక వర్గానికి చెందిన వారి ఇళ్ళలో పెళ్ళికి పెళ్ళి కుమార్తెకు మంగళసూత్రం, ఇతర సామాజిక వర్గాల పెళ్ళిలకు ఉంగరం కానుక అందించే కార్యచరణను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం మండలంలోని గుడివాడ గ్రామంలో జరిగిన పెళ్ళి కార్యక్రమంలో పెళ్ళి కుమార్తె స్వాతికి ఆలపాటి పెళ్ళికానుకగా ఉంగరాన్ని బహుకరించారు. ఈ ఉంగరాన్ని గుడివాడ గ్రామ సర్పంచ్ యడ్లపాటి రాకేష్ చేతుల మీదుగా పెళ్ళి కుమార్తెకు అందజేశారు. కులమతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా పేద కుటుంబాల్లోని ఆడపచు పెళ్ళిలకు మంగళసూత్రం, లేదా ఉంగరం పెళ్ళి కానుకగా అందించే అంశం మండల గ్రామాల్లోను, ఇటు పట్టణంలోను మంచి స్పందనను తీసుకువస్తుందనడంలో సందేహం లేదు. సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలకు తగు ప్రాధాన్యతను ఇస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేపడుతున్న కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు క్రీయాశీలకంగా పని చేస్తూ తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు.

## సంక్షేమ పథకాల సారధి జగనన్నకే మరలా జై కొడదాం

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి,జూన్ 7, ప్రభాత వార్త :** పేదరికం కొలమానంగా అర్హత గల ప్రతి పేద కుటుంబానికి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల్లో అనేక సంక్షేమ పథకాలను క్రీయాశీలకంగా అమలు చేస్తూ ఎన్ని వడిదుడుకులు ఉన్నా అధిగమించుకుని సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతను ఇస్తున్న ముఖ్యమంత్రి సంక్షేమ ఫలాల సారధి జగన్మోహనరెడ్డికే మరలా జై కొడదామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని సంగంజాగర్లమూడి గ్రామంలో రెండవ రోజు అయిన బుధవారం పార్టీ శ్రేణులతో కలసి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, వైఎస్ఆర్‌సిపి నాయకులు,



సచివాలయ సిబ్బంది పాల్గొనగా ప్రతి ఇంటికి వెళ్ళి ఆ ఇంట్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వేటికి అర్హులై లబ్ధిపొందుతున్నారో తెలుసుకుని ప్రజల మద్దతను కూడగట్టే ప్రయత్నాన్ని ఎమ్మెల్యే శివకుమార్ విస్తృతంగా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నులను విపులీకరిస్తూ ప్రజలకు పరిపూర్ణమైన సేవలు అందిస్తున్నట్లు తమ ప్రభుత్వానికి మరోసారి ప్రజల ఆశీర్వచనం అందించాలన్న భావనను వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులతో పాటు పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మహిళా శక్తి సంక్షేమ అజెండా అధికార పార్టీలో వణుకు పుట్టిస్తుంది

**మాజీ మంత్రి ఆలపాటి**

**తెనాలి,జూన్ 7, ప్రభాత వార్త :** తెలుగుదేశం మహానాడు సభలో తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మహిళా శక్తి సంక్షేమ అజెండా అధికార పార్టీ నాయకుల్లో వణుకు పుట్టిస్తుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన ద్వారా పేద, మధ్య తరగతి వర్గాల నడ్డి విరుగుతుందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి



విస్తృతంగా తీసుకువెళ్ళి ప్రజలను చైతన్య వంతులను చేయడంలో భాగంగా చేపట్టిన జనజాగృతి యాత్రలో భాగంగా మండలంలోని కొలకలూరు గ్రామంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇంటింటికి మన తెలుగుదేశం కార్యక్రమాన్ని బుధవారం కొనసాగించారు. ప్రతి ఇంటికి వెళ్ళి గడచిన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి ఏమిటి, సంక్షేమం ఏమిటి, నేడు అధికారంలో ఉన్న నాయకులు సంక్షేమం మాటున ప్రజల నడ్డి ఏ విధంగా విరుస్తున్నారో వివరించారు. పెరిగిన విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డిజీల్ ధరలు నాటి తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఏ విధంగా ఉన్నాయి, ఇప్పుడు ఎలా ఉంటున్నాయి అనే విషయాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి వెంట మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, గ్రామంలోని నాయకులు మల్లెబోయిన నాగరాజు, సుద్దపల్లి శ్యామ్, కోటేశ్వరి, అరుణ, నాగేశ్వరరావు, కిషోర్, దావీదు, శాఖమూరి చిన్నా, రావిసూర్యకిరణ్‌తేజ, గడవర్తి సుబ్బయ్య, కుదరవల్లి శ్రీనివాసరావు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి రావాలి

**భట్టిప్రోలు,జూన్ 7, ప్రభాత వార్త :** నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో గురువారం సాయంత్రం 5గంటలకు ప్రారంభించనున్న పార్టీ కార్యాలయం వద్దకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షులు వాకా శేషుకుమార్ కోరారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబులు ముఖ్య అతిధులుగా హాజరు అవుతారన్నారు. కార్యాలయం ప్రారంభం అనంతరం ఐదు మండలాల పార్టీ నాయకులతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని శేషుబాబు తెలిపారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు పార్టీ శ్రేణులు 4.30గంటలకు వేమూరు వెళ్ళేందుకు పార్టీ కార్యాలయం వద్దకు రావాలని తూనుగుంట్ల సాయిబాబు, కుక్కల వెంకటేశ్వరరావులు కోరారు.

## పల్నాడు జిల్లా జూడో నూతన కార్యవర్గం



**నరసరావుపేట, జూన్ 7 ప్రభాతవార్త** : పల్నాడు జిల్లా జూడో నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. కార్యవర్గం ఎన్నికలను సర్వసభ్య సమావేశంలో నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షులు ఆనం రామకిషోర్‌రెడ్డి పరిశీలకులుగా హాజరయ్యారు. నూతన కార్యవర్గం 2023 నుండి 2027 వరకు కొనసాగుతుందని సీనియర్ కోచ్ సాయిరాం తెలిపారు. జిల్లా ఛైర్మన్‌గా కె.చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా ఎస్‌ఎం కమాల్‌బాషా, ప్రెసిడెంట్‌గా సునీత, వైస్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ జాఫర్, శివకృష్ణ, సెక్రటరీగా జి.సాయిరాం, జాయింట్ సెక్రటరీగా ఎస్.గిరీష్, జి.రవి, దీప్తి, మధుమతి ఎంపికయ్యారు.

## రెవెన్యూ అధికారులతో తహాశీల్దార్ సమీక్ష

**నకరికల్లు, జూన్ 7 ప్రభాతవార్త** : తహాశీల్దార్ ఎస్. సురేష్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షలో భాగంగా మండలంలోని మూడు గ్రామాలలో వ్యవసాయ భూములకు సంబంధించి భూమి రీ సర్వే పూర్తైనట్లు తెలిపారు. చల్లగుండ్ల, చేజర్ల, నకరికల్లు, రూపెనగుంట్ల గ్రామాలకు సంబంధించి ఓఆర్ఐ వస్తున్నందువలన ఆయా గ్రామాల రెవిన్యూ అధికారులు రైతులకు దండోరా రూపంలో తెలియజేయాలన్నారు. రైతులకు సంబంధించిన పొలం విస్తీర్ణం, పేర్లు, నోటీసుల ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. నీటి తీరువా బకాయికి సంబంధించి సచివాలయంలో వసూళ్ళ కార్యక్రమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని తహాశీల్దార్ సురేష్ కోరారు.

## కమిషనర్‌ను కలిసిన లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు



**నరసరావుపేట, జూన్ 7 ప్రభాతవార్త** : లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్ ఎం.రామ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇంజనీర్స్ అండ్ సర్వేయర్ల సంక్షేమ సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి కొమ్మసాని కమలాకరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, ఇంజనీర్స్ సంఘం నాయకులు బి.శ్రీనివాససింగ్, అనీల్, ఎస్.లక్ష్మీకాంత్, వి.వేణుగోపాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిపరంగా తమ సమస్యలను పెద్ద మనస్సుతో పరిష్కరించాలన్నారు. అదే విధంగా తమకు ఎదురయ్యే సమస్యలను స్నేహపూరిత వాతావరణంలో చర్చించుకొని వాటిని అధిగమించేందుకు కార్యాలయం నుండి తగిన సహకారం అందించాలని రాష్ట్ర నాయకులు కొమ్మసాని కమలాకరరెడ్డి కోరారు. అదే విధంగా నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రామ్మోహన్‌ను వారు సత్కరించారు. కమిషనర్ రామ్మోహన్ మాట్లాడుతూ తమవంతు సహాయ సహకారాలను ఇంజనీర్స్‌కు అందిస్తామని తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వ విజయాలను తెలియజేస్తూ 30 రోజుల కార్యక్రమం



**నరసరావుపేట, జూన్ 7 ప్రభాతవార్త** : భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాల మేరకు 30 రోజుల ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ తెలిపారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో సీనియర్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబు సూచనలతో ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన చేశామని రంగిశెట్టి రామకృష్ణ తెలియజేశారు. ప్రధాని నరేంద్రమోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన గురించి ప్రజలకు తెలియజేసేందుకు దేశవ్యాప్తంగా 30 రోజులు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. తమ జీవితాలను పార్టీ అభివృద్ధి కోసం త్యాగం చేశారని తెలిపారు. అటువంటి మహనీయుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల వెంకయ్య, రవిశంకర్, హనుమంతరావు, వెంకయ్యచౌదరి, ఇత్తడి కిరణ్, కాకుమాను కోటేశ్వరరావు, సత్యానందం, అంజనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్టియన్‌పాలెంలో పేద కుటుంబానికి సహాయం

**నరసరావుపేట, జూన్ 7 ప్రభాతవార్త** : పట్టణంలోని క్రిష్టియన్‌పాలెంకు చెందిన దావల కోటయ్య ఆకస్మాత్తుగా మృతిచెందారు. డాక్టర్ గోపిరెడ్డి ఛారిటీస్ ఆధ్వర్యంలో వారి అంతిమయాత్రకు వైకాపా నాయకులు కందుల ఎజ్రా ఆధ్వర్యంలో సహాయం చేశారు. కోటయ్య అంతిమయాత్రకు సంబంధించిన శవపేటికను తయారు చేయించి వారికి అందజేశారు. పార్టీ తరపున సంతాపాన్ని తెలియజేశారు. అదే విధంగా కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోపిరెడ్డి చారిటీస్ ద్వారా జరుగుతున్న వివిధ సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా కందుల ఎజ్రా వివరించారు.

## ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీ

**నరసరావుపేట, జూన్ 7 ప్రభాతవార్త** : పల్నాడు జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తనిఖీలను నిర్వహించారు. పట్టణంలోని ఆయిల్ మిల్లులు, హోటల్స్‌లో తనిఖీలు జరిగాయి. ఆహార పదార్థాల తయారీలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదే విధంగా హోటల్స్‌లో తినే ఆహారంలో వాడే నూనెలు స్వచ్ఛంగా ఉండాలన్నారు. కల్తీ నూనెలు వాడటం వలన ఆహార పదార్థాలు పాడవుతాయన్నారు. అదే విధంగా అనేక రకాలైన జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ఆయిల్ మిల్లుల్లోనూ తనిఖీలు కొనసాగించామని ఆయన తెలిపారు. సన్‌ఫ్లవర్, శనగనూనె ఆయిల్ ప్యాకెట్లను పరిశీలించి వాటి నమూనాలను ల్యాబ్‌కు పంపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వారి వెంట జిల్లా ఆహార పదార్థాల తనిఖీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## 'దేవుని కృపతో అందరికీ మంచి జరగాలి'



**నరసరావుపేట, జూన్ 7 ప్రభాతవార్త** : అందరి దేవుడు ఏసుప్రభు కృపతో అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం మండలంలోని పెదరెడ్డిపాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. నూతనంగా నిర్మించిన చర్చిని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన బిషప్, మత పెద్దలు, గ్రామ పెద్దలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులు ఐకమత్యంలో కుల,మతాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషమన్నారు. శాంతి, ప్రేమ అందరికీ పంచి ఇవ్వడమే ప్రభువు ఇచ్చిన సందేశమని తెలిపారు. నూతన చర్చి నిర్మించుకోవడంతో పాటు దైవ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా క్రమశిక్షణను అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యానికి ఆర్థికసాయం



**చిలకలూరిపేట,జూన్7,ప్రభాతవార్త:** పట్టణంలోని నారా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో బుధవారం 16మందికి విద్య, వైద్యానికి మొత్తం రూ1,65వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. అదేవిదంగా మండలంలోని మిట్టపాలెం గ్రామంలో రామాలయ దేవస్థానానికి రూ1,50వేలు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ సభ్యులు అందచేశారు. ఈ కార్యక్రమాలలో ట్రస్ట్ సభ్యులు కుర్రా అప్పారావు, పావులూరి శ్రీనివాస్, గాలం కోటేశ్వరరావు, పొన్నం రామాంజనేయులు, శ్రీరామ్మూర్తి, సురేష్‌కుమార్, వసంత్, కోటేశ్వరరావు, సునీల్, మిట్టపాలెం గ్రామపెద్దలు పాల్గొన్నారు.


# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

### ఎమ్మెల్యే పీఆర్కే



**మాచర్ల, జూన్ 7 ప్రభాతవార్త**: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ప్రజలు వైసీపీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తి మండలం శ్రీరాంపురంతండాకు చెందిన టీడీపీ నేతలు మాచర్ల పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే పీఆర్కే సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి వైసీపీతోనే సాధ్యమని తెలుసుకొని పార్టీలో చేరుతున్నారని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో బాలసైదానాయక్, భానునాయక్, లక్ష్మానాయక్, హనుమానాయక్ తదితరులు ఉన్నారు.

## ఆందోళన చెందొద్దు.. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం

### అటవీశాఖ జిల్లా అధికారి రామచంద్రారావు



**గురజాల, జూన్ 7 ప్రభాతవార్త**: చిరుతపులి సంచారంపై ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అటవీశాఖ జిల్లా అధికారి రామచంద్రారావు అన్నారు. చిరుతపులి సంచరించిన పట్టణంలోని మాడుగుల రోడ్డులో గల జియో సెల్ టవర్ ప్రదేశాన్ని బుధవారం ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. సెల్ టవర్ చుట్టు పక్కల ప్రాంతం దట్టమైన చెట్లు పెరగడంతో చిరుతపులులు సంచరించే అవకాశం ఉందన్నారు. ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ ప్రాంతంలో ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, మంగళవారం రాత్రి చిరుతపులి సంచారం ఆనవాళ్ళ లభ్యం కాలేదని అన్నారు. ఈ ప్రదేశంలో మరింత నిఘా పెంచుతామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వేళ ఇంటి నుంచి బయటకు రావొద్దని, చిన్న పిల్లలను సాయంత్రం సమయంలో బయట తిరగకుండా చూడాలని సూచించారు.


## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తా



**మాచవరం, జూన్ 7 ప్రభాతవార్త**: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చి వారి సమస్యలను పరిష్కరించి వారికి సేవలందిస్తానని ఎంపీడీవో వరప్రసాద్ అన్నారు. మాచవరం ఎంపీడీవోగా వరప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తాడేపల్లి డీపీవో కార్యాలయంలో ఈవోపీఆర్డీగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఆయన్ను దుశ్శాలువలతో సన్మానించారు. వరప్రసాద్ మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటి చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, జడ్పీటీసీ శివా యాదవ్, మండల కన్వీనర్ సింగరయ్య, సైదా, జానీ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జ్యోతుల మహోత్సవం

### చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే పీఆర్కే



**మాచర్ల, జూన్ 7 ప్రభాతవార్త**: మండలంలోని కంభంపాడులో వేంచేసియున్న శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం జ్యోతుల మహోత్సవంను వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు హాజరయ్యారు. చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన వలన ప్రశాంత వాతావరణం నెలకొంటుందన్నారు. గ్రామస్తులు గొడవలకు దూరంగా ఉంటూ పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దోమ తెరలను వాడాలి



**మాచర్ల, జూన్ 7 ప్రభాతవార్త**: దోమ కాటుకు గురి కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దోమ తెరలను వాడాలని మలేరియా జిల్లా అధికారి రవీంద్ర రత్నాకర్ అన్నారు. వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడు, శిరిగిరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ దోమల వలన మలేరియా, చికున్‌గున్యా, బోధకాలు, మెదడువాపు వంటి వ్యాధులు వస్తాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అనంతరం శిరిగిరిపాడు గిరిజన ఆశ్రమ పాఠశాలలో మలాథియాన్ పిచికారి పనులను పరిశీలించారు. ఆయన వెంట పీహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

## కోదండరామస్వామి ఆలయ ప్రతిష్ఠాపన వేడుకలో పాల్గొన్న 'ప్రత్తిపాటి'



**నాదెండ్ల,జూన్7,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో రూ 2.5కోట్లతో నిర్మించిన కోదండ రామస్వామి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయపూజారులు ప్రత్తిపాటికి వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు గంగా శ్రీనివాసరావు, జవ్వాజి మదన్‌మోహన్, నెల్లూరి సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో తనిఖీ



**సత్తెనపల్లి, జూన్ 7 ప్రభాతవార్త** : సత్తెనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి బుధవారం పట్టణంలో పలు విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులు తప్పనిసరిగా స్టాక్, ధరలు తెలిపే విధంగా షాపు ఎదుట బోర్డును ప్రదర్శించాలన్నారు. సోర్స్ సర్టిఫికెట్ వ్యాలిడిటీ అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన ధరల కన్నా అధికంగా విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రత్యేక రకాలైన పత్తి, మిరప విత్తనాల విషయంలో డీలర్లు కృత్రియ కొరత సృష్టించి విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రైతులు కూడా లైసెన్స్ ఉన్న దుకాణాలలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.

## జామతోటకు నిప్పు పెట్టాడని రైతు ఆరోపణ

**క్రోసూరు, జూన్ 7 ప్రభాతవార్త** : మండలంలోని నాగవరం గ్రామంలో నాలుగు ఎకరాల జామ తోట అగ్నికి ఆహుతైంది. అయితే అదే గ్రామానికి చెందిన సరిమెల్లా శ్రీను అనే వ్యక్తి జామ తోటకు నిప్పంటించాడని బాధిత రైతు ఆరోపిస్తున్నారు. పంట విలువ సుమారు రూ.8 లక్షల నుండి రూ.10 లక్షల వరకు ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా బాధిత రైతు బిటెక్ చదువు పూర్తి చేసుకొని ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్నాడు.

## పిడుగుపాటు బాధితునికి 'కన్నా' పరామర్శ



**రాజుపాలెం, జూన్ 7 ప్రభాతవార్త** : ఇటీవల మండలంలోని బలిజేపల్లి గ్రామంలో పడిన పిడుగుపాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డి.జితేంద్రను టిడిపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జితేంద్ర ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. జితేంద్ర ధైర్యంగా ఉండాలని, పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కన్నా వెంట రాజుపాలెం మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ పూజల వెంకటకోటయ్య, సత్తెనపల్లి మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ ఎంపిపి నర్రా బాబూరావు తదితరులు ఉన్నారు.

## పేదవిద్యార్థినికి ల్యాప్‌టాప్ పంపిణీ



**పెదకూరపాడు, జూన్ 7 ప్రభాతవార్త** : పెదకూరపాడు గ్రామానికి చెందిన నాదెండ్ల సదాశివరావు కుమార్తె మేఘన బిటెక్ మొదటి సంవత్సరం పూర్తి చేసి విద్యాభ్యాసం కొనసాగించడానికి పడుతున్న ఇబ్బందులు, విద్యాభ్యాసానికి లాప్టాప్ ఆవశ్యకతను గుర్తించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సూచన, సహకారంతో గ్రామానికిచెందిన జిల్లా టిడిపి కార్యదర్శి, మండల టిడిపి అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, నరసరావుపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి గుడిపూడి చిన్నరాజులు మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ చేతుల మీదుగా విద్యార్థిని మేఘనకు అందించారు.

## హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లీం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు



**పిడుగురాళ్ళ, జూన్ 7, ప్రభాతవార్త:** ఈనెల 7వ తేదీనుండి రాష్ట్ర వ్యాప్తంగా హజ్ యా త్రలో భాగంగా పవిత్ర పార్ధనలకు బయలుదేరుతున్న ముస్లీం సోదర సోదరీమణులకు మన రాష్ట్ర ప్రభుత్వం తరపునుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి హజ్ యాత్రికునిక 80వేల రూపాయల వరకు ప్రభుత్వం తరపునుండి ఆర్థిక భారాన్ని భరిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటూ హజ్ య్యాను దిగ్విజయంగా పూర్తి చేసుకొని రావాలని శుభాకాంక్షలు పల్నాడు జిల్లా వైఎస్సార్సీపీ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి గఫార్ బుధవారం తెలిపారు.మక్కాలో జరిగే హజ్ ఆరాధనను భక్తి శ్రద్దలతో ఆస్వాదించాలని రాష్ట్రంలో శాంతి సౌభ్రాతృత్వం ప్రజల మధ్య సామరస్యం నెలకొనాలని హజ్ ఆరాధనల్లో ప్రార్ధించాలని హజ్ యాత్రికులకు విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన తెలియజేసారు.రాష్ట్ర ప్రజలందరికి మరియు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అల్లా ఆశిస్సులు ఉండాలని అల్లా ఆశీస్సులతో హజ్ యాత్రను దిగ్విజయంగా 40రోజులు పూర్తి చేసుకిని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గం నుండి హజ్ యాత్రకు వెళ్ళే సోద సోదరీమణులకు కూడా మన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ద్వారా శుభాకాంక్షలు తెలియజస్తున్నామని అన్నారు.

## ఆంధ్రుల భవిష్యత్ కి గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ

### మాజీ శాసనసభ్యులు యరపతినేని

**పిడుగురాళ్ళ,జూన్ 7, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ అని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో చదువుకున్న యేవతకు పేద బడుగు బలహీన వార్గల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రణాళికను రూపుదిద్దుతున్నారని దాంతోనే యువత ముందుకు సాగుతుందని యరపతినేని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన



వెంటనే మహాశక్తి పథకం ద్వారా 18సంవత్సరాల నుండి నా ఆడబిడ్డకు నెలకు 1500రూపాయలు అందిస్తుందని,జిల్లాలో ప్రయాణం చేసే మహిళలకు ఉచిత బస్ సర్వీసును అందించబోతుందని ఆయన పెర్కొన్నారు.అంతేకాకుండా సంవతసరానిక మూడు గ్యాస్ సిలిండర్‌లను కూడా ఉచితంగా అందించబోతుందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచిచనప్పటినుండి సాగిస్తున్న ధమనకాండను అరాచకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ దాన్ని ఎదుర్కోవడానికి యువగళం పేరుతో నారా లోకేష్‌బాబు జనవరి 21 వ తేదిన మొదలు పెట్టిన పాదయాత్ర వైసిపి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కు తగ్గకుండా ప్రజల నీరాజనాలందుకుంటూ ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.తాత పేరు చెప్పుకుంటూ రాజకీయలు చేస్తు తాత విగ్రహానికి కూడా రంగులు వేయలేని వ్యక్తి నియోజకవర్గంలోని ప్రజలకు ఏమి సేవ చేస్తారని ఎద్దేవా చేసారు.ఎన్నికలకు ముందు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఎన్నో అబద్దపు హామీలు ఇచ్చారని ఒకటి నెరవేర్చలేదని పేర్కొన్నారు.జగన్మహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు తవరత్నాలు ఒక్కొక్కటి రాలిపోయాయని,ఇంతవరకు జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని చంద్రబాబు నాయుడు హయంలో వచ్చిన కంపెనీలను కూడా కులాలు మతాలు అంటకడుతూ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయేలా చేశారన్నారు.యువగళం పేరుతో నారా లోకేష్‌బాబు చేస్తున్న పాదయాత్రకు విశేష ప్రజాదరణ చూసి వైసిపి గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 20లక్షల ఉద్యోగాలు ఇచ్చేలా ప్రణాళిక రూపొందిస్తున్నారని అన్నదాతకు ప్రతి ఏడాది 20వేలు ఇచ్చే విధంగా అంతేకాకుండా విత్తనాలు పూర్తి ఉచితంగా ఎరువులు సబ్సిడీ రూపేనా ఇస్తామని అన్నారు.దేశంలో ఏ రాష్ర్టంలో అమలు చేయని విధంగా ఆంధ్రరాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ చట్టాలను బిసీలకు కూడా వర్తించేలా అమలు చేస్తారని పేర్కొన్నారు.రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చినాక అక్రమ మైనింగ్,ఇసుక,లిక్కర్ మాఫియా దౌర్జన ్యం దహనకాండల్ ఎక్కువ అయ్యాయని తెలిపారు.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బిసీ మైనార్టీలపై దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని ఆయన అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రన్న భీమా పథకంతో ఎంతమందిని ఆదుకున్నామని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు రాష్ట్రానికి ఒక చారిత్రకమని అన్నారు.నడవాలంటే తెలుగుదేశం పార్టీ గెలవాలంటే తెలుగుదేశం పార్టీ అన్నారు.యరపతినేని అనేనను రైతు కుటుంబం నుండి వచ్చాను.కాసు మహేష్‌రెడ్డి రాచకుటుంబం నుండి వచాచడని నేను బడుగు బలహీన వర్గాల బాగోగుల గురించి ఆలోచిస్తే కాసు దోచుకున్న సంపాదనను దాచుకునే విధంగా ఆలోచిస్తాడని నియెజకవర్గ ప్రజలకు ఎవరి వల్ల ప్రయోజనం ఉందో ఆలోచించుకోవాలని ఆయన అన్నారు.ఈనెల 10వ తేది జరగబోయే భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యాక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# మాసివ్ సెట్‌లో పాట చిత్రీకరణ

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్ కాంబినేషన్‌లో వస్తున్న తొలి చిత్రం భోళాశంకర్.. మ్యూజికల్ ప్రమోషన్స్ ఇటీవల మొదటి పాట భోళా మానియాతో ప్రారంభమయ్యాయి.. ఈ పాటకు అద్భుత స్పందన వచ్చిది. మహతి స్వరసాగర్ ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకుని ఫుల్ టాపింగ్ మాస్ నంబర్‌ను స్కోర్ చేశారు. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు.. చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో చిరంజీవి, తమన్నా, కీర్తిసురేష్ ఇతర నటీనటులపై ఓ డ్యాన్స్ నెంబర్‌ను షూట్ చేస్తున్నారు.. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు.. అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది.. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# రాహుల్ విజయ్ మూవీ నుంచి తాజ్ లుక్



గీతా ఆర్ట్స్ అనుబంధ సంస్థ జీఏ2 పిక్చర్స్ మరో సరికొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నారు. తేజ మర్ని దర్శకత్వంలో బన్నీవాసు నిర్మాణంలో ప్రొడక్షన్‌నెం 8ని హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛ నంగా ప్రారంభించారు.. అల్లు అరవింద్ సమర్ప ణలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈచిత్రంలో శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్, రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్, మురళీకృష్ణ, బెనర్జీ, పవన్‌తేజ్ కొణిదెల నటిస్తున్నారు. కాగా రాహుల్ విజయ్ పుట్టినరోజుసందర్భంగా చిత్రం యూనిట్ ఒక పోస్టర్‌ను విడుల చేసింది.. రాహుల్ కు బర్త్‌డే విషెస్ చెబుతూ, విడుదలైన ఈపోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. పోలీసు డ్రెస్ ధరించిన లుక్‌లో కన్పిస్తున్న రాహుల్ విజయ్‌ను చూస్తుంటే పెద్ద మిస్టరీని చేదించే కథలా అన్పిస్తోంది. ఈచిత్రానికి సంబంధించి మరిన్నివివరాలను త్వరలో తెలియజేయనున్నారు.

# ఒడిసా రైలు ప్రమాద మృతుల కుటుంబాల సహాయనిధికి 'అనంత' కలెక్షన్స్



ప్రశాంత్‌కార్తీ హీరోగా నటిస్తూ నిర్మించి చిత్రం 'అనంత' ఈచిత్రానికి సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో ని థియేటర్ల నుంచి వచ్చిన ప్రతి రూపాయి (థియేటర్ ఖర్చులు పోను), ఇటీవల ఒడిస్సా రైలుప్రమాద బాధిత కుటుం బాల సహాయ నిధికి ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. గతంలో రామ్ చరణ్ ధృవ, చెక్ రాం గోపాల్‌వర్మ కొండా చిత్రాల్లో నటించిన

**-హీరో, నిర్మాత ప్రశాంత్‌కార్తీ**

ప్రశాంత్ కార్తీ తాజాగా శ్రీ నేత్ర క్రియేషన్స్ పతాకంపై అనంత చిత్రాన్నినిర్మించారు. ఆయన సరసన రిత్తిక చక్రవర్తి హీరో యిన్‌గా నటిస్తోం ది.. అనీష్ కురువిళ్ల , లయ పింప్సన్, శ్రీనివాస్ జె.గడ్డం, రమేష్ కే, అనిల్‌కుమార్, కీర్తిప్రధాన పాత్రల్లో నటించారు. మధు బాబును దర్శకుడిగా పరిచయంచేస్తున్నారు. ఘంటసాల విశ్వనాథ్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ట్రైలర్ ఆకట్టుకుంది.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసి ఈనెల 9న విడుదలకానుంది.. ఈసందర్భంగా నిర్మాత, హీరో ప్రశాంత్ కార్తీ మీడియాతో మాట్లాడారు.. దర్శకుడ మధుబాబు చెప్పిన కథ నచ్చటం తో ఈసినిమాను తానే స్వయంగా నిర్మించి నట్టు తెలిపారు. సోలో హీరోగా ఇది తనకు తొలిచిత్ర మన్నారు. మనిషి ఆయుష్షు నేపథ్యంలో ఈ కథ సాగుతుందన్నారు. ఇన్వెస్టిగేషన్‌తోపాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ టచ్ చేస్తూ సాగుతుందన్నారు. ఇలాంటి కంటెంట్ ఇండియన్ సినిమాల్లో ఇప్పటి వరకు రాలేదన్నారు. సెన్సార్ బోర్డు నుంచి యు సర్టిఫికెట్ వచ్చిందన్నారు. ఈచిత్రానికి సంబంధించి ఆంధ్రా, తెలంగాణ థియేటర్లలో వచ్చే కలెక్షన్స్‌లో థియేటర్ ఖర్చులుపోను మిగిలిన ప్రతిరూపాయిని ఒడిస్సా రైలు దుర్ఘటన మృతుల కుటుంబాలకు సహాయం అందించటం జరుగుతుందని అన్నారు. ఇందుకోసమే ఈనెల 9న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈసినిమా తర్వాత రెండుప్రాజెక్టులు ఉన్నాయన్నారు. వాటికి సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆ వివరాలను త్వరలో తెలియజేస్తానని అన్నారు.



న్యూ ఫోటో షూట్
తమన్నా

# వరుణ్‌తేజ్ 'గాంఢీవధారి అర్జున' రిలీజ్ డేట్

డిఫరెంట్ మూవీస్ చేస్తూ అలరిస్తున్న మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, ప్రవీణ్‌సత్తారు కాంబినేషన్‌లో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాంఢీవధారి అర్జున'. స్టైలిష్ యాక్షన్ సీక్వెన్సులతో రూపొందుతోంది. ఇందులో వరుణ్‌తేజ్ ఇంటెన్స్‌లుక్‌లో కన్పించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్, అందులో వరుణ్‌తేజ్ లుక్‌కు చాలా స్పందన వచ్చింది.. కాగా విదేశాల్లో శరవేగంగా షూటింగ్‌ను పూర్తిచేసే పనిలో యూనిట్ నిమగ్నమైంది... ఈమూవీలో యాక్షన్ సీక్వెన్స్ హైలెట్‌గా



నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు25న భారీస్థాయిలో రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.. చిత్రీకరణ తుది దశకు చేరుకుంది.. మరోవైపు నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తిచేయటానికి టీం కష్టపడుతోంది.. వరుణ్‌తేజ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది..శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ నిర్మాత బివిఎస్ఎన్‌ప్రసాద్ నిర్మిస్తున్నారు. మిక్కీజె మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# తెలుగు ప్రేక్షకులతో విడదీయరాని బంధం

**'నువ్వొస్తానంటే నేనొద్దంటానా', 'బొమ్మరిల్లు' వంటి సినిమాలతో తెలుగుప్రేక్షకుల హృదయాల్లోచెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింఘ్ హీరో సిద్ధార్థ్ నటించిన తాజా చిత్రం 'టక్కర్'.. ఈచిత్రానికి కార్తీక్ జి క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు.పీపుల్ మీడియాఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తోకలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరో సిద్ధార్థ్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...**



**'టక్కర్' మూవీ ఎలా ఉండబోతుంది?**

ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణ చుట్టూ సినిమా తిరుగుతుంది.. ఈచిత్రంలో హీరో హీరోయిన్ మధ్య ఘర్షణ, హీరో విలన్ మధ్య ఘర్షణ, అహం, లింగం, వయస్సు, డబ్బుఇలా అనేక ఘర్షణలు ఉంటాయి. హీరో, హీరోయిన్ల మధ్య రిలేషన్ షిప్‌లో చాలా షేడ్స్ ఉంటాయి.. డబ్బు సంపాదించాలనే కోరికతో హీరోని కిడ్నాపర్‌గా మారేలా పరిస్థితులు ప్రభావితం చేస్తాయి.. నిరాశ అతని లక్ష్యాలను నిర్దాక్షిణ్యంగా కొనసాగించేలా చేస్తుంది. కొడుకు, తల్లి మధ్య సాగే కీలకమైన డైలాగ్ సినిమా సారాంశాన్ని తెలుపుతుంది.. హీరో నగరానికి రాగానే దిగజారి పోతున్న పరిస్థి తులను చూస్తాడు.. పాత్ర తీరు, పరిస్థిలు కారణంగా గూండాలతో పోరాడతాడు..

**ఈ రోజుల్లో డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వటంపై మీ అభిప్రాయం?**

ఈ తరంలో డబ్బు సంపాదించాలనే ఆశ ఎక్కువగా కన్పిస్తోంది. సెలబ్రిటీల విపరీత సంపాదన అందరికీ తెలిసిందే. అయితే నేను పెరిగిన విధానం డబ్బు కంటే ఆనందానికి ప్రాధాన్య ఇవ్వాలనే నమ్మకాన్ని నాలోకల్గించింది.. సంగీతం, ఇతర సాధారణ విషయాల్లో నేను ఆనందాన్ని వెతుక్కుంటాను.. నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న రోజుల్లో కేవలం రూ.2000 మాత్రమే అందుకున్నాను.. మరియు పెట్రోల్ బిల్లులు రూ.160కంటే తక్కువగా ఉండేవి.. ఒక్కసారి డబ్బు వస్తే,, దాంతో పాటు కొన్నిఅలవాట్లు కూడ వస్తాయని అందరూ తరచుగా అంటుంటారు.. కానీ నేను అలా కాదు.. నేను సాధారణ విషయాల్లో ఆనందం, సంతృప్తిని పొందగలను, నేను కోరుకున్నపుడల్లా ప్రశాంతంగా నిద్రపోతాను.. కాలేజీ రోజుల్లో నాటి పాత దుస్తులనే ఇప్పటికీ ధరిస్తున్నాను.. ఇదే మనస్తత్వం టక్కర్‌లో పోషించిన పాత్రలో ప్రతిభింబిస్తుంది.

**మళ్లీ తెలుగు సినిమాల్లోకి రావటానికి గల కారణం?**

ఇతర భాషల పరిశ్రమలతో పోలిస్తే తెలుగు సినిమా తన ప్రత్యేక తను చాటుకుంటుంది.. ఎస్ఎస్ రాజమౌళి తనే ఓ బ్రాండ్‌గా మారారు. తెలుగు చిత్రసీమలో ఒక చిత్రానికి బలమైన రచన తోడైతే అది కచ్చితంగా విజయం సాధించే అవకాశం ఉంది.. గతంలో దర్శకులు వంద చిత్రాలను రూపొందించేవారు.. కానీ ఇపుడు సినిమా తీయటానికి దాదాపునాలుగేళ్లపడుతోంది.. అప్పట్లో పరిశ్రమలో రచయితలకు అపారమైన గౌరవం ఇచ్చేవారు.. మీలో ప్రతిభ, యోగత్య ఉంటే వరుస అవకాశాలు వస్తాయి.. నేను తెలుగు సినిమాలు ఎందుకు చేయటం లేదని ఎదురవుతున్న ప్రశ్నలకు , భాషతో సంబంధం లేకుండామంచి సినిమాను నేనెపుడూ తిరస్కరించను అని సమాధానం ఇచ్చాను.. మన దేశంలో థియేటర్లలో ప్రద ర్శించబడే చిత్రాలపై తెలుగుప్రేక్షకులకు అమితమైన ప్రేమ ఉంటుంది.. ఇలాంటి ప్రేక్షకులు, ,అభి మానులు అరుదుగా ఉంటారు. తెలుగు అభిమానులు నన్ను పక్కింటి అబ్బాయిగా భావించి, నన్ను ఆదరించి ఈస్థాయికి తీసుకొచ్చారు.. సరైన భాగస్వాములతో చేతులు కలిపితే మేం ఇలాంటి ఆకర్షణీయమైన కంటెంట్‌ను తెరపైకి తీసుకురాగలం.

**తెలుగు బిడ్డనని చెప్పకోవటం..**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో మీరెక్కడికి వెళ్లినా , ప్రజల నుంచి నాకు లభిస్తున్న అపారమైన ప్రేమ, మద్దతును మీరు చూడొచ్చు.. ప్రేక్షకులకు , నాకు మధ్య బలమైన, విడదీయరాని బంధం ఉంది.. నేను సానుకూల సంబంధాన్ని ఏర్పరచుకున్నాను. నా పనిలో నేను దాన్నిచూపించాలను కుంటు న్నాను.. ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రాన్ని రూపొందించాలనేది నా కల.. దాని కోసం నాకు తగిన స్వేచ్ఛకావాలి.. తమిళంలో నేను అయిదు సినిమాలు నిర్మించాను.. కానీ నా అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు ఇంకా రాలేదు.. దీనికి 'చిన్నా' అనే టైటిల్ పెట్టాం.. మరియు ఇది నా సొంత బ్యానర్‌లో నిర్మించబడుతోంది.. ఈసినిమా ఎన్నో అవార్డులు,ప్రశంసలు అందుకుంటుందని నమ్ముతున్నాను. ఇప్పటికే నన్ను నేను నిరూపించుకున్నాను.. ఇపుడు సరికొత్త ఎనర్జీతో తెలుగుప్రేక్షకుల ముందుకు వస్తున్నాను.. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన స్పందనతో సినిమాపై మరింత నమ్మకం పెరిగింది.

**ప్రేమకథలతో విసిగిపోతున్నా:**

ప్రేమకథ అనేది భావోద్వేగంతో కూడిన అలసిపోయే ప్రయాణం.. ఒక్కసారిలవ్ స్టోరీలు చేస్తే ఆ జోనర్‌లోనే కొనసాగాలని, ఇండస్ట్రీలో ఒక అభిప్రాయం ఉంది.. ప్రేమ కథల్లో కూడ కొందరు రాబోయే సంవత్సరాల్లోనూ ప్రభావితం చేసేలా చిత్రాలను రూపొందించారు. అయితే నేను విజయ వంతమైన ప్రేమకథను రూపొందించినట్లయితే రాబోయే దశాబ్దం వరకు నాకు ఇలాంటి అవకాశాలే వచ్చే ప్రమాదం ఉంది.

**కొత్త సినిమాల రచన:**

రాయటం అనేఇ నాకు నిరంతర ప్రక్రియ.. నేను ఇప్పటికే గృహం, సీక్వెల్‌ను సిద్ధం చేశాను. ఇంకా చాలా ప్రాజెక్టులు లైన్‌లోఉన్నాయి. మాప్రొడక్షన్‌లో మేం కొత్త రచయితలను ప్రోత్సహిస్తాం.. రచన ప్రక్రియ కాలక్రమేణా అభివృద్ధి చెందింది.. స్క్రిప్టును రూపొందించటంపై మరింత దృష్టి కేంద్రీకరించబడింది.. పరిశ్రమ గణనీయమైన మార్పులను చూసింది.. ప్రజలు కొత్త విధానాలకు అనుగుణంగా ఉన్నారు.. ఒక్కసారి గుర్తింపు వచ్చాక, పరిమితులు దాటి ప్రయోగాలు చేయటం ముఖ్యం నటుడిగా, గాయకుడిగా, నిర్మాతగా, రచయితగా మరియు భవిష్యత్ దర్శకుడిగా, నేను విభిన్న మార్గాలను అన్వేషించటానికి, కొత్త సవాళ్లను స్వీకరించటానికి ప్రయత్నిస్తాను.

**'టక్కర్'లో సరికొత్త లుక్:**

నాలుక్‌కి కారణం మా చిత్రదర్శకుడు కార్తీక్ క్రిష్. టక్కర్‌లో అలా విభిన్న లుక్‌లో కన్పించటానికి కారణం కూడ ఓ సన్నివేశంలో చూపించబడుతుంది.. నటుడిగా నన్ను నేను మర్చిపోయి ఆ పాత్రలో లీనమై, పూర్తిన్యాయం చేశానని అనుకుంటున్నాను.

**బొమ్మరిల్లు-2 గురించి:**


బొమ్మరిల్లు చిత్రానికి ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేకస్థానం ఉంటుంది..అందులో భావోద్వేగాల లోతు సాటిలేనిది.. దాని లోతైన ప్రభావాన్ని అధిగమించగల చిత్రాన్ని అందించటం సవాల్‌తో కూడుకున్నది. మేం ఎపుడూ అసాధారణమైన చిత్రాలను అందించ టానికి ప్రయత్నిస్తాం.. బొమ్మరిల్లు మాయా జాలాన్ని సీక్వెల్‌లో పునఃసృష్టి చేయటం చాలా కష్టమైన పని.

**తదుపరి చిత్రాలు:**

టక్కర్ తర్వాత మా సొంత నిర్మాణ సంస్థలోచేస్తున్న 'చిన్నా' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.. అలాగే ఇండియన్2 లో భాగమైనందుకు సంతోషంగా ఉంది.. మాధవన్, నయనతారతో టెస్ట్ అనే విభిన్న చిత్రంలో నటిస్తున్నాను. కార్తీక్ క్రిష్‌తో మరోసారి కలిసి పని చేయటానికి సంతోషిస్తున్నాను. విభిన్న చిత్రాలతో అలరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను.

# సైన్స్‌ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 7.11 పిఎం

సాహస్, దీపికా నటించిన సైన్స్‌ఫిక్షన్ థ్రిల్లర్ '7.11 పిఎం' ఈచిత్రం ఫస్ట్‌లుక్, ఫస్ట్‌సింగిల్ ఆసక్తిని పెంచాయి. చైతు మాదాల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం థ్రిల్లింగ్ అనుభవాన్ని అందించటానికి యూనిక్ సబ్జెక్టును ఎంచుకున్నట్టు ఫస్ట్‌లుక్ ద్వారా స్పష్టమైంది.. తాజాగా స్టార్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని లాంచ్ చేసిన టీజర్ ద్వారా సినిమాలోని ప్రధాన పాత్రలు, నేపథ్యం, కాన్సెప్ట్ ని పరిచయంచేశారు. ఏలియన్ ప్లానెట్ నుంచి మానవులుచ, ప్రాక్సిమా ఇవి12,



400 సంవత్సరాల్లో భవిష్యత్తులో మానవుల మనుగడకు కీలకమైన సమాధానాల కోసం హంసలదీవి అనే చిన్న ఇండియన్ టౌన్‌కి చేరుకుంటారు. అదే రోజున, టౌన్‌ని నాశనం చేయటానికి కొన్ని పరిణామాలు జరుగుతుంటాయి..హీరో తన చేతిలోని టైమర్‌ను 7.11 పిఎం లోపు డీయాక్టివేట్ చేయాలి అంటే గడువు కంటే ముందే అతను మిస్టరీని చేధించాలి లేదంటే కార్డియాక్ ఆరెస్టు ద్వారా అతని గుండె ఆగిపోతుంది.. హైలీ ఎంగేజింగ్ టీజర్ 7.11 పిఎం సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అనుభూతి కల్గించింది. ఆర్కస్ ఫిల్మ్స్ పతాకంపై నరేష్ యనమదల, మాధురిరావిపాటి, వాణి కన్నెగంటి నిర్మిస్తున్న జ్ఞాని సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# ఫుట్‌బాల్ నేపథ్యంలో ప్రేమకథ 'డ్యూడ్'



యువ కథానాయకుడు తేజ్ నటస్తున్న ద్విబాషాచిత్రం డ్యూడ్.. తెలుగు, కన్నడ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కు తున్న ఈచిత్రాన్ని పనరోమిక్ స్టూడియోస్ పతాకంపై తేజ స్వయంగా నిర్మిస్తూ కథను అందించి, దర్శకత్వం వహిస్తున్నారు. తేజ్ గతంలో రామాచారి అనే హిట్ చిత్రంలో నటించారు.. తను తాజాగా నటిస్తున్న పాన్‌ఇండియా గాడ్ ప్రీప్రొడక్షన్ దశలో ఉంది.. ఇప్పటి వరకు కొన్ని వేల ప్రేమకథా చిత్రాలు వచ్చాయి. కానీ పూర్తి ఫుట్‌బాల్ నేపథ్యలో ఇప్పటి వరకు తెలుగు, కన్నడ భాషల్లో సినిమా రాలేదు.. అందువల్లే కర్ణాటకలోని కిక్‌స్టార్ట్ అనే సుప్రసిద్ధ ఫుట్ బాల్ క్లబ్ బ్యూడ్ చిత్రానికి పూర్తి సహాయ సహకారం అందిస్తోంది.. అక్టోబర్‌లో సెట్స్‌కు వెళ్లన్ను ఈచిత్రానికి కన్నడ, మలయాళ భాషల్లో సుపరిచితుడైన ఇమిల్ మొహమ్మద్ సంగీతం అందిస్తు న్నారు.. ప్రేమ్ కెమెరా బాధ్యతలు నిర్వహి స్తున్నారు.. తేజస్ ధనరాజ్ సమర్పి స్తున్నారు..

# ఉద్యోగం మానేస్తున్నారని 8 మంది హత్య!

**మెక్సికో, జూన్ 7:** మెక్సికోలో దారుణం చోటు చేసుకుంది. కాల్‌సెంటర్‌లో ఉద్యోగం మానేసేందుకు సిద్ధమైన ఎనిమిది మంది యువతీ, యువకులను చంపిన ఘటన కలకలం రేపుతోంది. అమెరికన్లను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్న మెక్సికోలోని ఓ డ్రగ్ కార్టెల్‌లో జరిగిన ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ విషయాన్ని అమెరికా, మెక్సికో అధికారులు ధ్రువీకరించారు. మెక్సికోలోని గువా దలజారా సమీపంలో జలిసో న్యూ జనరేషన్ కార్టెల్ ఆధ్వర్యంలో ఈ కాల్ సెంటర్ నడుస్తోంది. మెక్సికోలోనే అత్యంత హింసాత్మక ముఠాగా జలిసోకు పేరుంది. అయితే అందులో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులు కనిపించకుండా పోయారు. మే 20–22 మధ్యకాలంలో ఆరుగురు పురుషులు, ఇద్దరు మహిళల జాడ కనిపించలేదు. వారంతా 30యేళ్లలోపు వారే. దీంతో వారి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే శరీర భాగాలతో కూడిన కొన్ని ప్లాస్టిక్ కవర్లు ఆ ప్రాంతంలో బయటపడ్డాయి. వీటికి ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించగా, అవన్నీ తప్పిపోయిన ఆ కాల్ సెంటర్ ఉద్యోగులవేనని తేలింది. మెక్సికోలో అత్యంత హింసాత్మక గ్యాంగ్‌గా పేరున్న ఈ జలిసో కొత్తతరం ముఠా, సాధారణ కార్యకలాపాలు కాకుండా డ్రగ్స్ అక్రమ రవాణా, దోపిడీ, కిడ్నాప్‌ల వంటి వాటికి పాల్పడుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ పెట్టుబడుల పేరిట అమెరికన్లు, కెనడియన్ల లక్ష్యంగా ఈ కాల్‌సెంటర్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసు దర్యాప్తులో తేలింది. అయితే అందులో పనిచేసే యువతీ, యువకుల దారుణ హత్యలకు కచ్చితమైన తెలియనప్పటికీ, వారంతా ఉద్యోగం మానేసేందుకు ప్రయత్నిస్తున్నందునే ఈ దారుణాలకు తెగబడినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.

# ఒడిశా రైలు దుర్ఘటన సిగ్నల్ వైఫల్యం వల్ల కాకపోవచ్చు!



**భువనేశ్వర్, జూన్ 7:** యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఒడిశా రైలు దుర్ఘటనకు గల కారణాలు ఏమిటనేది తెలియరావట్లేదు. సిగ్నలింగ్ వ్యవస్థలో వైఫల్యం కారణంగానే ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుందని రైల్వే శాఖ సంయుక్త దర్యాప్తు నివేదికను విడుదల చేసిన విషయం విదితమే. అయితే ఈ దర్యాప్తు బృందంలో ఒకరైన ఓ సీనియర్ రైల్వే ఇంజినీర్ ఈ నివేదికను వ్యతిరేకించినట్లు తాజాగా తెలిసింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్‌లైన్‌లో వెళ్లేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, అయినప్పటికీ అది లూప్‌లైన్‌లోకి వెళ్లిందని ఆ ఇంజినీర్ తెలిపారు. దీనికి సంబంధించిన డేటాలాగర్ రిపోర్ట్‌ను ఆయన ప్రస్తావించారు. ప్రమాదం తర్వాత ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేసేందుకు రైల్వేశాఖ ఐదుగురు సభ్యుల ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించిన అనంతరం వీరు ప్రాథమిక నివేదికను బయటపెట్టారు. మెయిన్‌లైన్‌లో నుంచి లూప్‌లైన్‌లోకి వెళ్లేందుకు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌కు సిగ్నల్ ఇచ్చారు. బహానగా బజార్ స్టేషన్‌కు చెందిన పాయింట్ నం.17ఎ రివర్స్ కండిషన్‌లో ఉంది. ఈ పాయింట్ 'రివర్స్'లో ఉందంటే దాని అర్థం లూప్‌లైన్‌లోకి వెళ్లాలని! అదే ఈ పాయింట్ నార్మల్‌లో ఉంటే రైలు మెయిన్‌లైన్ మీదుగానే వెళ్తుంది.

దీంతో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లోకి వెళ్లి ఆగి ఉన్న గూడ్స్‌ను ఢీకొంది అని ఈ ప్యానెల్‌లోని నలుగురు సభ్యులు నివేదికలో పేర్కొన్నారు. ఈ ప్యానెల్‌లోని ఐదో వ్యక్తి అయిన సిగ్నల్ అండ్ కమ్యూనికేషన్స్ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఏకే మహంత మాత్రం మిగిలిన నలుగురు అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. 'పాయింట్ నం.17ఎను రివర్స్ కండిషన్‌లో సెట్ చేసి ఉందంటే నేను అంగీకరించను. డేటాలాగర్ రిపోర్ట్ ప్రకారం, ఈ పాయింట్ నార్మల్‌లోనే ఉందని మా విభాగం పరిశీలనలో తేలింది. రైలు పట్టాలు తప్పిన తర్వాత ఈ పాయింట్ రివర్స్'లోకి మారిపోయి ఉంటుంది అని మహంత నివేదికలో అభిప్రాయపడ్డారు. రైల్వేల్లో 'డేటాలాగర్' అనేది మైక్రోప్రాసెసర్ ఆధారిత వ్యవస్థ. ఇది రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థను మానిటర్ చేసి, డేటాను భద్రపరుస్తుంది. అయితే తొలుత మహంత కూడా సిగ్నలింగ్ వైఫల్యం కారణంగానే ప్రమాదం జరిగిందంటూ ప్యానెల్‌లోని మిగతా సభ్యుల వాదనను అంగీకరించినట్లు తెలిసింది. ఆ తర్వాత అకస్మాత్తుగా తన అభిప్రాయాన్ని మార్చుకున్నట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ నివేదికపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మహంత వ్యాఖ్యలపై రైల్వే మంత్రిత్వ శాఖ అధికారులు స్పందించారు. 'ప్రాథమిక దర్యాప్తు సమయంలో విభిన్న విభాగాల ప్రతినిధుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. ఇది సాధారణమే. అయితే రైల్వే భద్రత కమిషనర్ దర్యాప్తు పూర్తయిన తర్వాత వాస్తవాలు బయటపడతాయి' అని ఆ అధికారులు పేర్కొన్నారు. బహానగా బజార్ స్టేషన్ వద్ద షాలిమార్- చెన్నై కోరమాండల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు మెయిన్‌లైన్‌లోకి వెళ్లడానికి సిబ్బంది గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి, ఎందువల్లనో వెంటనే వెనక్కి తీసుకున్నారని రైల్వే ప్రాథమిక నివేదికలో తేలింది. దీంతో ఆ రైలు లూప్‌లైన్‌లోకి వెళ్లి అప్పటికే అక్కడ ఆగి ఉన్న గూడ్స్‌రైలును ఢీకొట్టింది. ఆ తీవ్రతకు కోరమాండల్‌లోని కొన్ని బోగీలు ఎగిరి పక్కనున్న ట్రాక్‌పై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో దూసుకువస్తున్న బెంగళూరు-హావ్‌డా సూపర్‌ఫాస్ట్ రైలు వాటిని ఢీకొట్టి పట్టాలు తప్పింది. ఇదంతా క్షణాల్లో జరిగిపోవడంతో పెను విషాదం చోటు చేసుకుంది. అయితే ఈ సిగ్నల్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక ఉద్దేశపూర్వక చర్య ఏదైనా ఉందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.



# బిజెపితో జెడిఎస్ టైఅప్‌కు రెడీ

**న్యూఢిల్లీ, జూన్ 7:** కర్ణాటకలో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా దెబ్బతిన్న జనతాదళ్ సెక్యులర్ పార్టీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీతోనే కలిసివెళ్లాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి పార్టీపరంగా సంకేతాలు కూడా పంపిస్తోంది. కర్ణాటలోని 28 లోక్‌సభ స్థానాల్లో 2019లో కేవలం ఒకే ఒక్కస్థానంలో జెడిఎస్ గెలిచింది. దీనికితోడు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోకూడా కేవలం 19 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. దీనివల్ల భవిష్యత్తులో పార్టీ మనుగడకు ముప్పు వాటిల్లనున్న నేపథ్యంలో జెడిఎస్ హైకమాండ్ సర్దుబాటు కార్యాచరణను ఇప్పటినుంచే ప్రారంభించింది. ఇటీవలి కర్ణాటక ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయం సాధించి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. మాజీ ప్రధాని దేవెగౌడ ఆధ్వర్యంలోని జెడిఎస్ ఆయన కుమారుడు కుమారస్వామి ఇందుకు సంబంధించి ఇప్పటినుంచే సుదీర్ఘంగా ఆలోచనచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి సార్వత్రిక ఎన్నికల్లో షాక్ ఇచ్చి తమ ఓటుబ్యాంకును తాము తిరిగి పొందాలంటే ఖచ్చితంగా బిజెపితో కలిసి వెళ్లాలని నిర్ణయానికి వచ్చిందన ఇసమాచారం. బిజెపి జెడిఎస్‌లు కలిసి కర్ణాటకలో 2006లోనే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. కుమారస్వామి ముఖ్యమంత్రిగాను, బిఎస్ యెడియూరప్ప డిప్యూటీగానుపనిచేసారు. 20 నెలల పాటు అధికార పంపిణీఫార్ములాతో నడిచింది. అయితే జెడిఎస్ బిజెపికి అధికార బదలీచేయకపోవడంతో ఆప్రభుత్వం మనుగడ సాగించలేదు. ఇపుడు పరిస్థితి తారుమారుకావడంతో జెడిఎస్ తిరిగి తన పాతమిత్రునితోనే మళ్లీ కలిసి వెళ్లేందుకు తహతహలాడుతోంది. ఇటీవలి ఒడిశా రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహించి రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌రాజీనామాచేయాలన్న డిమాండ్‌పై దేవగౌడ స్పందించిన తీరు అనుమానాలకు తావిచ్చింది. రైల్వే మంత్రి అవసరమైన అన్ని చర్యలు తసీఉకున్నారని, దెబ్బతిన్న ట్రాక్‌ను పునరుద్ధరించారని, అవిశ్రాంతంగాపనిచేస్తున్నారని, విచారణ పూర్తికానివ్వాలని, మంత్రి తనవంతుగా శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈతరుణంలో మంత్రి రాజీనామాకోరడం తెలివైన నిర్ణయం కాదని మాజీ ప్రధాని అన్నారు. అంతేకాకుండా ఇతర విపక్ష నాయకులందరూ పార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తే దేవెగౌడ మిన్నకుండిపోయారు. అలాగే బిజెపి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి అనేది సాధ్యంకానిదన్నట్లుగా ఆయన ముందురోజు మాట్లాడారు. దేశంలోని రాజకీయాలపై తనకు సంపూర్ణ అవగాహన ఉన్నదని, ఏ ఒక్క పార్టీ అయినా బిజెపిని కాదని ముందుకు వెళ్లిందా బిజెపితో కలిసి వెళ్లని పార్టీ ఎక్కడా లేదే అని బదులిచ్చారు. గతనెలలో 91వ ఏట ప్రవేశించిన ప్రధాని దేవెగౌడకు ప్రధాని నరేంద్రమోడీతోపాటు అనేకమంది బిజెపి నాయకులు కూడా శుభాకాంక్షలు తెలపడం దేవెగౌడ వ్యూహాలను మారుస్తున్నట్లు స్పష్టం అవుతోంది.

# జైల్లోని సిసోడియాను గుర్తుచేసుకుని కేజ్రీవాల్ కంటతడి

**న్యూఢిల్లీ, జూన్7:** జైల్లో ఉన్న మాజీ మంత్రి, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియాను గుర్తుచేసుకుని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి లోనయ్యారు. ఢిల్లీలో ఓ విద్యాసంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అరవింద్ కేజ్రీవాల్ విద్యాశాఖ మంత్రిగా సిసోడియా పనితీరును గుర్తుచేసుకున్నారు. ఢిల్లీ



మద్యం పాలసీ కేసులో ఈ యేడాది ఫిబ్రవరి 26న సిసోడియాను సిబిఐ అరెస్ట్ చేయగా, ఇదే కేసులో ఇడి కూడా ఆయనపై కేసు నమోదు చేసి మార్చి 9న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మనీష్ సిసోడియాకు జ్యుడీషియల్ కస్టడీ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యక్తులు ఢిల్లీలో విద్యావ్యవస్థను నాశనం కావాలని కోరుకుంటున్నారు. ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్యను అందచేయాలని మనీష్ జీ కలగన్నారు అని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు, తప్పుడు కేసులతో అటువంటి మంచి వ్యక్తిని అనేక నెలలుగా జైల్లో ఉంచారు. ఆయన్ను ఎందుకు కటకటాల వెనక్కి నెట్టారు? ఈ దేశంలో అనేక మంది దొంగలు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. వాళ్లను ఎందుకు అరెస్ట్ చేయరు. మనీష్‌సిసోడియా పిల్లల కోసం పాఠశాలలు ఏర్పాటు, నాణ్యమైన విద్యను అందిస్తున్నందున జైలుకు పంపారు. నాణ్యమైన విద్య కారణంగా ఆప్ ప్రచారంతో వాళ్లు విసుగు చెందారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఢిల్లీ స్కూళ్లను ప్రజలు మెచ్చుకుంటున్నారు అని మరోవైపు ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీష్‌సిసోడియాకు హైకోర్టు రెండు రోజుల కిందట బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. తీవ్రమైన నేరారోపణలు ఉన్నందున సాక్షులను ప్రభావితం చేయగలరని వ్యాఖ్యానించింది. తన భార్య అనారోగ్యం దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని సిసోడియా అభ్యర్థించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య వారి నివాసం లేదా ఆసుపత్రిలో ఒకరోజు ఆమెను కలవడానికి అనుమతించారు. మీడియాతో మాట్లాడవద్దని షరతులు విధించారు.

# ప్రపంచదేశాల్లో 69 కోట్లకు చేరిన వైరస్‌కేసులు

## 68.88 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జూన్ 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 69 కోట్లకుపైగా కరోనా బాధితులుతంటే వారిలో 68.88 లక్షలమందిచనిపోయారు. మరో 37,696మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.24 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.94 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5654 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదు కాగా మరో 19.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా నమోదుకాగావారిలో 16.34 లక్షలమందిచనిపోయారు. మరో 6028 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,259 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.14 కోట్లవరకూ ఉనానయి. మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదు కాగా వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా ఉన్నాయి.

## 16 వేల మందికి గుండె ఆపరేషన్లు చేసిన డాక్టర్

# గుండెపోటుతో మృతి

**గాంధీనగర్, జూన్7:** గుజరాత్‌లోని జామ్‌నగర్ ప్రాంతంలో ఆయనో ప్రముఖ కార్డియాలజిస్ట్. ఎన్నో వేల మందికి గుండె ఆపరేషన్లు చేశారు. అంతేకాదు గుండె జబ్బులపై నిత్యం



ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే ఆయన నిన్న అనూహ్యంగా గుండెపోటుతో మృతిచెందారు. జామ్‌నగర్‌లో 41 యేళ్ల డాక్టర్ గౌరవ్‌గాంధీ కార్డియాల జిస్టుగా సేవలంది స్తున్నారు. ఆ ప్రాంతంలో ఆయన గురించి తెలియని వారు లేరు. సుమారు 16 వేల మందికి పైగా రోగులకు ఆయన గుండె ఆపరేషన్లు చేశారు. కానీ ఆయన గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. డాక్టర్ గాంధీ మృతివార్త రోగులు, ఆసుపత్రి వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇటీవలి కాలంలో యువకులు, మధ్య వయస్కులు ఎక్కువగా గుండెపోటుతో చనిపోతున్న ఘటనలు చోటుచేసుకుంటూన్నాయి. ఈ క్రమంలో జామ్‌నగర్ ప్రాంతంలో గుండెకు సంబంధించిన రోగాలపై డాక్టర్ గాంధీ నిర్వహించిన కార్యక్రమాలకు ఆయన వద్ద చికిత్స పొందిన వారు గుర్తుచేసుకుంటున్నారు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రోజులానే డాక్టర్ గాంధీ ఆసుపత్రిలో తన పని ముగించుకుని ప్యాలెస్ రోడ్‌లో ఉన్న ఇంటికి చేరుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. ఉదయం ఆరు గంటలకల్లా నిద్రలేచేవారని, ఆయన లేవకపోవడంతో ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆసుపత్రికి తరలించామని అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని కుటుంబసభ్యులు వెల్లడించారు. డాక్టర్‌గాంధీ మృతి గురించి పలువురు సామాజిక మాధ్యమాల ద్వారా నివాళులు అర్పిస్తున్నారు. ఆయన గుండెపోటుతో చనిపోవడం దురదృష్టకరమని అంటున్నారు.

# కర్ణాటక ఆర్టీసీలో 50% పురుషులకు రిజర్వేషన్

**బెంగళూరు, జూన్ 7:** కర్ణాటకలోని ప్రభుత్వ ఆర్టీసీలో మహిళలకు ఉచితప్రయాణం ప్రకటించిన తర్వాత బస్సుల్లో పెరుగుతున్న రద్దీని పరిగణనలోనికి తీసుకుని ఆర్టీసి బస్సుల్లో 50శాతం పురుషులకు రిజర్వేషన్లప్రకటించింది కర్ణాటక ఆర్టీసీ. ఎసి లగ్జరీ బస్సులు మినహాయించి ఇతర ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తోంది. అందులోభాగంగానే కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఈనెల 11వ తేదీనుంచే



ప్రారంభించారు. ఆర్టీసికి మాత్రం నష్టాలు పెరగడం ఖాయం అన్న భావన వ్యక్తం అవుతుంది. పురుషులు టికెట్లు కొనుగోలుచేస్తున్నందున బస్సుల్లో 50శాతం సీట్లను పురుషులకు కేటాయిస్తున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. బస్సుల్లో సీట్లవెనక స్త్రీలకోసంఅని రాసినట్లు ఇపుడు కర్ణాటక ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు కేటాయించిన సీట్లకు స్టిక్కర్లను అతికిస్తున్నారు. బస్సులో పురుషులు లేకుండా ఆసీట్లు ఖాళీగా ఉంటేనే మహిలలు వాటిలో కూర్చోవచ్చు. పురుషులు వస్తే మాత్రం ఆసీటును ఖాళీచేసి వారిని కూర్చోరనివ్వాలి. కెస్సార్టీసీ బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, కళ్యాణ కర్ణాటక రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లలో మహిళలకు ఉచితగా ప్రయాణించే సదుపాయం కల్పించారు. దీనివల్ల కర్ణాటక సర్కారుకు ఏడాదికి 4220 కోట్లు అవసరం అవుతాయి. ఆర్టీసీ కొత్తగా నాలుగువేలకుపైగా బస్సులను కొనుగోలుచేసింది. సుమారు 14 వేలమంది సిబ్బందినికూడా అదనంగా నియమించుకోవాల్సి వస్తోంది.

# ఖెర్సాను ముంచుతున్న ముప్పు!

**న్యూఢిల్లీ, జూన్7:** ఉక్రెయిన్‌లోని నోవా కఖోవ్కా డ్యాం దిగువ ప్రాంతాలు మెల్లగా జలమయం అవుతున్నాయి. దీంతో నీపర్ నది పరివాహక ప్రాంతంలోని 42,000 మంది ప్రజల జీవితాలు ప్రమాదంలో పడినట్లు ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. బుధవారం నాటికి వరద తీవ్రస్థాయిలో రావచ్చని



అంచనావేసింది. వచ్చే 20 గంటల్లో ఖెర్సాన్‌లో మూడు అడుగుల మేరకు నీరు చేరవచ్చని భావిస్తున్నారు. మరోవైపు వరద నీరు మైఖోలోవ్‌లోని వంతెలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. యెల్జావెటికోవ్ అనే గ్రామంలోని వంతెన కూలిపోయింది. హాల్‌హన్సిక గ్రామంలోని వంతెన కొట్టుకుపోయింది. మరోవైపు ఈ డ్యామ్ దెబ్బతిని వరద రావడంతో దాదాపు ఏడుగురు ఆచూకీ గల్లంతైనట్లు రష్యా అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రష్యా ఆక్రమిత ప్రాంతాల్లోని 900 మందిని ఇళ్లు ఖాళీ చేయించి సురక్షిత స్థానాలకు తరలించారు. ఈ ఘటనపై రష్యా విదేశాంగశాఖ సనపందించింది. ఇది తీవ్రమైన మానవీయ, ప్రకృతి విపత్తుకు కారణమవుతుందని పేర్కొంది. ఉక్రెయిన్ దళాలు ఈ డ్యామ్‌పై భారీగా శతఘ్ని దాడి చేశాయని ఆరోపించింది. ఉక్రెయిన్‌లోని అతిపెద్దమైన కఖోవ్కా డ్యామ్ 30 మీటర్ల ఎత్తు, 3.2 కిలోమీటర్ల పొడవు ఉంది. దీని నిర్మాణం సోవియట్ నేత స్టాలిన్ సమయంలో మొదలై నికితా కృశ్చేవ్ సమయంలో పూర్తయింది. ఉక్రెయిన్‌కు మంచినీరు అందించే నీపర్ నదిపై దీనిని నిర్మించారు. ఈ డ్యామ్‌కు 2,155 చదరపు కిలోమీటర్ల రిజర్వాయర్ ఉంది. దీని నిర్మాణం కోసం 37,000 మందికి పునరావాసం కల్పించారు. ఈ రిజర్వాయర్‌లో 18 క్యూబిక్‌కిలోలీటర్ల నీరు నిలువు ఉంటుంది. ఈ రిజర్వాయర్ నుంచి క్రిమియా ద్వీపకల్పానికి, జపోరోజియా అణువిద్యుత్ కేంద్రానికి నీటి సరఫరా జరుగుతుంది. ఇక రిజర్వాయర్ ఎగువ భాగంలో దాదాపు 100 మైళ్ల పరిధిలోని ప్రదేశాలకు నీరు అందిస్తోంది.
వీటిలో రష్యాలోని ప్రదేశాలు కూడా ఉన్నాయి. ఇక అణువిద్యుత్ కేంద్రానికి సంబంధించి ఇప్పటికిప్పుడు వచ్చిన ముప్పేమీ లేదని ఐఎఇఎ సంస్థ తెలిపింది. ప్రస్తుతం ప్లాంట్ వద్ద పరిస్థితిని ఆ సంస్థ నిశితంగా గమనిస్తోంది. ఒకవేళ డ్యామ్‌లో అత్యల్పస్థాయి నీరు చేరినా అణువిద్యుత్ కేంద్రంలోని కూలింగ్ వ్యవస్థకు అవసరమైన నీటిని సరఫరా చేసే ఏర్పాటు ఉన్నాయన్నారు. క్రిమియాకు మరోసారి నీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది. 2014లో క్రిమియాను రష్యా ఆక్రమించుకొన్న తర్వాత కఖోవ్కా డ్యాం కాలువ నుంచి నీటిసరఫరాను ఉక్రెయిన్ నిలిపివేసింది. గతేడాది రష్యా సేనలు ఉక్రెయిన్‌ను ఆక్రమించుకొన్న తర్వాత క్రిమియాకు నీటి సరఫరానుపునరుద్ధరించారు. కానీ ఇప్పుడు డ్యాం దెబ్బతినడంతో మరోసారి ఆ ప్రాంతానికి నీటి ఎద్దడి తప్పేలా లేదు.



# డబ్బు కోసం పాక్ తిప్పలు అమెరికాలో రూజ్‌వెల్ట్ హోటల్ తనఖా

**ఇస్లామాబాద్, జూన్ 7:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ ఏ చిన్న ఆదాయ మార్గాన్ని వదులుకోవడం లేదు. అందుకోసం విదేశాల్లో ఉన్న ఆస్తుల్ని తనఖా పెట్టడం, లీజులకు ఇవ్వడం వంటివి చేస్తోంది. తాజాగా అమెరికాలోని న్యూయార్క్ నగరంలోని ప్రముఖ రూజ్‌వెల్ట్ హోటల్‌ను అక్కడి స్థానిక నగరపాలక సంస్థకు మూడేళ్లపాటు లీజుకిచ్చింది. దీని ద్వారా 220 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొందనుంది. అమెరికా మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ పేరిట ఈ హోటల్ ప్రారంభించారు. అది 1924 నుంచి న్యూయార్క్‌లో మాన్‌హట్టన్‌లో ఒక ల్యాండ్ మార్క్‌గా మారిపోయింది. దీనిని 1979లో పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ లీజుకు తీసుకుంది. తర్వాత కాలంలో దానిని కొనుగోలు చేసింది.' ఈ లీజు ఒప్పందం వల్ల పాకిస్థాన్ ప్రభుత్వం 220 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొందే అవకాశం ఉంది. ఈ ఒప్పందంలో భాగంగా 1,025 గదులు న్యూయార్క్ యంత్రాంగానికి లభిస్తాయి. ఒక్కోదానికి 210 డాలర్ల అద్దె లభించనుంది' అని రైల్వే, ఏవియేషన్ మినిస్టర్ ఖవాజా మీడియాకు వెల్లడించారు. ఈ హోటల్‌ను కరోనా మహమ్మారి కారణంగా 2020లో మూసివేశారు. వలసవచ్చిన వారికోసం ఈ యేడాది దీనిని తిరిగి తెరిచారు. గత కొద్దికాలంగా పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. రుణాలు పెరిగిపోయి ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అప్పులు గతేడాదితో పోలిస్తే ఈ యేడాది ఏప్రిల్‌కు 34.1 శాతం పెరిగాయి. దేశం అప్పులు మొత్తం రూ.58.6 లక్షల కోట్లకుచేరినట్లు తెలిపింది. ఇందులో దేశీయ అప్పులు రూ.36.5 లక్షల కోట్లు కాగా, విదేశీ అప్పులు రూ.22 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పాకిస్థాన్ రుణాలు ప్రతి నెలా 2.6 శాతం చొప్పున పెరుగుతున్నట్లు కథనం పేర్కొంది. విదేశీ మారక నిల్వలు అడుగంటాయి. అవి నెలరోజుల దిగుమతులకు మాత్రమే సరిపోతాయని గణాంకాలను బట్టి తెలుస్తోంది. మరోపక్క ద్రవ్యోల్బణం 36.4శాతానికి పెరిగాయి.

## ఔరంగజేబు, టిప్పుసుల్తాన్‌పై వాట్సాప్‌లో పోస్టులు

# రణరంగంగా మారిన కొల్హాపూర్

**ముంబయి, జూన్7:** సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టులతో మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను కీర్తిస్తూ కొందరు సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు. వీటిని ఖండిస్తూ హిందూ సంస్థలు, కొల్హాపూర్‌లో బంద్‌కు పిలుపునిచ్చి భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ క్రమంలోనే స్థానిక ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్ద నిరసనకారులు ఆందోళన చేశారు. అయితే పోలీసులు ఈ బంద్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి. నిరసనవలన పోలీసులు అడ్డుకోవడంతో హిందూ సంస్థల కార్యకర్తలు రెచ్చిపోయారు. అక్కడే ఉన్న కొన్ని దుకాణాలు, వాహనాలను ధ్వంసం చేశారు. వాటికి నిప్పు పెట్టారు. దీంతో ఈ నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారాయి. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను పొగుడుతూ సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పరిస్థితి చేయి జారిపోయింది. ఈ క్రమంలో శాంతిని నెలకొల్పేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్దనే కాకుండా కొల్హాపూర్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రెండు వర్గాల మధ్య ఘర్షణలు జరిగినట్లు తెలుస్తోంది. కొన్ని సంస్థలు కొల్హాపూర్ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా వారు శివాజీ చౌక్‌లో ఒక్క చోట చేరారు. అందులో కొంతమంది రాళ్లు విసరడం మొదలుపెట్టారు. దీంతో వారిని అడ్డుకునేందుకు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది అని కొల్హాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ మహేంద్ర పండిట్ తెలిపారు. కొల్హాపూర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ పోలీసు భద్రతను పెంచినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. కొల్హాపూర్‌లో నెలకొన్న పరిస్థితులపై పోలీసు ఉన్నతాధికారులతో తాను ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్లు సిఎం షిండే వెల్లడించారు. ఉద్రిక్తతలు చెలరేగిన వేళ మహారాష్ట్ర ప్రజలు శాంతితో మెలగాలని షిండే విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై విచారణ జరుగుతోందని ఉద్రిక్తలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కొల్హాపూర్ పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి దేవేంద్రఫడ్నవీస్ తెలిపారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 214

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,92,094

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 214 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,094కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,57,379మంది కోలుకోగా 2831 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,884 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,405కి చేరగా, 80,20,681మంది వరకు కోలుకున్నారు. 1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,548కి చేరింది. అందులో 68,33,175మంది కోలుకున్నారు. 71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,468కి చేరింది. అందులో 40,48,030మంది కోలుకున్నారు. 40,356మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,528కి చేరింది. అందులో 35,72,418మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

# మళ్లీ కాల్పులకు తెగబడుతున్న కుకీ మిలిటెంట్లు

**ఇంఫాల్, జూన్ 7:** మణిపూర్‌లో పరిస్థితి అదుపులో ఉందని, రెండుజాతుల వైరం సద్దుమణుగుతోందని మిలిటెంట్లు ఆయుధాలు అప్పగిస్తున్నారని అమిత్‌షా ప్రకటనచేసిన మూడురోజులకే మిలిటెంట్లు మళ్లీ కాల్పులకు తెగబడుతున్నారు. ఇప్పటివరకూ ఒక బిఎస్ఎఫ్ జవాను చనిపోగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాఅయ్యారు. మణిపూర్ సమగ్రతకు ఏర్పాటుచేసిన సమన్వయకమిటీకి స్థానిక యువత ఆయుధాలు అప్పగించేందుకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కుకీ మిలిటెంట్లే ఈకాల్పులకు ఎక్కువ



తెగబడుతున్నట్లు సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇచ్చిన హామీపై వారు నమ్మకంగా ఉన్నట్లు లేదు. దీనికితోడు అస్సాం రైఫిల్స్, ఇతర సెక్యూరిటీ సిబ్బంది నిస్తేజంగా ఉన్నారని, అందువల్ల మైటీ యువత కూడా ఆయుధాలు చేతపట్టక తప్పదని వారు పేర్కొంటున్నారు. కుకీ ఉగ్రవాదుల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని అమిత్‌ష ఆప్రకటించిన సంగతి తెలిసిందే. దీనితో ఇపుడు మణిపూర్‌లో కొత్తతరహా నిరసనలకు మైటీతెగ ప్రజలు ముందుకువస్తున్నారు. అమాయక ప్రజలను లక్ష్యంగాచేసకుని దాడులుచేస్తున్నారని, ప్రత్యేకించి అస్సాం రైఫిల్స్ ఈ ఆగడాలకు తెగబడుతోందని అస్సాం రైఫిల్స్ పరోక్షంగా కుకీ ఉగ్రవాద గ్రూపులకు సహకరిస్తోందని మైటీ ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు. రెండోనెంబరు జాతీయ రహదారిని ప్రారంభిచేందుకు కేంద్ర రాష్ట్రాలు కృతనిశ్చయంతో ఉన్నాయన్నారు. మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ చెప్పిన వివరాలనుచూస్తే ఇప్పటివరకూ సాయుధ పోరాటానికి తెగబడుతున్న 40 మంది కుకీ ఉగ్రవాదులు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారని ప్రకటించారు. ఇంత జరుగుతున్నా మిలిటెంట్లు తమ కాల్పులను ఆపడంలేదు, ఆయుధాలను అప్పగించడంతేదు. బుధవారం కూడా మణిపూర్‌లోని వివాదాస్పద జిల్లాల్లో మళ్లీ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలీసులతోపాటు పారా మిలిటరీ దళాలు, అస్సాం రైఫిల్స్ వీరికి కట్టడిచేసేందుకు కృషిచేస్తున్నాయి.

# కోనసీమలో సీఎం జగన్ - ఎమ్మెల్యే రాపాక ఇంట వివాహ వేడుకకు హాజరు



**అమలాపురం బ్యూరో, జూన్ 7, (ప్రభాతవార్త ):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించారు. రాజోలు శాసనసభ్యుడు రాపాక వరప్రసాదరావు ఇంట జరిగే వివాహానికి ఆయన హాజరయ్యారు. కత్తిమండ గ్రామంలోని ఎమ్మెల్యే రాపాక కుమారుని వివాహ కార్యక్రమానికి విచ్చేసిన సీఎం నూతన వధూవరులు వెంకట్, శ్రీ తన్మయిలను ఆశీర్వదించారు. అదే వేదిక నుండి ప్రజలకు జగన్ అభివాదం చేస్తుండగా సమస్యలపై కొందరు వినతి పత్రాలు చూపారు. సెక్యూరిటీని పంపి ఆ వినతులను సేకరించాలని సీఎం ఆదేశించారు. మధ్యాహ్నం 3.44 గంటలకు మలికిపురంలో హెలిప్యాడ్ వద్ద దిగిన ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. రోడ్డు మార్గం గుండా 4.20 గంటలకు మలికిపురం మండలంలోని కత్తిమండ గ్రామానికి విచ్చేసిన సీఎం మలికిపురం నుంచి సాయంత్రం 5.40గంటలకు బయలుదేరి వెళ్లారు. హెలిప్యాడ్ వద్ద సీఎం జగన్‌ను జిల్లాలోని ముఖ్య నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు కలిసి పలు అంశాలపై వివరించారు. సీఎం వెంట మంత్రులు జోగి రమేష్, పినిపే విశ్వరూప్, వైకాపా పార్లమెంటరీ అధ్యక్షుడు ఎంపి మిథున్ రెడ్డి, చీఫ్‌విప్ ప్రసాద్ రాజా, ఎంపిలు చింతా అనురాధ, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు.

# 14 నుండి వారాహి యాత్ర ప్రారంభం

## - జనసేన జిల్లా ఇన్‌ఛార్జి పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 7 ప్రభాతవార్త:** ఎప్పుడెప్పుడా అని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేయబోవు 'వారాహి యాత్ర' ఈనెల 14 న అన్నవరం నుండి ఉభయ గోదావరి జిల్లాల్లో కొనసాగనుందని,వైసిపి పార్టీకి చెందిన పేటిఎం బ్యాచ్ మొత్తం డైపర్లను సిద్ధం చేసుకోవాలని జనసేన పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ డా॥పసుపులేటి హరిప్రసాద్ అన్నారు.బుధవారం స్థానిక అలిపిరి గరుడ విగ్రహం ముందు పవన్ చేయబోయే వారాహి యాత్రకు చెందిన పోస్టర్లను డా॥హరిప్రసాద్ ఆ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి,జనసైనికులతో కలిసి ఆవిష్కరించి, యాత్ర విజయవంతం కావాలని కోరుతూ కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో భాగమే ఈ వారాహి యాత్ర అని అన్నారు.గత నాలుగేళ్లుగా ప్రజలు ఈ రాష్ట్రంలో వైసిపి పాలనలో నిత్యం నరకం అనుభవిస్తున్నారు.ఈ నరకం నుండి విముక్తి పొందాలంటే..పేదల పక్షపాతి అయిన పవన్ అధికారంలోకి రావాలని వారు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు.వాస్తవానికి ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యం ప్రజల మనోభావాలను గౌరవిస్తూ,వారు పడుతున్న కష్టాలు,ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికేనని ఆయన వివరించారు.వారాహి పాదయాత్ర మొదలైన తరువాత చాలామంది వైసిపి నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యంగా పేటిఎం బ్యాచ్‌కు తడిచిపోవడం ఖాయమని,అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్,పేర్ని నాని,కొడాలి నాని లాంటి వారు డైపర్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు.14వ తేదీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిద్రలేని రాత్రులు గడపబోతున్నారని,ప్రజల నుండి పవన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వారాహి యాత్రను అడ్డుకోవాలని చూస్తే.. తొక్కుకుంటూ వెళతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు ఆకేపాటి సుభాషిణి,రాజేష్ యాదవ్, కీర్తన, ఆనంద్, లక్ష్మి,చందన,దుర్గ, సుమన్‌బాబు, బాటసారి, మనోజ్, సుమన్, హేమంత్, మోహన్,హిమవంత్, సాయిదేవ్,మణి,తదితరులు పాల్గొన్నారు.



వారాహి యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డా॥హరిప్రసాద్,తదితరులు

# జూలై 15 లోపు దళితుల సమస్యలు పరిష్కరించాలి

## లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన

### - సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను జూలై 15 లోపు పరిష్కరించాలని,లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సురేంద్రబాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బుధవారం స్థానిక బాలాజికాలనీలోని అంబేద్కర్ భవన్ నందు సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ జోన్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన అధ్యక్షతన కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ఈ నిర్ణయాల గురించి ఆయన మీడియాకు వివరించారు. ఇందులో 2014 నుండి ఇప్పటి వరకు గత ప్రభుత్వ హయాంలో, అలాగే ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో గరగపర్రు, రాపూరు, పెడగొట్టిపాడు, అగిరిపల్లి తదితర ప్రాంతల్లో ఎస్సీల మీద అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు.ఈ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్య పథకంలో కొత్తగా ప్రవేశపెట్టిన సార్వత్రిక విదేశీ విద్యా పథకంలో ఎస్సీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతున్నందున కొత్త విధానాన్ని రద్దు చేసి,పాత విధానాన్నే కొనసాగించాలన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో ముద్దాయిల అరెస్టును నిరోధిస్తున్న ఎస్సీ/ఎస్టీ పోడ్ యాక్ట్ 41(ఎ)ను సిఆర్‌పిసి నుండి మినహాయించాలన్నారు.దళితుల భూములను అక్రమంగా కబ్జా చేస్తున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై త్వరితగతిన విచారణ చేయడానికి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు.అలాగే ప్రభుత్వం వెనక్కు తీసుకున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ భూమి కొనుగోలు పథకాలను వెంటనే పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర యూత్ వింగ్ పనీంద్ర,కార్యదర్శి టిఎస్.చిరంజీవి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి సుధాకర్,జిల్లా క్రమశిక్షణ విభాగం అధ్యక్షుడు ఆర్కే.రాధాకృష్ణ,తిరుపతి నియోజకవర్గ అధ్యక్షుడు పున్నాక సురేష్,యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు చెన్న కేశవులు,మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల,తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సురేంద్రబాబు

# త్రయోదశి నుండి పౌర్ణమి వరకు శాకంబరి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 7, ప్రభాతవార్త** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో సంకట హర చతుర్థి సందర్భంగా బుధవారం



చిన్న రాజగోపురం ప్రాంగణంలో ఉన్న లక్ష్మీ గణపతి వారల సన్నిధిలో వేద పండితులచే స్వామి వారికి అభిషేకం, పూజ మరియు మంత్రహవనం వైభవంగా నిర్వహించడమైనది. ఈ హోమ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక సిబ్బంది, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది మరియు విశేషంగా భక్తులు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ పి.సంపత్ కుమార్ అమ్మవారి దర్శనం, వేదపండితుల ఆశీర్వచనం, ప్రసాదం, శేషవస్త్రం స్వీకరణ అనంతరం సంకష్ట హర గణపతి హోమములో పాల్గొన్నారు.

- ఆషాడ మాస శాఖాంబరి ఉత్సవాలు :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఆషాఢ మాస శాఖాంబరి ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జులై 1 శనివారం ఉదయం 8.30గంటలకు విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాదన, అంకురార్పణ, సాయంత్రం 4 గంటలకు కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 2 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనములు, మండప పూజ హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 3 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజ అనంతరం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణతో శాఖాంబరి ఉత్సవ పరిపూర్తి అవుతుందని, ఈ మూడు రోజులు భక్తులకు శాఖములతో చేయబడిన ప్రత్యేక కదంబ ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలియచేశారు.

- వినియోగంలో లేని బంగారం గోల్డు బాండ్ల స్కీమ్‌లోకి మార్పిడి :

శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో హుండీల ద్వారా వచ్చిన మిశ్రమ బంగారం, నిరుపయోగంగా ఉన్న బంగారు వస్తువులు, అలంకారమునకు వినియోగించని బంగారు ఆభరణాలను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము గోల్డు బాండు స్కీము రూపములో మార్చుటకు కమిటీ ఏర్పాటు చేసి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, రీజనల్ జాయింట్ కమీషనర్, మల్టీజోన్-1, దేవదాయ శాఖ రాజమహేంద్రవరం ఎంవి సురేష్ బాబు,జ్యుయలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ దుర్గాభవానీ, ప్రధాన అర్చకులు ఆర్ శ్రీనివాస శాస్త్రి, పర్యవేక్షకులు కె.శ్రీనివాసరావు, ఆలయ గోల్డ్ అప్రైజర్ డి.షమ్మి, ఎస్‌పిఎఫ్ సిబ్బంది సమక్షములో బంగారు వస్తువులను అప్రైజ్‌మెంట్ చేసి బంగారాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీనగర్, విజయవాడ వారికి గోల్డు బాండు స్కీము నిమిత్తం అప్పగించడమైనది.

# వినాయకునికి సంకటహర చతుర్ధశి హోమాలు

**శ్రీకాళహస్తి,జూన్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెడితే ముక్కోటి దేవతలను ఒక్కసారిగా దర్శించుకున్నంత భావం కల్గుతుంది. ఆలయంయంలో అడుగుపెట్టినప్పటి నుంచి ఏదో తెలియని తన్మయత్వం చోటు చేసుకుంటుంది. అంతేకాక ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి ప్రత్యేక పూజలు జరపటంతో భక్తుల కోలాహలం కనబడుతుంది.ఈ నేపథ్యంలో నెలకొక మారు నిర్వహించే పూజా కార్యక్రమాలకు కూడా ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది.ఈ నేపథ్యంలో బుధవారం సంకటహర చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు,హోమాలు నిర్వహించారు.ఈ హోమాల్లో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. వినాయకునికి పూజలు,హోమాలు, భక్తులకు వరాలు అవకాశం కల్గింది.



వినాయకునికి హోమాలు:భక్తుల సంబరాలు:

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి వేసవి సెలవుల సందర్భంగా భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం సంకటహర చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమా న్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది.

సంకట హర చతుర్థశి పూజలు:

శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపథ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ద మైనది. బుధవారం సంకట హర చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత 'అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహర చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహర చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది.ఈ నేపథ్యంలో మంగళవారం సంకట హర చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొనగా శాస్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో శాస్రోక్తంగా కలశ స్థాపన గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు.

ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.తరువాత పూర్ణాహుతి జరిపించారు. పూజలను శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లును సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు. ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కృపా కటాక్షాలను అందుకున్నారు.

# రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తాం

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుందని, రానున్న వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందిస్తామని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు గ్రామంలోని కాచవరం ఛానల్ సప్లై కాల్వ పూడికతీత పనులను బుధవారం ఉదయభాను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రత్యేక దృష్టిసారించారన్నారు. రూ.15.35 లక్షలతో కాచవరం కాల్వ పూడికతీత పనులు చేపట్టామని, రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నియోజకవర్గ పరిధిలో పంటకాల్వల ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో భాగంగానే మునేరు ఛానల్ అభివృద్ధికి రూ.4.20 లక్షలు, పెనుగంచిప్రోలు బ్రాంచి కెనాల్‌కు రూ.2.74 లక్షలు, రెబ్బవరం బ్రాంచ్‌కెనాల్‌కు రూ.1.58 లక్షలు, జగ్గయ్యపేట పట్టణంలోని ఎర్రకాల్వ, వేపలవాగు అభివృద్ధికి రూ.40 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. కాగా పెనుగంచిప్రోలు మండలం కొల్లికుళ్ళ గ్రామంలో రూ.10.95 లక్షలతో ఆధునీకరించిన సొసైటీ భవనాన్ని ప్రారంభించి, నిర్మించిన ప్రహరీని ఆయన పరిశీలించారు. కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పలు సొసైటీల అధ్యక్షులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.



కాచవరం ఛానల్ కాల్వ పూడికతీత పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను.

# మంచినీటి సరఫరాకు నాలుగు రోజులపాటు బ్రేక్

## యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్న పైపులైన్, వాల్వ్ మరమ్మతులు

**జగ్గయ్యపేట, జూన్ 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో రక్షిత మంచినీటి సరఫరాకు అంతరాయం వాటిల్లింది, మండు టెండల్లో నాలుగు రోజులపాటు పట్టణంలోని పలు ప్రాంతాలకు మంచినీటి సరఫరా నిలిచిపోవటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌లో కలెక్షన్ వెల్ పక్కనేగల వాటర్ వాల్వ్ శిధిలావస్థకు చేరి పగుళ్ళివటంతో పట్టణంలోని రిజర్వాయర్లకు మంచినీటి సరఫరా మంగళవారం నుండి ఆగిపోయింది. ఇప్పటికే నీటితో నిండివున్న రిజర్వాయర్ల నుండి కొన్ని ప్రాంతాలకు మంగళ, బుధ వారాల్లో నీటిని సరఫరాచేశారు. అన్‌సర్వ్‌డ్ ఏరియాలను గుర్తించి అక్కడకు వాటర్ ట్యాంక్‌ను పంపుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ప్రజారోగ్య ఇంజనీరింగ్‌శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ డి భూషణం విచ్చేసి హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌లో యుద్ధప్రాతిపదికన జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్రతో కలిసి పరిశీలించారు. ఈక్రమంలో ముక్త్యాల రోడ్‌లోని పెట్రోల్ బంక్ పక్కనగల శ్రీఆంజనేయస్వామి వారి ఆలయం ఎదురుగా ప్రధాన రహదారి పక్కనే గల వాల్వ్ పూర్తిగా బురదనీటితో నిండివుండటం, వాల్వ్ ప్యాకెన్లు లీక్ అవుతుండటాన్ని గమనించిన చైర్మన్ ఇంజనీరింగ్ అధికారులు సత్వరమే ఈవాల్వ్ లీకేజ్‌ని అరెస్ట్ చెయ్యాలని, లేకుంటే ప్రధానపైపులైన్‌లోకి దీని వలన కలుషిత నీరు చేరుతోందని అన్నారు. అధికారులు కూడా ఈపనులు కూడా యుద్ధప్రాతిపదికన చేస్తామన్నారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచేసి పూర్తిస్థాయి మంచినీటి సరఫరా చెయ్యాలని చైర్మన్ ఇంజనీర్లను ఆదేశించారు. పట్టణ పౌరులు నీటిని పొదుపుగా ఉపయోగించుకోవానలని ఆయన సూచించారు. కాగా ఈకార్యక్రమాల్లో కౌన్సిలర్ కొలగాని రాము, వైసిపి నాయకులు కాశీ కిషోర్, కన్నమాల శామ్యూల్ కూడా పాల్గొన్నారు. కాగా పట్టణంలోని ఆకులవారి వీధి, మార్కండేశ్వరాలయ వీధి,అయ్యప్పస్వామి ఆలయం వద్ద నిర్మించే రోడ్డు పనులను చైర్మన్ రాఘవేంద్ర ప్రారంభించారు. ఈకార్యక్రమాల్లో కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు, కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, వైసిపి నాయకులు తన్నీరు నాగేంద్ర, శ్రీనివాస్, మునిని శివ తదితరులు పాల్గొన్నారు.



వాల్వు మరమ్మతు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఇఇ డి భూషణం, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, ఏఇ హనుమంతరావు, కౌన్సిలర్లు.

# రాష్ట్రంలో నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపుతాం

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త:** రాయలసీమకు పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపుతామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. బుధవారం కడప నగరంలోని చిన్నచౌకు బైపాస్‌లో ఏర్పాటు చేసిన మిషన్ రాయలసీమ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాల నుంచి ఒక్క పరిశ్రమ కూడా రాయలసీమకు రాలేదని నిరుద్యోగ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ఆయన తెలిపారు. రాయలసీమ ప్రజలపై ఒక బాధ్యత పెడుతున్నానని వైసీపీ ఎమ్మెల్యేలను 40 మందికి పైగా గెలిపించారని అదే విధంగా రాబోయే ఎన్నికల్లో టీడీపీ తరపున అదే సంఖ్యతో టీడీపీ ఎమ్మెల్యేలను గెలిపించాలని ఆయన కోరారు. తెదేపా చిత్తశుద్ధితో పని చేస్తుందని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని రకాలుగా అన్ని వర్గాల ప్రజలు చాలా నష్టపోయారని సూచించారు. కర్నూలుకు లక్ష్మారి గ్రామం చెందిన రైతు జెట్టి వీరేష్ తమ గ్రామాల్లో వేసి ఇళ్లకు తాళాలు వేసి పని కోసం పట్టణాలకు వెళ్తున్న పరిస్థితి వచ్చిందని వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ వాటికి సరైన నీటి వసతి లేక వలస వెళ్లాల్సి వస్తోందని పక్కనే తుంగభద్రా నది పారుతున్నా ప్రయోజనం లేదని మంత్రాలయం నియోజకవర్గంలో నిరుద్యోగ వ్యవస్థ ఎక్కువగా ఉందని ఉపాధి కల్పించాలని కోరగా అందుకు బదులుగా లోకేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుస్తుందని లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అదే విధంగా కూలీలను వలస కూలీలకు ఫుల్‌స్టాప్ పెడతామని పని కల్పిస్తామన్నారు. ప్రొద్దుటూరు ఎనియోజకవర్గం నుంచి భర్త చనిపోయిన గౌరి అనే మహిళ తన భర్త ఉద్యోగం కావాలని వెళ్లగా ఎమ్మెల్యే రూ.5లక్షలు డిమాండ్ చేశారని ఇచ్చే స్థితి లేక తమ కుటుంబం రోడ్డు మీద పడిందని మొర పెట్టుకోగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ విధంగా రాయలసీమలోని ప్రతి నియోజకవర్గం నుంచి వవారు పడుతున్న ఇబ్బందులు, సమస్యలు తెలిపారు. అందుకు బదులుగా నారా లోకేష్ ఇచ్చేది వచ్చేది తెదేపా ప్రభుత్వంలో అని అన్ని రకాల వర్గాల ప్రజలకు, అందరికీ న్యాయం చేస్తామని టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాడిన వారిపై హత్యలు చేయడం వారిపై కేసుల్లో ఇరికించి జైలుకు పంపడం ప్రస్తుత ప్రభుత్వం చేస్తోందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు దర కల్పిస్తామని మధ్యధలారులు లేకుండా ప్రభుత్వమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తుందని సూచించారు. రాయలసీమలో ప్రజల కన్నీరు తుడిచి పెద్దఎత్తున ప్రాజెక్టులు, పరిశ్రమలు తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యులు పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, హరిప్రసాద్, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడినడ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మధ్యప్రదేశ్ ఆదివాసి యువజన నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** బిఆర్ఎస్ పార్టీలోకి మధ్య ప్రదేశ్ నుంచి చేరికలు కొనసాగుతున్నాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ సామా జిక కార్యకర్త మధ్యప్రదేశ్‌లో సంచలనం రేపిన వ్యాపమ్ స్కామ్‌ను వెలుగులోకి తెచ్చిన ఆనంద్‌రాయ్ బుధవారం ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ అధినేత కెసిఆర్ వీరిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంద్‌రాయ్ ఆర్‌టిఐ,ట్రైబల్ రైట్స్ యాక్టివిస్టుగా ప్రజల ఆదరాభిమానాలు పొందారు. సామాజిక కార్యకర్తగా వీరికి ప్రజల్లో మంచి పట్టు ఉన్నది. మధ్యప్రదేశ్‌లో గిరిజనుల హక్కుల కోసం పోరాడుతున్న 'జై ఆదివాసి యువశక్తి సంఘటన్' అనే ప్రముఖ గిరిజన హక్కుల వేదిక బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. జై ఆదివాసి యువశక్తి సంఘటన్ ప్రస్తుత అధ్యక్షుడు లాల్‌సింగ్ బర్మన్, పంచం భీల్, అశ్విన్ దూబె,గాజీరామ్ బడోలే, కైలాశ్ రాణా తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు మానవీయ కోణంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల అభివృద్దే ధ్యేయంగా కొనసాగుతున్నాయని జెఏవైఎస్ ఫౌండర్ విక్రమ్ అచ్చాలియా తెలిపారు. 75ఏళ్ల స్వతంత్ర్య భారత దేశంలో పేదలు,వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీల ఆకాంక్షలు నెరవేరలేదని బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నారనే విశ్వాసం దేశ వ్యాప్తంగా కలుగుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశ ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా బిఆర్ఎస్ ఎదుగుతున్నదన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జాయ్స్ జాతీయ అధ్యక్షుడు లోకేష్ ముజాల్దా, వుమన్ ఇంచార్జ్ సీమా వాస్కాలె,మధ్యప్రదేశ్ అధ్యక్షుడు రాందేవ్ కకోడియా పాల్గొన్నారు. తమ ఆత్మగౌరవ ఐక్యతకు ప్రతీక అయిన వారి సంస్థ జెండాను అధినేత సిఎం కెసిఆర్‌కు జై ఆదివాసి యువజన శక్తి వ్యవస్థాపకుడు విక్రమ్ అచ్చాలియా,ఇతర సభ్యులు కప్పారు.

# ఆయిల్ ట్యాంకర్ బోల్తా.. భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్, జూన్7 ప్రభాతవార్త:** మెహిదీపట్నం,మాసాబ్‌ట్యాంక్ రూట్‌లో ట్రాఫిక్ జామ్ అయింది. బుధవారం ఓ ఆయిల్ ట్యాంకర్ ఈ రహదారిలో బోల్తాపడడంతో ట్యాంకర్‌లోని ఆయిల్ అంతా రోడ్డుపై పడిపోయింది. దీంతో వాహనాలు జారిపోవ డంతో పలుప్రమాదాలకు దారితీసింది. దీంతో వాహనాలు అన్ని రోడ్డు పక్కగా వెళుతుండడంతో ట్రాఫిక్ మొత్తం జామ్ అయింది.

ఉదయం కార్యాలయాలకు వెళ్లే సమయం కావడంతో ఒక్కసారిగా వేలాది వాహనాలు రోడ్లపైకి రావడంతో, ఐదు కిలోమీటర్ల పరిధిలో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అయింది. మెహదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, లక్డీకాపూల్, మెహదీపట్నం, గచ్చిబౌలి రూట్‌లలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. పోలీసులు రంగంలోకి దిగినా కూడా పరిస్థితిలో మార్పు రాలేదు. రోడ్డుపై పడిన ఆయిల్‌పై ఇసుక, మట్టి వేసినా కూడా వాహనాలు జారుతుండడంతో నిదానంతంగా తమతమ గమ్యస్థానాలకు వెళ్లారు. ఉదయం 8,9 గంటలకు ఇళ్ళ నుంచి బయలుదేరిన వాహనదారులు, ఉదయం 11 గంటల వరకు కూడా కార్యాలయాలకు చేరుకోని పరిస్థితి ఏర్పడింది.

## టీచర్ల బదిలీలు,పదోన్నతుల వెబ్ ఆప్షన్ నమోదుకు గడువు పొడిగించాలి: ఎస్టీయూ

**గుంటూరు విద్య, జూన్ 7, ప్రభాతవార్త** : ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులకు సంబంధించి సాఫ్ట్‌వేర్ సమస్యలు ఉన్నందువలన ఉపాధ్యాయుల వెబ్ ఆప్షన్స్ నమోదుకు గడువు పెంచాలని ఎస్టీయు గుంటూరు జిల్లా అధ్యక్షుడు గేరా మోహనరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.స్థానిక ఎస్టీయు భవన్‌లో నిర్వహించిన ఎస్టీయు ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో తప్పుల తడకగా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత చెత్త బదిలీలుగా ఉన్నాయని ఆరోపించారు.ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు మాట్లాడుతూ తప్పుల తడకగా ఉన్న సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఉపాధ్యాయుల్లో గందరగోళానికి కారణమైనందున రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ ఖాళీలు బ్లాక్ చేయడం వల్ల ఈరోజు ఉపాధ్యాయులందరూ తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు.తక్షణం ఈ బదిలీలను మాన్యువల్ కౌన్సిలింగ్ విధానంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సీనియార్టీ జాబితాలు,వేకేన్సీ జాబితాలు ఆలస్యంగా విడుదల చేసినందువలన,ఉపాధ్యాయ వెబ్ ఆప్షన్స్ నమోదుకు గడువు పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర,జిల్లా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## కుల విద్వేషాలు రెచ్చగొడుతూ వైకాపా రాజకీయ లబ్ది

### : తోట చంద్రశేఖర్ విమర్శ

**గుంటూరు కలెక్టరేట్, జూన్ 7, ప్రభాతవార్త** : రాష్ట్రంలో కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ వైసీపీ ప్రభుత్వం రాజకీయ లబ్దిపొందుతుందని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ ఏపి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలారి సురేష్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు రామినేని సాయిచంద్,కొప్పుల రాంబాబు సహా పలు జిల్లాలకు చెందిన నేతలు చంద్రశేఖర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ళ పాలనలో ఏ ఒక్క వర్గం ప్రజలు సంతృప్తిగా లేరని స్పష్టంచేశారు.తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నాయకత్వాన్ని ఆంధ్రప్రాంత ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టంచేశారు.



## 'జబ్బులబారిన పడకుండా మంచి ఆహారం తీసుకోవాలి'

**గుంటూరు కల్చరల్, జూన్ 7, ప్రభాతవార్త** : ప్రజలు రకరకాల వ్యాధుల బారినపడకుండ మంచి ఆహారం ఏం తీసుకోవాలి అనే అంశంపై అవగాహన కలిగించడంలో ప్రభుత్వాలు,స్వచ్ఛందసంస్థలు కృషి చేయాల్సి ఉందని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆరోగ్య ప్రచారకులు,యోగాచార్యులు విజ్ఞప్తి చేశారు.సమావేశంలో మంది ఆరోగ్య ప్రచారకులు కొత్తమాసు మల్లికార్జునరావు మాట్లాడుతూ పండ్లు,కూరగాయలు,పప్పుధాన్యాలతో పాటు గింజలు,విత్తనాలు,పల్లీలు,శనగలు, ఉలవలు, జీడిపప్పు,బాదంపప్పు లాంటివి ఎక్కువగా తీసుకోవాలన్నారు.జొన్నలు,రాగులు,గోధుమ వంటి ధాన్యాన్ని ఎక్కువగా తీసుకోవాలన్నారు.ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ 50శాతం కెలరీలు అందిస్తున్న బార్లీ,బీన్స్,వేరుశనగ,మొక్కజొన్న లాంటివి ఎక్కువగా తీసుకోవాలన్నారు.ఏఏ ఆహారంలో మాంసకృత్తులు,ప్రొటీన్లు ఉంటాయో వివరంగా డాక్టర్ టి.వి.రత్నారావు,డాక్టర్ రవీంద్రకుమార్ వివరించారు.సమావేశంలో ఎన్.తిరుపతయ్య,కృష్ణారావు తదితరులు ప్రసంగించారు.

## శ్రీ సద్గురు కళానిలయం వేసవి శిక్షణా శిబిరం ముగింపు

**గుంటూరు కల్చరల్, జూన్ 6, ప్రభాతవార్త** : స్థానిక సంపత్‌నగర్ శ్రీరామనామ క్షేత్రం ప్రాంగణంలో వేసవి సెలవుల సందర్భంగా బాలబాలికలకు లలితకళల పరిచయం శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాలను శ్రీసద్గురు కళానిలయం గుంటూరు వారి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో శ్రీరామనామ సంకీర్తన సంఘం ట్రస్టీ రాగం వెంకట లీలాసుందరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చిన్నార్లలో కళలను వ్యక్తపరిచే వారిని ఉత్సాహ పరుస్తున్న ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయమన్నారు.శిక్షణ ఇచ్చిన గురువులు బసవరాజు జయశంకర్,బి.అనితారావులను ఘనంగా సత్కరించారు.అనంతరం చిన్నారులు గురువుల పర్యవేక్షణలో నృత్యం,గానం,గీత పఠనం వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.ఐండి రామకృష్ణ వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిసాయి.శ్రీ సత్యసాయి ఐడియల్ స్కూల్ వారు చిన్నారులకు,భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## తుఫాన్ చారిటబుల్ ట్రస్టు ఆర్ధికసాయం

**గుంటూరు విద్య, జూన్ 7, ప్రభాతవార్త** : నిజాంపట్నంలో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదానికి గురై కుడివైపు భాగం మొత్తం కాలిపోయి పూర్తి ప్రాణాపాయ స్థితికి చేరుకొని మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిజాంపట్నం మండలం గ్రామవాసి కొండేపి యానాదికి తుఫాన్ చారిటబుల్ ట్రస్ట్ రూ.10వేల చెక్కును బాధిత కుటుంబానికి అందజేయడమైంది.తుఫాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొరికపూడి రాజగోపాలరావు మాట్లాడుతూ తుఫాన్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించిన నాటి నుండి నేటివరకు ఆపదలో ఉన్నవారికి సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.10వేల చెక్కు అందించిన వారిలో ట్రస్ట్ వైస్ చైర్మన్ గొరికపూడి రాజగోపాలరావు,ట్రస్టీ తాటికొండ నరసింహారావు,పిన్నిబోయిన సాంబశివరావు,తదితరులు ఉన్నారు.



## అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలు

**గుంటూరు కల్చరల్, జూన్ 7, ప్రభాతవార్త** : స్థానిక మల్లారెడ్డినగర్ శ్రీవిఘ్నేశ్వర,కుమారస్వామి సహిత శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి,శ్రీ విద్యా సరస్వతి,శ్రీసర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ఆదివారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏంకెఆర్ అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి,పాలకవర్గం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం ఉదయం 7గంటల నుండి శ్రీ అయ్యప్పస్వామికి శరణుఘోషతో రుత్విక్కులు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో విశేష సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు అనంతరం విశేషంగా అలంకరించిన అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్పస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో మేళతాళాలతో నగరోత్సవం నిర్వహించారు. పాలకమండలి సభ్యులు అన్నదాన కమిటీ చైర్మన్ గుంటూరు వేమారెడ్డి తదితర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.





## అంధుల పాఠశాలలో సేవా కార్యక్రమాలు

**గుంటూరు విద్య, జూన్ 7, ప్రభాతవార్త** : స్థానిక బ్రాడీపేటలోని షిర్డిసాయి అంధుల పాఠశాల్లో బుధవారం మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తొలుత పలు దేవాలయాల్లో మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ రాజపుత్ర సత్యంసింగ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు పండ్లు,పలహారాలు ,అన్నదాన కార్యక్రమం నిర్వహించి,నగదు సహాయం చేశారు.ఈ వేడుకలో పలువురు రాయపాటి అభిమానులు పాల్గొన్నారు.మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ రాజపుత్ర సత్యంసింగ్,జికె శ్రీనివాస్ యాదవ్,మండాది సుబ్బారావు,మండవ శ్రీనివాస్,షిర్డిసాయి స్కూల్ కమిటీ అధ్యక్షులు పూర్ణచంద్రరావు,కార్యదర్శి పి.మూర్తి,తెలుగుదేశం పార్టీ నాయకులు,సూర్యదేవర రవి,కోయ రామ్,అడపా బాబు,రాయ నాగేశ్వరరావు,నలప గోపి,పి.రాజేష్,దోవా లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.




## వివిఐటిలో ఇంటర్ ఆఫ్ థింగ్స్ సాంకేతిక ప్రదర్శన

**పెదకాకాని, జూన్7, ప్రభాతవార్త:** వివిఐటి కళాశాలనందు ఐఈఈఈ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ సాంకేతిక ప్రదర్శనను నిర్వహించారు ,వివిధకళాశాలలకు చెందిన 53 బృందాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన ఐఓటీ సాంకేతికత ఆధారిత నమూనాలు స్మార్ ఆగ్రికల్చర్. పొల్యుషన్, ట్రాఫిక్ నియంత్రణ, యూంటీకోవిడ్ కిట్,ఆగ్రిబోట్‌లు విశేషంగా ఆకట్టుకున్నాయి,వివిఐటి ప్రిన్సిపాల్ వై.మల్లికార్జునరెడ్డి పాల్గోన్ని విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సౌకర్యవంతమైన జీవనం కోసం ప్రపంచం ఐఓటీ టెక్నాలజీ పై అధారపడుతుందని,సమాచారం అందించడం సేకరించడంలో ఐఓటీ టెక్నాలజీ పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో డీన్.ఆఫ్ అకడమిక్స్ డా॥కె.గిరిబాబు,అడ్మిన్.ఎన్.కుమారస్వామి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ అండ్‌కో కన్నా ఈ దేశంలో దళారి ఎవరు?

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** దళారి దొంగలు, కొత్త వేషగాళ్లు, దోపిడి దారులు అంటూ దొర మాట్లాడుతుంటే దొంగలే భుజాలు తడుముకున్నట్లు ఉం దని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. కెసిఆర్ అండ్ కో కన్నా ఈ దేశంలో దళారి ఎవరు అన్నారు. సర్వం దోచుకున్న దోపిడిదారులు ఎవరు అన్నారు. మూడు కోట్ల మంది తెలంగాణ బిడ్డల ఉద్యమ ఆకాంక్షను నమ్మి చేతుల్లో పెడితే నట్టేట ముంచిన దోపిడి దొంగలు మీరే కదా అన్నారు. నీళ్ల అని చెప్పి ఫాం హౌజ్‌కి నిధులు చెప్పి మీ ఖజానాకు, ఉద్యోగాలు అని మీ కుటుంబానికి ఉద్యోగాలు, బంగారు తునక రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల అప్పు చేశారన్నారు. పార్టీ కార్యాలయాలకు, అయి నోళ్లకు 30వేల ఎకరాల ప్రభుత్వ స్థలాలను కట్టబెట్టిన మీ పాలన దళారి పాలన అన్నారు. కాంట్రాక్టు బిల్లుల్లో 30శాతం కమిషన్, ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా తప్పించుకుని తిరుగుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు కనిపించి, పూటకోమాట చెప్తున్నారన్నారు. రైతు రాజ్యం ఉందని, దొరల రాజ్యం నడుపు తున్నారన్నారు. వెలుగు జిలుగులు వచ్చాయని, అంధకారంలోకి నెట్టిన మీ దళారి పాలనను బొందపెట్టే గడియలు దగ్గర పడ్డాయన్నారు.

## కెసిఆర్ ఎంపిగా పోరాడితే తెలంగాణ రాలేదు

### కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చింది

### టిపిసిసి అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ కోసం కెసిఆర్ ఎంపిగా పోరాడితే రాలేదని, కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణాను ఇచ్చిందని టిపిసిసి అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధ వారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ సిఎంగా పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుకు ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో డబ్బును వృద్ధా చేశారని, ఒక్క ఎకరాకి కూడా అదనంగా నీరు రాలేదన్నారు. ఎక్కడా నీళ్ల కనబడినా అవి కాళేశ్వరం నీళ్ల అని చెప్తున్నారన్నారు. ధరణి పోర్టల్ 60శాతం బాగాలేదన్నారు. ధనికులకు, పెత్తం దారులకు మాత్రమే ధరణిబాగుందన్నారు. ధరణి పోర్టల్ ఏర్పాటు వెనుక కెసిఆర్‌కు రహస్య ఏజెండా ఉందన్నారు. ధరణిపై ప్రజాదర్బాత్ పెట్టి అడిగితే ప్రజలే చెప్తారన్నారు. ప్రత్యేక రాష్ట్రం కెసిఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు సకాలం లో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదున్నారు. బస్తీ దవాఖనాల్లో డాక్టర్లు లేరు. బస్తీ దవా ఖానాల్లో డాక్టర్లు లేరు. విద్యా, వైద్యంలో కెసిఆర్ సర్కార్ విఫలం అయిం దన్నారు. కెసిఆర్ దొర పోకడలపై బిఆర్ఎస్ నాయకులు తిరుగుబాటు చేయాలని, ఇంకా ఎన్ని రోజులు కెసిఆర్‌కు ఊడిగం చేస్తారన్నారు.

## చెరువులో ప్రత్యక్షమైన రసాయన బస్తాలు

### ఆందోళనలో రెండు గ్రామాల ప్రజలు

**చిన్నశంకరంపేట,జూన్ 7, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మం డలం రుద్రారం,చందంపేట రెండు గ్రామాలను కలుపుకొని ఉన్న పెద్ద చెరువులో రసాయన బస్తాలు కనిపించడంతో రెండు గ్రామాల ప్రజలు ఉలిక్కి పడ్డారు. బుధవారం సాయంత్రం రైతులు పొలం వద్దకు వెళ్లి వస్తుండగా చెరువులో గుర్తు తెలియని బస్తాలు వారికి కనిపించాయి. దగ్గరికి వెళ్లి చూడగా దుర్వాసన రావడం తో రెండు గ్రామాల సర్పంచులు లక్ష్మణ్, శ్రీలతలకు సమాచారం అందించారు. వారు బస్తాల వద్దకు వెళ్లి పరిశీలించగా బస్తాలో ఇనుప వస్తువులు, రసాయనంతో కూడిన పౌడర్ అందులో ఉన్నాయి. గ్రామాల చుట్టూ ఉన్న పరిశ్రమ వారే ఉద్దేశపూర్వకంగా చెరువులో పడవేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. చెరువులో నీరు నిండుగా ఉంటే రసాయనం నీటిలో కలిసిపోయి పెను ప్రమాదం సంభవించేదని వారు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. గ్రామాలు ఉన్న చెరువుల వద్ద రసాయన బస్తాలను వేస్తే ఊరుకునేది లేదని, అవసరమైతే గ్రామాల చుట్టూ ఉన్న పరిశ్రమల వద్ద ఆందోళన చెపడుతామని ఇరు గ్రామాల సర్పంచులు హెచ్చరించారు.

## ధరణిని రద్దు చేయండి: కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన ధరణి వల్ల ప్రజలకు న్యాయం జరగడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ సభలో ధరణికి సంబంధించి బలమైన స్టేట్‌మెంట్ ఇచ్చిన సిఎం కెసిఆర్ రాష్ట్రంలో ధరణి కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకుని మాట్లాడాల న్నారు. దుబ్బాక ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ప్రవేశపెట్టగా 1981లో ఇందిరా గాంధీ నేతృత్వంలోని రాజ్ కృష్ణారెడ్డికి సంబంధించి 500 ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేశారన్నారు. ప్రస్తుతం ఆ భూమి ఔటర్ రింగ్ రోడ్డు సమీ పంలో ఉన్నందున ధరణి పోర్టల్ ఆసరాగా చేసుకుని రాజ్‌కృష్ణారెడ్డి కోడళ్ల పేర్ల మీదకు తిరిగి భూములను మార్చుకున్నారన్నారు. అంతేకాకుండా నిరుపేదలకు పంచిన భూములను అక్రమంగా లాక్కునే క్రమంలో రెవెన్యూ అధికారులు సైతం వార్ల పేర్ల మీదకు మార్చుకుంటున్నట్లు ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకో వడంలో ప్రభుత్వం విపలమైందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని అనం తరం ధరణి గురించి మాట్లాడాలన్నారు. ధరని వల్ల ప్రజలకు న్యాయం జరగడం లేదని, అందుకు ధరణిని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదన్నారు. రాష్ట్రంలో ధనవంతులకు లబ్ది చేసేం దుకు ధరణి రాష్ట్రంలో అమలవుతుందన్నారు. పేద వాడికి న్యాయం చేయడంలో కెసిఆర్ సర్కార్ విఫలమైందన్నారు. రాష్ట్రంలో భర్త చేనిపోయిన భార్యలకు రావాల్సిన హక్కులను రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్ కాలరాస్తున్నారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరీలో అర్హులైన లబ్దిదారులకు మొండి చేయి చూపించి తమ పార్టీ కార్యకర్తలను, డబ్బున్న ధనవంతులకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ధరణిలో కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే ప్రజల్లోకి వచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్‌లో ఏర్పాటు చేయాలన్నారు.

## ఇక నుంచి ప్రతి శనివారం రీ థింక్ డే

### పురపాలక శాఖ కమిషనర్ అండ్ డైరక్టర్ సత్యనారాయణ

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** పాత వస్తువులను పునరుపయోగించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీల పరిధిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పురపాలకశాఖ కమిషనర్ అండ్ డైరక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు.అందులో భాగంగానే ప్రతి శనివారం రీ థింక్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజున ప్రజలకు ఆర్‌ఆర్‌ఆర్ అంటే రెడ్యూస్, రీయూస్, రీ సైకిల్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలలో రీ థింక్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా పట్టణాల్లోని ప్రజలు తాము వినియో గించని వస్తువులను ఆయా సెంటర్లకు డోనేట్ చేయాలని కోరారు.

### ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా

## 12న రాష్ట్రస్థాయి విత్తన మహోత్సవం

### -వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి

**గుంటూరు, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జూన్ 12న రాష్ట్రంలో 'మన రైతు కోసం మన నాణ్యమైన విత్తనం కొరకు మన వ్యవసాయ విశ్వవిద్యాలయం' అనే నినాదంతో విత్తన మహోత్సవం (మెగా సీడ్ మేళా)ను గుంటూరు పరిధిలోని లాంలో నిర్వహిస్తున్నట్టు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. రానున్న తొలకరిలో పంటల సాగుకు సన్నద్ధమవుతున్న రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయానికి అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఎఎన్‌జిఆర్‌ఎయు) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా (ఏపిఎయు) 1964 జూన్ 12న




ఎపిఎయు చట్టం 1963 ద్వారా స్థాపించబడిందని తెలిపారు. తదుపరి ప్రముఖ పార్లమెంటేరియన్, రైతు నాయకుడైన ఆచార్య ఎన్జీరంగా గౌరవార్థం, జ్ఞాపకార్థం 1996 నవంబర్ 7న ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంగా పేరు మార్చబడిందని వివరించారు. రాష్ట్ర విభజన తర్వాత ఈ విశ్వవిద్లాయం యొక్క ప్రధాన కార్యాలయం రాజేంద్రనగర్ హైదరాబాద్ నుంచి లాం, గుంటూరుకు 2016 మేనెలలో మార్చబడిందని పేర్కొన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక రాష్ట్రస్తాయి వ్యవసాయ విశ్వవిద్యాలయంగా విద్యార్థులకు, రైతులకు ఎంతో ఆసక్తితో, అంకితభావంతో సేవలు అందిస్తోందని పేర్కొన్నారు.

**ప్రధాన పంటల విత్తనాలు రైతులకు అందుబాటులో.:**

ఈ విత్తన మహోత్సవంలో మన రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలైన వరి, కంది, మినుము, పెసర, సెనగ, వేరుశనగ, నువ్వులు, రాగి, కొర్ర, జొన్నలలో కొత్త వంగడాల విత్తనాలు, మరియు మామిడి, జీడిమామిడి, పండ్ల మొక్కలైన నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి, మొదలగు మేలైన నారు మొక్కలు విక్రయానికి అందుబాటులో ఉంటాయని తెలిపారు.

వరిలో బిపిటి 5204, 2270, 2295, 2782, 2595, 2411, 2846, 2841: ఎంటియు 1224, 1262, 1293,1318,1156, 1075 మచిలీపట్నం నుంచి చౌడును తట్టుకునే ఎంసిఎం 100, 125, నెల్లూరు నుంచి ఎన్ఎల్ఆర్ 34449 అందుబాటులో ఉంటాయన్నారు.. కందలో ఎల్ఆర్‌జి 105, 133-33, 52, తిరుపతికి చెందిన టిఆర్‌జి 59, మినుములో ఎల్ బ్జీ 752, 884,787, 904, 932, టీబీజీ 129, ఘంటసాల నుంచి జీబీజీ 1, పెసరలో లాం నుంచి ఎల్‌జీజీ 460, 607, 574, ఐపిఎం -టు-14, నంద్యాల నుంచి శనగ రకాలైన ఎంబిఎన్‌బిఈజీ 810, 452, 119, 857, 776, 49, వేరుశనగ నుంచి ధరణి, ధీరజ్, నిత్య హరిత, నారాయణి, కదిరి ఆరు, కదిరి లేపాక్షి, వశిష్ట, నువ్వుల నుంచి వైఎల్ఎం 66, రాగి నుంచి వకుళ, తిరుమల, శ్రీ చైతన్య, వేగావతి, ఇంద్రావతి, కొర్ర నుంచి ఎస్ఐఎ 3156, రేనాడు మహానంది:, జొన్నల నుంచి ఎన్టీజే 5 రకాలు విక్రయానికి అందుబాటులో ఉంచటం జరుగుతుందన్నారు.. వివిధ ప్రైవేటు విత్తన కంపెనీల నుంచి విత్తనాలను విక్రయానికి అమ్మకానికి ఉంచట జరుగుతుందన్నారు.. వ్యవసాయ సాంకేతిక ప్రదర్శనతో పాటు వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, సేంద్రియ ఉత్పత్తులు, తేనె తదితర వస్తువలు విక్రయానికి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు టోల్‌ఫ్రీనెంబర్ 1800 425ను సంప్రదించాలని కోరారు.



## యూత్ డిక్లరేషన్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం

### యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** యూత్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లనున్నట్లు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి తెలిపారు. బుధవారం నగరంలో ఒక హోటల్‌లో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. జాతీయ జెండాను ఎగురవేసి సమావేశా లను ప్రారంభించారు.ఈ సమావేశానికి తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అధ్యక్షతవహించారు. ఈ సమావేశాలు మూడు రోజులు పాటు జరగ నున్నాయి. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో యువత పాత్ర అనే అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. యువజన కమిషన్ ఏర్పాటు చేసిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు రూ.10లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించేలా వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుం దన్నారు. అదేవి ధంగా గజ్వేల్ నుంచి బస్సు ను యాత్రను ప్రారంభిస్తామన్నారు. ఈ సమావే శంలో జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బివి శ్రీనివాస్, ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,ఏఐసిసి కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెం ట్ మహేష్‌కుమార్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ కృష్ణలు పాల్గొన్నారు.

## వాళ్లవి నినాదాలు - మావి ఆచరణలు

### బిజెపిపై కవిత ఘాటు విమర్శలు



**నిజామాబాద్, జూన్ 7 ప్రభాతవార్త :** బిజెపి నేతలు కేవలం మాటలకే పరిమిత మని, డబ్బాలో రాళ్లు వేసి ఊపినట్లు ఒర్రుడే గాని కిసాన్, జవాన్‌కు చేసిందేమీ లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. నిజా మాబాద్‌లో బుధవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కుటుం బం చాలా పెదద్దని, కేసీఆర్ మనస్సు ఇంకా పెద్దదని అన్నారు. పార్టీ నిర్వహి స్తున్న ఆత్మీ సమ్మేళనాలు ఇతర పార్టీల బహిరంగ సభల కంటే పెద్దగా జరుగుతు న్నాయని ఆమె అన్నారు. గులాబీ కండువా కప్పుకున్నామంటే ప్రజలకు గులా ముల్లా పనిచేయాలని, సిఎం కేసీఆర్ అమలుచేస్తున్న పథకాలను సామా న్యులకు అందేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కొన్నిరాజకీయ పార్టీల్లో నినాదాలే కాని ప్రజలకు చేసిందేమీ లేదని ఆమె అన్నారు. నిజమైన దేశ భక్తులు ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆరేనని ఆమె చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని 65 లక్షల మంది రైతులకు 65 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆమె వివరించారు. రైతులు బాగుంటేనే మనం బాగుంటామనే లక్ష్యంతో కేసీఆర్ పనిచేస్తున్నారని, కాబట్టి ఆయన మనకు ఇచ్చిన బాద్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. కేవలం నినాదాలకే పరిమితమైన పార్టీలను వదిలిపెట్టి అందరూ బిఆర్ఎస్‌లోకి వస్తున్నారని, బిఆర్ఎస్ అంటే ఒక మహా సముద్రమని ఆమె అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్ గుప్తా ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఆమె కితాబు ఇచ్చారు. ఆయన చేస్తున్న పనులు చూసి ఇతర పార్టీల నేతలు బిఆర్ ఎస్‌లో చేరడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. ఇతర పార్టీల వారు సామా జిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తున్నారని, వారు ఒక అబద్ధం చెబితే మనం వంద నిజాలు చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి కార్మికులు ఏకమై కెసిఆర్‌ను గద్దెదించాలి

### మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ఆర్‌టిసి కార్మికులు ఏకమైన బిఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో ఆర్‌టిసి కార్మికుల పోరాటం మరువలేనిదన్నారు. తెలంగాణ ఏర్పాటు అయితే ఆర్‌టిసిని ప్రభుత్వం లో విలీనం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా జీతాలు ఇస్తామన్నారు. ఆంధ్రాలో ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసుకున్నారు. కానీ ఇక్కడ విలీనం ఎందుకు చేయలేదన్నారు. కార్మికులు సమ్మె చేసినప్పుడు కెసిఆర్ స్వయంగా ప్రగతి భవన్‌కు పిలిచి మాట్లాడి అనేక హామీలు ఇచ్చారు. ప్రతి యేటా వెయ్యి కోట్లు ఇచ్చి ఆదుకుంటుమన్నారు. కెసిఆర్ ఇచ్చిన ఒక్క హామి నెరవేరలేదన్నారు. ఉద్యోగులు రిటైర్డ్ అయిన కూడా ఎలాంటి సదుపాయాలు కల్పించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే టిఆర్ఎస్ కార్మికులను ఆదుకుంటామన్నారు.

## సెమీస్‌కు దూసుకువెళ్లిన స్వియాటెక్

**పారిస్:** ఫ్రెంచ్‌ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లో మహిళల టెన్నిస్ నెంబర్‌వన్ ఇగా స్వియాటెక్ సెమీస్‌కు దూసుకుపోయింది. హ్యాట్రిక్‌ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌పై కన్నేసిన స్వియాటెక్ దానిని సొంతంచేసుకోడానికి మరో రెండడుగుల దూరంలో ఉంది. బుధవారం క్వార్టర్‌ఫైనల్‌లో ఆరోసీడ్ అమెరికాకు చెందిన కోకోగాఫ్‌పై 6-4, 6-2 వరుససెట్లలో గెలిచింది. మ్యాచ్‌లో ఒక ఏస్ సంధిం




చిన స్వియాటెక్ నాలుగుబ్రేక్‌పాయింట్స్ సాధించగా రెండు ఏస్‌లు సంధించడంతోపాటు రెండు డబుల్ ఫాల్ట్స్‌చేసిన కోకోగాఫ్ ఒకే ఒక్కబ్రేక్‌పాయింట్ సాధించింది. మరో క్వార్టర్‌లో బ్రెజిల్‌కు చెందిన హదాద్ మయియా ట్యునీషియాకు చెందిన జెబర్‌పై 3-6, 7-6, 6-1తో గెలిచి సెమీస్‌కు ప్రవేశించింది. గురువారం జరిగే సెమీస్‌లోబ్రెజిల్‌కు చెందిన హదాద్ మయియాతో స్వియాటెక్ తలపడుతుంది.

## సోహమ్‌ను అండర్సన్‌గా పొరబడిన హర్షాభోగ్లే

**లండన్:** క్రికెటర్లతో సమానంగా పాపులారిటీ సంపాదించిన కామెంటేటర్లలో హర్షాభోగ్లే నంబర్‌వన్ అని చెపాల్సిందే. తన వ్యాఖ్యానంతో ఆకట్టుకునే బోగ్లేకు ఇంటాబయటా కూడా ఫాన్స్ ఎక్కువే. తాజాగా ఓవల్ వేదికగా టీమిండియా ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌కు వ్యాఖ్యాతగా వచ్చాడు. అయితే 61 ఏళ్ల హర్షాభోగ్లే జేమ్స్ ఆండర్స్ విషయంలో గందరగోళానికి గురయ్యాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్‌ప్రారంభానికి ముందు టీమిండియా బౌలింగ్‌క్యాంప్‌లో జేమ్స్ ఆండర్సన్‌ప్రత్యక్షం అంటూ పేర్కొన్నాడు. టీమిండియా బౌలర్లకు బౌలింగ్‌లో టిప్స్ ఇచ్చినట్లు వ్యాఖ్యానించాడు. కానీ రియాల్టీలో ఆతడు జేమ్స్ ఆండర్సన్‌కాదు. సోహమ్‌దేశాయ్. ప్రస్తుతం టీమిండియాకు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్‌కోచ్‌గా ఉన్నాడు. సైడ్ యాంగిల్‌లో సోహమ్ జేమ్స్ ఆండర్సన్‌లాగే ఉంటాడు. అందుకే బోగ్లే అదేంటి ఆండర్సన్ టీమిండియా క్యాంప్‌లో ఏంచేస్తున్నాడని కన్ఫ్యూజన్‌కు గురయ్యాడు. కాసేపటి తర్వాత విషయం తెలుసుకుని నాలుక కరుచుకున్న హర్షా తన తప్పిదాన్ని సరిదిద్దుకున్నాడు.



# ఒడిశా రైలుప్రమాద మృతులకు ఆసీస్, టీమిండియా జట్ల సంతాపం

### నల్లబ్యాడ్జీలు ధరించి మ్యాచ్‌కు హాజరు

**లండన్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్‌కు ముంచేతికి నల్లటి బాండ్స్ ధరించి టీమిండియా జట్టు హాజరయింది. ఒడిశా రైలు ప్రమాద మృతులకు సంతాపంగా రెండుజట్ల ఆటగాళ్లు,మ్యాచ్ అధికారులు ఇలా నల్ల బ్యాడ్జీలు, నల్లటి బాండ్లు ధరించి రైలుప్రమాద మృతులకు నివాళులర్పించారు.

మ్యాచ్‌ప్రారంభించే ముందు జాతీయ గీతం ఆలపించే సమయంలో రెండునిమిషాలపాటు మౌనం కూడా పాటించారు. ఈనెల 2వ తేదీ ఒడిశాలో మూడురైళ్లు ఢీకొన్ని ఘోర ప్రమాదంచోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 288 మంది ప్రాణాలు కోల్పోగా వెయ్యిమందికిపైగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించి నివాళులర్పించి మౌనం పాటిస్తున్న టీమిండియా ఫోటోను బిసిసిఐ విడుదలచేసింది. కాగా ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్, వాతావరణపరిస్థితు లనేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నట్లు కెప్టెన్ రోహిత్‌శర్మ చెప్పాడు.

వికెట్ పేసర్లకు అనుకూలంగా ఉండటంతో ఏకైక స్పిన్నర్‌తో బరిలోకి వస్తున్నట్లు రోహిత్ చెఆప్పడు. వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్‌ను జట్టుకూర్పులోభాగంగానే పక్కనపెట్టా మన్నాడు. ఎక్స్‌ట్రాపేసర్ శార్దూల్‌ఠాకూర్ బరిలోకి దిగితే మూడో పేసర్‌గా ఉమేష్ యాదవ్ తుదిజట్టులో చోటు దక్కించుకున్నాడు. కీపర్‌గా కెఎస్‌భరత్‌ను ఒకేచేసిన టీమ్ ఇషాన్‌కిషన్‌ను పక్కనపెట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు మహ్మద్‌సిరాజ్ దిమ్మతిరిగే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లోనే ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాను కీపర్‌క్యాచ్‌గా పెవిలియన్‌కు పంపించాడు. క్రీజులోకి వచ్చిన మార్నస్ లబుషేన్‌తో కలిసి వర్నార్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు.

## రెండుపిచ్‌లు సిద్ధం చేసిన ఐసిసి

**లండన్:** ఓవల్‌వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌కోసం ఐసిసి రెండు పిచ్‌లను సిద్ధంచేసింది. ఏదైనా అనుకోని ఘటన వల్ల మ్యాచ్‌మధ్యలో ఆగిపోతే అనే అనుమానంతోనే రెండుపిచ్‌లు తయారుచేసింది. అయితే కేవలం ముందుజాగ్రత్తకోసం మాత్రమేనని ఐసిసి చెపుతోంది. లండన్‌లోప్రస్తుతం ఆయిల్ నిరసనలు భారీ స్థాయిలో జరుగుతున్నాయి. ఈనిరసనకారులు ఓవల్‌స్టేడియంలో మ్యాచ్ ఆడే సమయంలో అడ్డంకులు కలిగిస్తే అన్న అనుమానంతో మ్యాచ్‌మధ్యలో పిచ్‌మార్చాల్సి వస్తే అందుకు అనుగుణంగా ఐసిసి రెండుపిచ్‌లు తయారుచేసింది. భారత్, ఆస్ట్రేలియా జట్లకుముందుగానే ఐసిసి వివరించింది. ఒకవేళ వేదిక మార్చాల్సివస్తే అంపైర్లు ఇద్దరు కెప్టెన్లతో చర్చించి ఒక నిర్ణయం వెల్లడిస్తారని ఐసిసివివరించింది. ఈక్రమంలో సడెన్‌గా పిచ్‌మార్చడంవల్ల ఒక జట్టుకు అనవసరంగా మేలు




జరగకుండా చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. రెండు పిచ్‌లలో కొన్ని భేదాలు ఉన్నప్పటికీ దాదాపుగా ఒకేలా బౌలర్లకు సహకరిస్తాయని కూడా తెలుస్తోంది. ఐసిసి భయపడుతున్న ఘటనలు ఇక్కడ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే రెండోపిచ్ అవసరం ఉండదని అక్కడి ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. జస్ట్ స్టాఫ్ ఆయిల్ నిరసనకారులనుంచి ఇబ్బందులు రావచ్చని ముందుగానే అంచనావేస్తున్నారు. ఆసీస్‌టీమ్ బస్సు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దీనితో శిక్షణకోసం సరైన సమయానికి సైతం రాలేకపోయింది. పోలీసులు రంగంలోకి దిగిట్రాఫిక్ క్లియర్‌చేయడంతో ఆసీస్‌జట్టు ఓవల్‌కు చేరుకోగలిగింది. గతవారం ఐర్లాండ్ టెస్టుమ్యాచ్ ఆడేందుకు లార్డ్స్‌కువెళుతున్న ఇంగ్లండ్ టీమ్‌కు సైతం ఈ ఆందోళనకారులు ఇలాగే అడ్డుతగిలారు. వీటినుంచి అధిగమించేందుకే ఇపుడు రెండుపిచ్‌లను సిద్ధంచేసినట్లు సమాచారం.



## పాండ్యా కెప్టెన్సీలో కివీస్ టి20 సిరీస్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ముగిసిన తర్వాత టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళుతోంది. జులై 12నుంచి ఆగస్టు 13వరకూ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టి20లు మ్యాచ్‌లు ఆడుతుంది. ఈపర్యటనకు సంబంధించిన షెడ్యూలును వెల్లడించారు. ముందుగా 12-16 తేదీలమధ్య తొలిటెస్టు, జులై 14-20మధ్య రెండోటెస్టు జరుగుతుంది. ఈ రెండు టెస్ట్‌మ్యాచ్‌లకు ట్రిడాడ్‌లోని డొమినికా, బ్రియాన్‌లారా క్రికెట్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నాయి. మూడు వన్డేల సిరీస్ జులై 27నుంచి రెండో వన్డే జులై 29, మూడో వన్డే ఆగస్టు 1న జరుగుతుంది. ఐదు టి20ల సిరీస్ ఆగస్టు 4నుంచి 13వరకూ జరుగుతుంది. ఆగస్టు నాలుగు, ఆరు, ఎనిమిది, 12, ఆగస్టు 13న టి20 మ్యాచ్‌లు జరుగుతాయి. వెస్టిండీస్ పర్యటనలోభారత్ ఆడే మూడు సిరీస్‌లను ఓటిటి ప్లాట్‌ఫామ్ జియోసినిమా ఉచితంగా ప్రసారంచేస్తుంది. ఈ ఏడాది వన్డే ప్రపంచకప్, టెస్టుఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కోసం వన్డేలు టెస్టుమ్యాచ్‌ల్లో రోహిత్ సారథ్యంలోపూర్తిస్థాయి జట్టుతో టీమిండియా బరిలోకి దిగుతుంది. అయితే టి20 సిరీస్‌కు మాత్రం హార్థిక్‌పాండ్యా సారథ్యం తీసుకుంటాడని అంచనా.

## ఈముగ్గురూ రాణించకపోతే కెరీర్ క్లోజ్!





**లండన్:** ప్రతిష్టాత్మకంగా ఆరంభం అయిన ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌లో ఈముగ్గురు స్టార్లు విజృంభించి ఆడాల్సి ఉంటుంది. ముందుగా బౌలింగ్ ఎంచుకున్న ఈమ్యాచ్‌లో రాణించకపోతే ముగ్గురు టీమిండియా ప్లేయర్ల కెరీర్ ముగిసినట్లేనని క్రికెట్ పండితులు హెచ్చరిస్తున్నారు. మహ్మద్‌సిరాజ్ అద్భుతమైన ఫామ్‌తో టీమిండియాలోకి దూసుకొచ్చాడు. దీనితో ఉమేష్‌యాదవ్ స్థానం ప్రమాదంలోపడింది. అయితే టీమిండియా పేస్‌గుర్రం జస్‌ప్రీత్‌బుమ్రా గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. ఈక్రమంలో ఉమేష్‌కు ఛాన్స్ వచ్చింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో చివరి రెండు టెస్టుల్లో ఆడిన ఉమేష్ కేవలం మూడు వికెట్లే తీసుకున్నాడు. పేసర్లకు అనుకూలించే ఇంగ్లండ్‌లోకూడా ఆతడు ఫెయిలయితే ఇక బుమ్రా వచ్చాక ఆతనికి జట్టులో చోటు దక్కడం మరింత కష్టంగా మారుతుంది. అజింక్యారహానె విదేశాల్లో భారత్‌తరపున ఆడి అద్భుతంగా రాణించాడు. గత ఏడాద ఇజనవరిలో దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత ఆతడిని జట్టులోనుంచి తీసేసారు.

వరుసగా విఫలం అవుతున్న ఆతడు మళ్లీ దేశవాళీల్లో సత్తాచూపించాలి. ఈక్రమంలోనే ఇరానీ ట్రోఫీలు అదరగొట్టిన రహానే ఇటీవల ఐపిఎల్‌లో కూడా చెలరేగిపోయాడు. దీనితోమళ్లీ టీమిండియాలోకి వచ్చాడు. ఈమ్యాచ్‌లో విఫలం అయితే రహానె కెరీర్ ముగిసినట్లే. ఆస్థానం భర్తీకోసం శ్రేయస్ అయ్యర్ రెడీగా ఉన్నాడు. ఇక శార్దూల్‌ఠాకూర్ విషయానికి వస్తే 2018 టెస్టుల్లో అరంగేట్రంచేసాడు. విదేశాల్లో ఆడుతున్న సిరీస్‌లకు మాత్రమే ఆతడిని ఎంపికచేస్తూ రావడంతో ఇప్పటివరకూ కేవలం ఎనిమిది మ్యాచ్‌లే ఆడాడీ ఆల్‌రౌండర్. డబ్ల్యుటిసి ఫైనల్ జీవితంలో ఒకే ఒక్కసారి దక్కిన అవకాశం అని శార్దూల్‌చెప్పాడు. ఇప్పటివరకూ ఆతను ఓవల్‌స్టేడియంలో ఒక్కమ్యాచ్ మాత్రమే ఆడాడు. ఆ మ్యాచ్‌లో 117 పరుగులుచేయడంతోపాటుమూడు వికెట్లు తీసాడు. ఇపుడు రాణిస్తే ఆతని టెస్టుకెరీర్‌కు కావలిసినంతగా బూస్టప్ అందుతుంది.

## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ద్రవ్యోల్బణం దిగొస్తున్న నేపథ్యంలో కేంద్ర బ్యాంకు కీలక వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించే అవకాశం ఉందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇది మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపింది. మే నెలలో చైనా ఎగుమతులు పడిపోయాయన్న వార్తల నేపథ్యంలో ఆసియా సూచీలు కూడా బుధవారం మిశ్రమంగా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 350.08 పాయింట్లు లాభపడి 63,142.96 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 127.40 పాయింట్లు పెరిగి 18,726.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ. 82.54 వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, టాటా స్టీల్, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు క్షీణించాయి. గుజరాత్‌లో 40 మెగావాట్ల హైబ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు నిమిత్తం కెపిఐ ఎనర్జీకి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందింది. దీంతో కంపెనీ షేరు 1.88 శాతం పెరిగి రూ.539.50కి చేరింది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో కలిపి 11.1 శాతం సుజ్లాన్ ఎనర్జీ షేర్లు చేతులు మారాయి. దీంతో కంపెనీ షేరు విలువ 17.62 శాతం పెరిగి రూ. 14.35కు చేరింది.



## ఆధార్‌తో గూగుల్‌పే పేమెంట్స్

**ముంబై, జూన్ 7:** గూగుల్‌పే యూజర్లకు కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఆధార్‌తో యుపిఐ చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు యూజర్లు గూగుల్‌పే యాప్‌లో నమోదు చేసుకోవచ్చు. ఆధార్ ఆధారిత యుపిఐ ఆన్‌బోర్డింగ్ విధానం ద్వారా గూగుల్‌పే యూజర్లు డెబిట్ కార్డు లేకుండానే తమ యుపిఐ పిన్‌ని సెట్ చేసుకోవచ్చు. కోట్లాది మంది యుపిఐ చెల్లింపులను వినియోగిస్తున్న నేపథ్యంలో ఇది చాలా మంది వినియోగదారులకు యుపిఐ ఐడీలను సెటప్ చేసుకునేందుకు, డిజిటల్ చెల్లింపులు చేయడానికి ఈ ఫీచర్ వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు.




ఆధార్‌తో యుపిఐ పేమెంట్ అవకాశం ప్రస్తుతానికి ఎంపిక చేసిన కొన్ని బ్యాంకుల కస్టమర్లకు మాత్రమే ఉండగా త్వరలో మరిన్ని బ్యాంకులు ఈ సదుపాయాన్ని తీసుకొచ్చే అవకాశం ఉంది. ఆధార్ ద్వారా యుపిఐ చెల్లింపులను వినియోగించుకోవాలంటే ఆధార్, బ్యాంకులో నమోదు చేసుకున్న ఫోన్ నంబర్ ఒకటే అయి ఉండాలి. అలాగే బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ చేసి ఉండాలి. గూగుల్ పే యాప్‌లో వినియోగదారులు డెబిట్ కార్డు లేదా ఆధార్ ఆధారిత యుపిఐ నమోదును ఎంపిక చేసుకోవచ్చు. ఆధార్‌ని ఎంచుకుంటే నమోదు ప్రక్రియను ప్రారంభించడానికి వారి ఆధార్ నంబర్‌లోని మొదటి ఆరు అంకెలను నమోదు చేయాలి. ప్రామాణీకరణ దశను పూర్తి చేయడానికి ఆధార్, బ్యాంకు నుంచి వచ్చిన ఒటిపిలు నమోదుచేయాలి. తర్వాత ప్రక్రియను బ్యాంకు పూర్తి చేశాక యుపిఐ పిన్‌ని సెట్ చేసుకోవచ్చు.

## కృత్రిమ మేధలో టిసిఎస్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 7:** వ్యాపారాల్లో కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతల ప్రాధాన్యం పెరుగుతోందని ఐటి దిగ్గజం టిసిఎస్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు. అలాగే క్లౌడ్, ఐఒటి వంటి వాటిలో ఉన్న శక్తిని కంపెనీలు అందిపుచ్చుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టిసిఎస్ ఆయా సాంకేతికతలపై పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. షేర్‌హోల్డర్లకు రాసిన లేఖలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య రంగంలో అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని చంద్రశేఖరన్ తెలిపారు. అయినప్పటికీ, టిసిఎస్ 17.6శాతం వృద్ధి సాధించిందని వెల్లడించారు. అలాగే 34.1 బిలియన్ డాలర్లు విలువ చేసే ఆర్డర్లతో గత సంవత్సరాన్ని బలంగా ముగించామని పేర్కొన్నారు. పరిశ్రమలు, వ్యాపారాల్లో వస్తున్న మార్పులకు




అనుగుణంగా టిసిఎస్ ఏఐ సాంకేతికతలో పెట్టుబడులు పెడుతోందని చంద్రశేఖరన్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కొత్త సాంకేతికతలు, ఆవిష్కరణల్లో గణనీయ పెట్టుబడులు పెట్టాల్సిన అసవరం ఉందన్నారు. ఇదే ఐటి ఇండస్ట్రీ వృద్ధికి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏఐ ఆధారిత ఉత్పత్తులపై టిసిఎస్ దృష్టిసారించిందని పేర్కొన్నారు. 5జి, ఐఒటి, జనరేటివ్ ఏఐ, వర్చువల్ రియాలిటీ, మెటావర్స్, డిజిటల్ ట్విన్ వంటి కొత్తతరం సాంకేతికల్లో రానున్న రోజుల్లో పెట్టుబడులు భారీ ఎత్తున పెరుగుతాయని చంద్రశేఖరన్ అంచనా వేశారు. మరోవైపు వీటికి అనుగుణంగా తమ ఉద్యోగుల నైపుణ్యాలను పెంపొందిస్తామని తెలిపారు. ఇటీవలే కంపెనీని వీడిన సిఇఒ రాజేశ్ గోపీనాథన్‌కు ఈ సందర్భంగా చంద్రశేఖరన్ కృతజ్ఞతలు తెలిపారు. కంపెనీ వృద్ధిలో ఆయన పాత్రను కొనియాడారు.

## బిఎస్ఎన్ఎల్ పరిరక్షణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, జూన్ 7:** భారత టెలికం రంగంలో ప్రస్తుతం అతి పెద్ద పోటీ కొనసాగుతోంది. ఒకప్పటిలా కాకుండా ఇప్పుడు కంపెనీల సంఖ్య భారీగా తగ్గింది. ప్రధానంగా పోటీ రెండు, మూడు కంపెనీల మధ్యనే కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రైవేటు టెలికం ఆపరేటర్లకు గట్టిపోటీ ఇచ్చేందుకు ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్ఎన్ఎల్ వేగంగా దూసుకొస్తోంది. ఇప్పటికే 4జి సేవలను ప్రారంభించిన సంస్థ సేవల నాణ్యతను పెంచుకునేందుకు టాటాలకు చెందిన టిసిఎస్‌తో జతకట్టింది. టెక్నాలజీని అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇదే క్రమంలో బిఎస్ఎన్ఎల్ ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. ఇందుకుగాను కేంద్ర మంత్రివర్గం 89,047 కోట్ల రూపాయలతో అతిపెద్ద పునరుద్ధరణ ప్యాకేజీని ఆమోదించిందని ఒక నివేదిక వెల్లడించింది. అత్యంత విశ్వసనీయమైన వ్యక్తుల నుంచి అందిన సమాచారం మేరకు ఈ వివరాలు వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు.




దీనికి ముందు అప్పుల ఊబిలో కూరుకుపోయిన టెలి కమ్యూనికేషన్స్ కంపెనీ మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్‌ని మూసివేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు కూడా తెలిపింది. ఈ క్రమంలో దేశంలో బిఎస్ఎన్ఎల్ తన 4జి నెట్‌వర్క్ విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఐటిఐకి 3,889 కోట్ల రూపాయలు విలువైన ముందస్తు కొనుగోలు ఆర్డర్‌ని అందచేసింది.

## టొరెంట్ పవర్‌కు జాక్‌పాట్..

**ముంబై, జూన్ 7:** ప్రముఖ పునరుత్పాదక శక్తి సంస్థ టొరెంట్ పవర్ ఇప్పుడు స్టోరేజ్ సొల్యూషన్స్ స్పేస్‌లోకి ప్రవేశించింది. 3 హైడ్రో ప్రాజెక్టుల కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో టొరెంట్ పవర్ షేర్లు రికార్డుస్థాయిలో దాదాపు 9శాతం మేర లాభపడ్డాయి. 5,700మెగావాట్ల సామర్థ్యం గల 3 పంప్డ్ స్టోరేజీ హైడ్రో ప్రాజెక్ట్‌ల కోసం ఈ ఒప్పందం జరిగినట్లు తెలుస్తోంది. 'ఈ ప్రాజెక్టుల పెట్టుబడి సుమారు 27 వేల కోట్లు. నిర్మాణ కాలంలో సుమారు 13,500 మందికి ఉపాధిని కల్పిస్తాయి. వీటిని 5 సంవత్సరాల వ్యవధిలో అమలు చేయాలని టొరెంట్ భావిస్తోంది' అని ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీ తెలిపింది. ఈ వార్తల నేపథ్యంలో టొరెంట్ పవర్ ఇంట్రాడే డీల్స్‌లో 8.8శాతం పెరిగి రికార్డు గరిష్టస్థాయి 666కి




చేరుకుంది. దీంతో జనవరి 30, 2023న నమోదైన యేడాది కనిష్టస్థాయి 430.90 కంటే 54 శాతం ఎక్కువగా ఉన్నట్లయింది. గత యేడాదిలో 33శాతం, 2023 నుంచి ఇప్పటి వరకు 35శాతం స్టాక్ పురోగమించింది. మే తర్వాత జూన్‌లో ఇప్పటి వరకు 19శాతానికిపైగా పెరిగింది. రాయ్‌గఢ్ జిల్లాలోని కర్జాత్‌లో 3వేల మెగావాట్లు, పుణె జిల్లాలోని మావల్‌లో 1,200 మెగావాట్లు, జున్నార్‌లో 1,500 మెగావాట్లతో టొరెంట్ గుర్తించిన మూడు ప్రదేశాలలో ఈ ప్రాజెక్టులను అమలు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రోజువారీ ప్రాతిపదికన కనీసం ఆరు గంటల ఎనర్జీ స్టోరేజ్‌ను అందించే విధంగా ఈ ప్రాజెక్టులు రూపొందించబడినట్లు వెల్లడించింది.

## భారత్ అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్

**ముంబై, జూన్ 7:** ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ వరకు వ్యాపారాలను టాటా గ్రూప్ కలిగి ఉంది. దేశంలో పురాతనమైన వ్యాపారసంస్థల్లో ఒకటిగా ఉన్న టాటాలు సమాజానికి సంపదను తిరిగి ఇచ్చేందుకు తమ లాభాలను వినియోగిస్తుంటారు. ఈ క్రమంలో భారతదేశపు అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్ తనస్థానాన్ని నిలుపుకుంది. బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం టాటా గ్రూప్ 26.4 బిలియన్ డాలర్ల విలువతో అత్యంత విలువైన బ్రాండ్‌గా నిలిచింది. ఇదే క్రమంలో దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ రెండో స్థానాన్ని నిలబెట్టుకుంది. కరోనా తర్వాత




అనిశ్చిత రాజకీయ భౌగోళ పరిస్థితుల్లో దేశంలోని టాప్-100 అత్యంత విలువైన బ్రాండ్‌లు సమిష్టిగా వృద్ధిని ప్రదర్శించాయి. టాటా గ్రూప్ బ్రాండ్ విలువ గత సంవత్సరంతో పోలిస్తే 10.3 శాతం పెరిగి 26.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అంత అత్యధిక విలువను సాధించిన మొదటి కంపెనీ ఇది. ప్రపంచవ్యాప్తంగా టాప్-500 కంపెనీల జాబితాలో నిలిచిన ఏకైన భారతీయ బ్రాండ్‌గా టాటా గ్రూప్ నిలిచింది. సాంకేతిక వినియోగం ద్వారా గత రెండేళ్లలో టాటా గ్రూప్ వ్యూహాత్మక పరివర్తనకు గురైందని బ్రాండ్ ఫైనాన్స్ డైరెక్టర్ సావియో డిసౌజా తెలిపారు. ఇదే క్రమంలో దేశంలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఇన్ఫోసిస్ అనిశ్చితుల మధ్య రెండవ స్థానాన్ని కొనసాగించింది. ఇదే సమయంలో మహీంద్రా గ్రూప్ టాప్-10 అత్యంత విలువైన బ్రాండ్‌ల జాబితాలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో మహీంద్రా గ్రూప్ 7 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో ఏడవ స్థానంలో నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 ,Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14